RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 25 సంచిక : 150 శనివారం, నవంబర్ 21, 2026, పేజీలు - 12 వెల : 2/-

మతం, కులం పేరుతో
బీజేపీ రాజకీయాలు!

● ఓట్ల కోసమే ప్రజల మధ్య విభజనలకు ప్రయత్నం ● అమిత్‌షాకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్..
దక్షిణాది ప్రయోజనాలకు డీలిమిటేషన్ ప్రమాదకరమని ఆందోళన



హైదరాబాద్,నవంబర్ 20 : ఓట్ల కోసం బీజేపీ కుల, మత రాజకీయాలకు పాల్పడుతోందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హిందూ, ముస్లింల ఓట్ల కోసం ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వారి మధ్య పెద్దగా పోటీ లేదని వ్యాఖ్యానించారు. నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే అమిత్‌షా హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఓవైసీని ఓడించాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ మాత్రం అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని హోటల్ పార్క్ హయత్‌లో శుక్రవారం జరిగిన 'ఏబీపీ న్యూస్ సదరన్ రైజింగ్ సమ్మిట్-2026'లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని జాతీయ,

మిగతా2లో...

నాగరికతల అనుసంధానానికి
సాంకేతికతే వారధి

- ఎస్‌సీఓ దేశాల మధ్య సాంస్కృతిక సహకారానికి ప్రధాని మోడీ పిలుపు
- తొలి నాగరికతా సంభాషణల వేదిక ప్రారంభం.. వారసత్వ సంపదనుద

భవిష్యత్ తరాలకు అందించడంలో సాంకేతికత కీలకం



న్యూఢిల్లీ,నవంబర్ 20 : ప్రపంచ దేశాల మధ్య సాంస్కృతిక నంబంధాలను బలోపేతం చేయడంలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. భిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, నాగరికతల మధ్య పరస్పర అవగాహన పెంపొందించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఢిల్లీలో తొలి షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) నాగరికతా సంభాషణల వేదికను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యం, భద్రతకే పరిమితం కాకూడదని, సాంస్కృతిక అనుబంధానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వేల ఏండ్ల

మిగతా2లో...

ఉక్రెయిన్‌పై
రష్యా భీకర దాడులు

- 400 డ్రోన్లు, 100 క్షిపణులతో విరుచుకుపడిన రష్యా సేనలు ● 8 మంది మృతి.. 28 మందికి గాయాలు.. కీవ్‌లో మూడు వంతెనలు ధ్వంసం



కీవ్,నవంబర్ 20 : అమెరికా, చైనా దేశాధినేతలతో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్రైపాక్షిక చర్చలు జరిపిన కొద్ది గంటల్లోనే ఉక్రెయిన్‌పై రష్యా సేనలు భారీ దాడులకు పాల్పడ్డాయి. శుక్రవారం

మిగతా2లో...

సిద్దిపేటలో పోటీకి రా.. ప్రజల ముందే
తేల్చుకుందాం!

కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్సే
299:512 నిష్పత్తికి అంగీకరించినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా..
నిరూపించలేకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తావా?



హైదరాబాద్, నవంబర్ 20 : సిద్దిపేట సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. దమ్ముంటే వచ్చే ఎన్నికల్లో సిద్దిపేట నుంచి తనపై పోటీ చేయాలని, ప్రజల ముందే ఎవరి సత్తా ఏమిటో తేల్చుకుందామని ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట

మిగతా2లో...

విద్యారంగానికి దిక్సూచి..
చుక్కా రామయ్య

● 101వ జన్మదిన వేడుకల్లో ఘనంగా సత్కారం..
విద్యా సేవలను కొనియాడిన ప్రముఖులు



కావేరి జలాలు ఉంటే తమిళనాడుకు
ఇచ్చేవాళ్లం

- మా రాష్ట్రంలో తాగడానికి కూడా నీళ్లు లేవు
- కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యాఖ్యలు



హైదరాబాద్,నవంబర్ 20 : కావేరి జలాల వివాదంపై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ రాష్ట్రంలో సరివడా నీటి నిల్వలు ఉంటే తప్పకుండా తమిళనాడుకు నీటిని విడుదల చేసేవారమని తెలిపారు. అయితే ప్రస్తుతం కర్ణాటకలో తాగునీటికి కూడా కొరత ఉందని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని స్పష్టం చేశారు.కావేరి జలాల విడుదల కోరుతూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసిన నేపథ్యంలో ఆయన స్పందించారు. కర్ణాటక రిజర్వాయర్లలో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయని, పరిస్థితి తీవ్రంగా ఉందని చెప్పారు. ఈ ఏడాది కావేరి నదికి సంప్రదాయంగా నిర్వహించే 'బాగిన' పూజను కూడా చేయలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. **11 టీఎంసీల నీటి కోసం పిటిషన్లు** కర్ణాటక నుంచి

మిగతా2లో...



భూముల ఆ సర్వేకు
మార్గదర్శకాలు

రైతులకు నాలుగు రోజుల ముందే నోటీసులు
ఆరు దశల్లో సర్వే ప్రక్రియ.. అభ్యంతరాల పరిష్కారం తర్వాతే తుది రికార్డులు

హైదరాబాద్,నవంబర్ 20: రాష్ట్రంలో భూముల రీ సర్వే నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. సర్వే ప్రక్రియలో అధికారులు పాటించాల్సిన నిబంధనలతో కూడిన ఉత్తర్వులను సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్ విడుదల చేశారు. గ్రామాల వారీగా భూముల కొలతలు, రికార్డుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం, తుది రికార్డుల ఖరారు కోసం ఆరు దశల విధానాన్ని రూపొందించారు.రీ సర్వేకు నాలుగు రోజుల ముందే రైతులకు నోటీసులు ఇవ్వాలని, రెండు రోజుల ముందుగా పట్టాదారులకు గుర్తింపు జెండాలు అందించాలని ఆదేశించారు. సర్వే పూర్తయిన వెంటనే కొలిచిన భూమి విస్తీర్ణాన్ని రైతులకు తెలియజేయాలని సూచించారు. పహాణీలో

మిగతా2లో...

ఏఐ కేంద్రంగా
హైదరాబాద్

అంతర్జాతీయ భాగస్వామ్యాలకు అత్యంత ప్రాధాన్యం
పెట్టుబడులకు తెలంగాణ అత్యంత అనుకూలం
ఐరాస వేదికగా నిర్వహించిన గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్,నవంబర్ 20 : కృత్రిమ మేధ (ఏఐ), పరిశోధనా రంగాలకు హైదరాబాద్‌ను అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఐక్యరాజ్యసమితి వేదికగా జరిగిన 'గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్'లో ఆయన ప్రసంగించారు. తెలంగాణను ప్రపంచస్థాయి సాంకేతిక కేంద్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి 'రైజింగ్ తెలంగాణ'లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఐటీ, ఏఐ, జీవశాస్త్ర రంగాల్లో తెలంగాణకు విస్తృత అవకాశాలున్నాయని మంత్రి వివరించారు. వైద్యం, విద్య, పర్యావరణ రంగాల్లో ఏఐ వినియోగంతో సమూల మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా

మిగతా2లో...

మతం, కులం పేరుతో బీజేపీ రాజకీయాలు!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర రాజకీయాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. బీజేపీ జాతి, మతం, భాష పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తోందని ఆరోపించారు. ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం మతపరమైన అంశాలను ముందుకు తెస్తోందని విమర్శించారు. **దక్షిణాదికి డీలిమిటేషన్ ముప్పు** కేంద్ర ప్రభుత్వం చేపట్టాలనుకుంటున్న నియోజకవర్గాల పునర్విభజన దేశంలోని దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్తుకు పెను సవాల్‌గా మారుతుందని రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచితే ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు దక్కి, కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో దక్షిణాది ప్రాధాన్యం తగ్గిపోతుందని హెచ్చరించారు. మొత్తం 850 సీట్లలో ఉత్తరాదికి 650, దక్షిణాదికి 195 స్థానాలు మాత్రమే వచ్చే అవకాశం ఉందని వివరించారు.ప్రస్తుతం కేరళలో 20, ఉత్తరప్రదేశ్‌లో 80 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని, 50 శాతం పెంపు తర్వాత కేరళలో 30, యూపీలో 120 స్థానాలు అవుతాయని తెలిపారు. దీంతో రెండు రాష్ట్రాల మధ్య సీట్ల వ్యత్యాసం 60 నుంచి 90కి పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ విధానం దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. జనాభా, జీడీపీ ఆధారంగా '50 శాతం ఫార్ములా' అమలు చేయాలని సూచించారు. **543 స్థానాల్లోనే మహిళలకు రిజర్వేషన్లు** మహిళా రిజర్వేషన్ల అమలుకు కొత్త చట్టాలు, రాజ్యాంగ సవరణలు అవసరం లేదని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల్లోనే 181 స్థానాలను మహిళలకు కేటాయించవచ్చని సూచించారు. మహిళలకు నిజంగా ప్రాతినిధ్యం కల్పించాలనే చిత్తశుద్ధి కేంద్రానికి ఉంటే వెంటనే అమలు చేయాలని కోరారు. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి కాంగ్రెస్ సహకరించిందని గుర్తుచేశారు.**తెలంగాణలో బీజేపీకి ఉనికి లేదు** తెలంగాణలో బీజేపీకి రాజకీయంగా పెద్దగా ఉనికి లేదని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ కూడా దక్కలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తమకు ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్ మాత్రమేనని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను రాజకీయ ప్రత్యర్థిగా భావిస్తానని, కేటీఆర్‌ను మాత్రం సీరియస్‌గా తీసుకోనని అన్నారు. కేసీఆర్‌ను 'రావణాసురుడు'గా, కేటీఆర్‌ను 'మేనేజ్‌మెంట్ కోటా' నాయకుడిగా అభివర్ణించారు. బీఆర్ఎస్ నాయకులు పగటి కలల్లో జీవిస్తున్నారని విమర్శించారు.**మోదీ పాలనపై విమర్శలు** ప్రధాని మోదీని 'విజిటింగ్ ప్రైమ్ మినిస్టర్'గా అభివర్ణించిన రేవంత్‌రెడ్డి, ఆయన విదేశీ పర్యటనలపై విమర్శలు చేశారు. సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. మోదీ 12 ఏండ్ల పాలనలో రూ.120 లక్షల కోట్ల అప్పులు చేశారని, గత ప్రధానులందరి పాలనలో కలిపి అప్పులు సుమారు రూ.53 లక్షల కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. దేశంలో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు, విద్యాసంస్థల నిర్మాణంలో గత ప్రధానుల పాత్రను ప్రస్తావించారు.అదానీకి ప్రజల సొమ్మును మోదీ ప్రభుత్వం మళ్లిస్తోందని ఆరోపించిన సీఎం, తెలంగాణలో మాత్రం పెట్టుబడుల ద్వారా ప్రజలకు ఉపాధి కల్పించడమే లక్ష్యమని చెప్పారు. రాహుల్‌గాంధీ చేపట్టిన 'ఓట్ చోర్‌గద్దీ చోర్' నినాదానికి దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. యువతలో మార్పు వస్తోందని, మోదీ పాలనపై ఉన్న భయాన్ని 12 రోజుల్లోనే జెన్‌జీ యువత తొలగించిందని వ్యాఖ్యానించారు.

సిద్దిపేటలో పోటీకి రా.. ప్రజల ముందే తేల్చుకుందాం!

(మొదటి పేజీ తరువాయి)

సభలో అభివృద్ధి, ప్రజా సమస్యలు, నిధుల గురించి మాట్లాడకుండా బీఆర్ఎస్ నేతలపై విమర్శలు, వ్యక్తిగత దూషణలకే సీఎం ఎక్కువ సమయం కేటాయించారని ఆరోపించారు.రాష్ట్రంలో మూడేండ్ల కాంగ్రెస్ పాలన అన్ని రంగాల్లో విఫలమైందని హరీశ్‌రావు విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చేతులెత్తేసిందని, సాగునీటిని సక్రమంగా వినియోగించుకోకుండా తెలంగాణను కరువు పరిస్థితుల్లోకి నెట్టిందని ఆరోపించారు. కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పరోక్షంగా సహకరిస్తోందని మండిపడ్డారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై రుద్దిన కరువని వ్యాఖ్యానించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు సైతం ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, అనిరుధ్‌రెడ్డి కమీషన్ల వ్యవహారాన్ని ప్రస్తావించగా, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాలన సరిగా లేదని వ్యాఖ్యానించారని గుర్తుచేశారు.

దేశవ్యాప్త బీసీ కులగణనకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి.. బీసీలకు సామాజిక న్యాయం జరగాలి: కేటీఆర్



హైదరాబాద్,నవంబర్ 20 : దేశవ్యాప్తంగా ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) కులగణన చేపట్టాలన్న డిమాండ్‌కు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలంటే సమగ్ర కులగణన అవసరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.ఈ మేరకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు శుక్రవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలన్న తమ డిమాండ్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన కేటీఆర్.. బీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం చేపట్టే కులగణనకు బీఆర్ఎస్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు.కులగణన ద్వారా దేశంలోని బీసీల వాస్తవ జనాభా, వారి సామాజిక, ఆర్థిక పరిస్థి తులు, విద్యా, ఉద్యోగ రంగాల్లో వారి ప్రాతినిధ్యంపై స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. జనాభాకు అనుగుణంగా హక్కులు, అవకాశాలు కల్పించేందుకు ఇది కీలకమని అభిప్రాయపడ్డారు. కేవలం జనాభా లెక్కలతో సరిపెట్టకుండా, ఆ వివరాల ఆధారంగా బీసీల అభ్యున్నతికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.గతంలోనే తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలన్న లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ అంశంపై చొరవ తీసుకుందని వివరించారు. అలాగే, బీసీల సమస్యలు, రిజర్వేషన్ల అంశాన్ని బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పార్లమెంట్‌లోనూ ప్రస్తావించారని తెలిపారు. బీసీలకు న్యాయమైన వాటా దక్కాలంటే కులగణనతో పాటు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల అమలుపై కూడా కేంద్రం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నా రు. దేశవ్యాప్తంగా ఓబీసీ కులగణన కోసం విద్యార్థి సంఘాలు, బీసీ సంఘాలు చేస్తున్న ప్రయత్నాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు

(మొదటి పేజీ తరువాయి)

తెల్లవారుజామున డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడ్డాయి. ప్రపంచ శాంతికి కట్టుబడి ఉన్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కలిసి పుతిన్ ఉమ్మడి ప్రకటన విడుదల చేసిన తర్వాత ఈ దాడులు జరగడం గమనార్హం. ఎనిమిది గంటలకు పైగా కొనసాగిన దాడుల్లో ఎనిమిది మంది మరణించగా, 28 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు.**400 డ్రోన్లు.. 100 క్షిపణులు**రష్యా సేనలు సుమారు 400 డ్రోన్లు, కనీసం 100 క్షిపణులను ప్రయోగించాయని ఉక్రెయిన్ ఆరోపించింది. వీటిలో 120 జెట్ ఆధారిత డ్రోన్లు ఉన్నాయని తెలిపింది. రష్యా దాడులతో రాజధాని కీవ్ తీవ్రంగా దెబ్బతింది. నగరంలో పేలుళ్ల శబ్దాలు వినిపించగా, దట్టమైన పొగలు అలుముకున్నాయి. మూడు వంతెనలు ధ్వంసమవడంతో రవాణా వ్యవస్థకు అంతరాయం ఏర్పడింది. **పోలాండ్ గగనతలంలోకి రష్యా డ్రోన్లు** దాడుల సమయంలో రష్యా దళాలు పోలాండ్ గగనతలాన్ని ఉల్లంఘించాయని ఆ దేశ ప్రభుత్వం తెలిపింది. తమ భూభాగంలో కొన్ని వస్తువులు పడటంతో యుద్ధ విమానాలను రంగంలోకి దించడంతోపాటు పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలను అప్రమత్తం చేసినట్టు వెల్లడించింది.**జనావాసాలపైనా దాడులు** ఉక్రెయిన్ సైనిక, ఇంధన కేంద్రాలు, ఓడరేవులు, రవాణా మౌలిక సదుపాయాలే లక్ష్యంగా దాడులు చేసినట్టు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. అయితే ఖార్కివ్‌లోని ఆస్పత్రితోపాటు పలు ప్రాంతాల్లో నివాస భవనాలపైనా దాడులు జరిగాయని ఉక్రెయిన్ ఆరోపించింది. మరోవైపు ఉష్ణోగ్రతలు సున్నా కంటే తక్కువకు పడిపోతున్న సమయంలో దాడుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

కరీంనగర్‌లో బీజేపీ మహా పాదయాత్ర

- 23న జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాక.. రాష్ట్ర నేతలతో కలిసి రెండు కిలోమీటర్ల మేర యాత్ర



హైదరాబాద్,నవంబర్ 20 : కరీంనగర్‌లో ఈ నెల 23న నిర్వహించనున్న బీజేపీ మహా పాదయాత్రలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పాల్గొననున్నారు. 'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకత్వాన్ని పాతరేద్దాం' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. పాదయాత్రకు సంబంధించిన ఏర్పాట్లను పార్టీ రాష్ట్ర నాయకత్వం పర్యవేక్షిస్తోంది.ఈ నెల 23న ఉదయం 11 గంటలకు నితిన్ నబీన్ హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ కలెక్టరేట్ హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అనంతరం కరీంనగర్ వైశ్య భవన్‌కు వెళ్లి మహా పాదయాత్రలో పాల్గొంటారు. వైశ్య భవన్ నుంచి టవర్ సర్కిల్, శాస్త్రి రోడ్డు మీదుగా కమాన్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ బన్సల్‌తో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొనను న్నారు. పాదయాత్రను విజయవంతం చేయాలని రామచందర్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. **ఓటర్ల జాబితా సవరణపై ప్రజలకు వివరణ** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో రాజ్యాంగ సంస్థలపై ఇండియా కూటమి చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడంతో పాటు, ఈ ప్రక్రియకు సంబంధించిన వాస్తవాలను ప్రజలకు వివరించడమే పాదయాత్ర ఉద్దేశమని బీజేపీ నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అవగాహన

నాగరికతల అనుసంధానానికి సాంకేతికతే వారధి

(మొదటి పేజీ తరువాయి)

చరిత్ర కలిగిన భారతీయ నాగరికత ప్రపంచానికి ఎన్నో విలువలను అందించిందని పేర్కొన్నారు. దేశంలోని మ్యూజియంలు, గ్రంథాలయాలు, పురావస్తు కేంద్రాల్లో భద్రపరిచిన అపారమైన వారసత్వ సంపదను ఆధునిక సాంకేతికత సాయంతో ప్రపంచానికి పరిచయం చేయవచ్చని తెలిపారు.డిజిటల్ వేదికలు వివిధ దేశాల ప్రజలను, సంస్కృతులను దగ్గర చేస్తున్నాయని చెప్పారు. ఎస్సీఓ సభ్య దేశాల మధ్య భద్రత, ఆర్థిక వ్యవస్థ, అనుసంధాన రంగాల్లో సహకారంతోపాటు నాగరికతల పరస్పర మార్పిడికి కూడా అవకాశాలు విస్తరించాలని ఆకాంక్షించారు. ఉమ్మడి చరిత్ర, సంప్రదాయాలు దేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని వివరించారు.మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి భారత్ ఆతిథ్యమిస్తోంది. ఢిల్లీలోని చారిత్రక పురానా ఖిల్లాలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల్లో పాకిస్తాన్ సహా పలు ఎస్సీఓ సభ్య దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, నాగరికతల మధ్య సంభాషణలు, అంతర్జాతీయ సహకారం వంటి అంశాలపై ఇందులో చర్చించనున్నారు.

విద్యారంగానికి దిక్సూచి.. చుక్కా రామయ్య

హైదరాబాద్,నవంబర్ 20 : ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య 101వ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని విద్యానగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు రూపొందించిన 'మన చుక్కా రామయ్య.. వందేళ్ల పండుగ' పుస్తకాన్ని జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమానికి పలువురు రాజకీయ, విద్యా, సామాజిక రంగాల ప్రముఖులు హాజరై రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చుక్కా రామయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్రను గుర్తుచేశారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలు ఎంతో విలువైనవని, ఐఐటీ విద్యను గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తెలంగాణలో ఆయనకు సమకాలీకులు లేరని పేర్కొన్నారు.జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. చుక్కా రామయ్య రాజ్యాంగ విలువలకు ప్రతీకగా నిలిచారని ప్రశంసించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరామ్, కూనంనేని సాంబశివరావు, జూలకంటి రంగారెడ్డి తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యను కేవలం ఉపాధి సాధనంగా కాకుండా సమాజ మార్పునకు మార్గంగా భావించిన రామయ్య సేవలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు.వందేళ్లు దాటిన వయసులోనూ విద్య, సమాజం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత యువతకు ఆదర్శమని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, నాణ్యమైన విద్య అందరికీ చేరాలనే లక్ష్యంతో ఆయన సాగించిన ప్రయాణం స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

కావేరి జలాలు ఉంటే తమిళనాడుకు ఇచ్చేవాళ్లం

(మొదటి పేజీ తరువాయి)

11 టీఎంసీల కావేరి జలాలను విడుదల చేయాలని ఆదేశించాలంటూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆ రెండు పిటిషన్లను తోసిపుచ్చింది. అదనపు పత్రాలను సమర్పించేందుకు తమిళనాడు దాఖలు చేసిన మరో దరఖాస్తును కూడా కొట్టివేయనున్నట్టు ధర్మాసనం సూచించింది.కావేరి జలాలు, మేకెదాటు ప్రాజెక్టుపై తమిళనాడు కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ అధిష్ఠానంతో మాట్లాడతానని డీకే శివకుమార్ తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, వాస్తవ పరిస్థితులను పార్టీ నాయకులకు వివరిస్తానని పేర్కొన్నారు.

ఏఐ కేంద్రంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

యువతకు నైపుణ్య శిక్షణ అందించి, వారి ఆలోచనలను ప్రపంచస్థాయి ఆవిష్కరణలుగా మలుస్తామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలు, పెట్టుబడులకు తెలంగాణలో అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు.

భూముల లీ సర్వేకు మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి)

నమోదైన విస్తీర్ణానికి, క్షేత్రస్థాయి కొలతలకు తేడాలుంటే వాటి కారణాలను ఫీల్డ్ రిజిస్టర్‌లో స్పష్టంగా నమోదు చేయాలని పేర్కొన్నారు.భూ వివాదాల పరిష్కారానికి తహసీల్దార్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి శిబిరాలు నిర్వహించాలి. శిబిరాల అనంతరం మూడు, నాలుగు రోజుల్లో కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. గ్రామ పెద్దలు, బాధిత రైతులు, పక్క భూముల యజమానులతో చర్చించి వివాదాలను పరిష్కరించాలని ఆదేశించారు. ఉమ్మడి భూముల విభజనకు పరస్పర అంగీకారం, చట్టబద్ధత ఉంటేనే అనుమతించాలని స్పష్టం చేశారు.అభ్యంతరాలు, అప్పీళ్ల విచారణ సమయంలో అదనపు కలెక్టర్, ఆర్డీవోలు క్షేత్రస్థాయి పరిశీలనలు చేయాలని సూచించారు. అన్ని అభ్యంతరాలు పరిష్కరించిన తర్వాతే సెక్షన్ 13 కింద తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఆ తర్వాతే భూభారతి రికార్డుల్లో సవరణలు చేపట్టాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ జిల్లా మినహా మిగిలిన అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు ఈ మార్గదర్శకాలను అమలు చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

బాలల ప్రతిభకు బాలోత్సవం వేదిక

- **మార్కులు, ర్యాంకులకే విద్య పరిమితం కాకూడదు**
- **బాలోత్సవ నిర్వహణకు రూ.25 లక్షలు మంజూరు చేసిన మంత్రి జూపల్లి**



హైదరాబాద్,నవంబర్ 20 : పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు బాలోత్సవాలు మంచి వేదికగా నిలుస్తాయని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. విద్యను కేవలం మార్కులు, ర్యాంకులకే పరిమితం చేయకుండా విద్యార్థుల్లో కళలు, క్రీడలు, సృజనాత్మకతను ప్రోత్సహించాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేవీ రమణాచారి అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ బాలల ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాలల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉంచాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. బాలోత్సవ నిర్వహణతోపాటు కళల అభివృద్ధికి సాంస్కృతిక శాఖ తరఫున రూ.25 లక్షలు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులను అక్షరాస్యులుగా మార్చడంతోపాటు సమాజంలోని సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించాలని సూచించారు.విద్య, వైద్యం వ్యాపారంగా మారడం ఆందోళనకరమని, కార్పొరేట్ విద్యా విధానం వల్ల పిల్లలపై ఒత్తిడి పెరుగుతోందని పలువురు వక్తలు పేర్కొన్నారు. పిల్లల్లోని ఆసక్తులు, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సూచించారు.రెండు రోజులపాటు జరిగే ఆరో తెలంగాణ బాలోత్సవంలో 25 విభాగాల్లో సుమారు 10 వేల మంది విద్యార్థులు పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సినీ రచయిత సుద్దాల అశోక్‌తేజ, చొక్కాపు వెంకటరమణ, బాలోత్సవ కమిటీ అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎన్.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

సంపాదకీయం

అమెరికా కలకు అడ్డంకులు!

- గ్రీన్‌కార్డ్ నిబంధనల కఠినతరం.. భారతీయ ఐటీ నిపుణుల్లో ఆందోళన



అమెరికాలో స్థిరపడాలన్న భారతీయ యువత, ఉద్యోగులు, ఐటీ నిపుణుల కలలకు ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అడ్డంకులుగా మారుతున్నాయి. ఒకప్పుడు ఉన్నత విద్య, మంచి ఉద్యోగం, అధిక వేతనం, మెరుగైన జీవితం కోసం అమెరికా వెళ్లడం భారతీయ యువతకు ప్రధాన ఆకర్షణగా ఉండేది. అక్కడ ఉద్యోగం సంపాదించి, కొన్నేళ్లలో గ్రీన్‌కార్డ్ పొంది కుటుంబంతో సహా శాశ్వతంగా స్థిరపడాలన్నది లక్షలాది మంది ఆశయం. కానీ ప్రస్తుతం అమెరికా అనుసరిస్తున్న వలస విధానాలు ఈ ఆశలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ముఖ్యంగా ఉపాధి ఆధారిత గ్రీన్‌కార్డుల జారీ ప్రక్రియను కఠినతరం చేయడం, విదేశీ ఉద్యోగులను నియమించుకునే సంస్థలపై ఆంక్షలు విధించడం భారతీయ నిపుణుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం 'అమెరికన్లకే ప్రాధాన్యం' అనే విధానానికి పెద్దపీట వేస్తోంది. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో విదేశీ ఉద్యోగుల నియామక ప్రక్రియను మరింత కఠినతరం చేస్తోంది. ఫిజికల్ థెరపిస్టులు, నర్సుల నుంచి ఐటీ, సాంకేతిక రంగాల్లో అత్యంత నైపుణ్యం కలిగిన ఉద్యోగుల వరకు ఈ మార్పుల ప్రభావం పడే అవకాశం ఉంది. విదేశీ ఉద్యోగులను శాశ్వతంగా నియమించుకునే ముందు అమెరికా పౌరులకు తగిన అవకాశాలు కల్పించారా? స్థానికంగా అర్హులైన ఉద్యోగులు అందుబాటులో ఉన్నారా? అనే అంశాలను కంపెనీలు మరింత స్పష్టంగా నిరూపించాల్సి ఉంటుంది. దీంతో విదేశీ ఉద్యోగులకు గ్రీన్‌కార్డ్ స్పాన్సర్ చేయడం సంస్థలకు కష్టతరంగా మారనుంది.**గ్రీన్‌కార్డ్ ప్రక్రియలో మార్పులు** అమెరికాలో శాశ్వత నివాస హోదా పొందేందుకు గ్రీన్‌కార్డ్ కీలకమైనది. ఇది లభిస్తే అక్కడ దీర్ఘకాలికంగా నివసించడంతో పాటు ఉద్యోగం చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఉపాధి ఆధారిత గ్రీన్‌కార్డుల మంజూరులో కీలకమైన పర్మనెంట్ లేబర్ సర్టిఫికేషన్ (ప్రూ=వీ) విధానాన్ని అమెరికా కార్మిక శాఖ మరింత కఠినతరం చేసే చర్యలు చేపడుతోంది. సుమారు రెండు దశాబ్దాల తర్వాత ఈ విధానంలో ప్రధాన మార్పులు తీసుకురావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉద్యోగ ప్రకటనలు, నియామక ప్రక్రియ, స్థానిక అభ్యర్థుల ఎంపిక, విదేశీ ఉద్యోగుల అర్హతల పరిశీలన వంటి అంశాల్లో కంపెనీలపై అదనపు బాధ్యతలు పడనున్నాయి. ఇప్పటికే గ్రీన్‌కార్డ్ కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న వారికి ఈ మార్పులు మరింత నిరాశ కలిగించే అవకాశముంది.**భారతీయ ఐటీ నిపుణులకు ఎదురుదెబ్బ** అమెరికాలో భారతీయుల సంఖ్య గణనీయంగా ఉంది. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్, సమాచార సాంకేతిక, వైద్య, పరిశోధన, ఇంజినీరింగ్ రంగాల్లో భారతీయులు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. హెచ్-1బీ వీసాల ద్వారా అమెరికాకు వెళ్లిన వేలాది మంది ఉద్యోగులు అక్కడే స్థిరపడాలని భావిస్తున్నారు. అయితే గ్రీన్‌కార్డ్ మంజూరులో ఉన్న పరిమితులు, భారతీయులకు అధిక సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటం వల్ల పరిస్థితి ఇప్పటికే సంక్లిష్టంగా మారింది. ఇప్పుడు కొత్త నిబంధనలు అమల్లోకి వస్తే ఈ సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. అమెరికాలో ఉద్యోగం చేస్తున్నప్పటికీ శాశ్వత నివాస హోదా లేకపోవడం వల్ల ప్రతి వీసా పొడిగింపు సమయంలోనూ అనిశ్చితిని ఎదుర్కోవాల్సి వస్తోంది. ఉద్యోగం మారాలన్నా, కుటుంబ భవిష్యత్తు గురించి నిర్ణయం తీసుకోవాలన్నా అనేక పరిమితులు ఎదురవుతున్నాయి.**ఐటీ సంస్థలపై ఆంక్షలు.. ఉద్యోగులకు ఆందోళన** భారతీయ ఐటీ రంగానికి చెందిన ప్రముఖ సంస్థలు అమెరికాలో భారీ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్, కాగ్నిజెంట్, క్యాప్‌జెమినీ వంటి సంస్థల ద్వారా వేలాది మంది భారతీయులు అమెరికాలో ఉపాధి పొందుతున్నారు. ఈ సంస్థలపై గ్రీన్‌కార్డ్ స్పాన్సర్‌షిప్, ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఆంక్షలు విధించే పరిణామాలు ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. కంపెనీలు విదేశీ ఉద్యోగులను నియమించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటే కొత్త నియామకాలు తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే అక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల గ్రీన్‌కార్డ్ దరఖాస్తులపైనా ప్రభావం పడవచ్చు. కంపెనీలకు అనిశ్చితి ఏర్పడితే ఉద్యోగుల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకమవుతుంది. ఈ పరిస్థితి భారతీయ ఐటీ రంగానికి కూడా సవాలుగా మారనుంది. **179 ఏళ్ల నిరీక్షణ.. భారతీయులకు గ్రీన్‌కార్డ్ అందని ద్రాక్ష!** అమెరికాలో గ్రీన్‌కార్డ్ కోసం భారతీయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య దీర్ఘకాల నిరీక్షణ. దేశాల వారీగా కేటాయించే పరిమితులు, దరఖాస్తుల సంఖ్యలో భారీ వ్యత్యాసం కారణంగా భారతీయుల దరఖాస్తులు పేరుకుపోతున్నాయి. కొన్ని అంచనాల ప్రకారం ప్రస్తుత పరిస్థితుల్లో కొందరు భారతీయ దరఖాస్తుదారులకు గ్రీన్‌కార్డ్ రావడానికి 179 సంవత్సరాల వరకు పట్టవచ్చన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇది ప్రతి ఒక్కరి నిరీక్షణ సమయం కాకపోయినా, వ్యవస్థలో ఉన్న తీవ్ర అసమానతను తెలియజేస్తోంది. ప్రతిభ, అర్హత, అనుభవం ఉన్నప్పటికీ కేవలం దేశాల వారీ కోటా కారణంగా జీవితకాలం ఎదురుచూడాల్సిన పరిస్థితి అన్యాయంగా కనిపిస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు అమెరికా ప్రభుత్వం సమగ్ర విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది.**పబ్లిక్ ఛార్జ్ నిబంధనతో మరో సమస్య** గ్రీన్‌కార్డ్ దరఖాస్తుల పరిశీలనలో పబ్లిక్ ఛార్జ్ నిబంధన కూడా కీలకంగా మారుతోంది. దరఖాస్తుదారులు భవిష్యత్తులో ప్రభుత్వ ఆర్థిక సహాయంపై ఆధారపడే అవకాశం ఉందా? వారి ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది? అప్పులు, ఆదాయం, కుటుంబ బాధ్యతలు ఏమిటి? వంటి అంశాలను అధికారులు పరిశీలించే అవకాశం ఉంది. దీనివల్ల దరఖాస్తుదారులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొన్నిసార్లు అవసరమైన అర్హతలు ఉన్నప్పటికీ అదనపు పరిశీలనలు, పత్రాల సమర్పణ, విచారణల కారణంగా దరఖాస్తులు ఆలస్యమవుతున్నాయి. ఇమ్మిగ్రేషన్ అధికారులు నివాసాలను సందర్శించడం, సంబంధిత వివరాలను ధ్రువీకరించడం వంటి చర్యలు కూడా విదేశీ కుటుంబాల్లో ఆందోళన పెంచుతున్నాయి.**కుటుంబాల భవిష్యత్తుపై సందిగ్ధత** అమెరికాలో ఉద్యోగం చేస్తున్న భారతీయుల సమస్య కేవలం వ్యక్తిగత ఉద్యోగ భద్రతకు మాత్రమే పరిమితం కాదు. అక్కడే చదువుకుంటున్న పిల్లలు, ఉద్యోగాలు చేస్తున్న జీవిత భాగస్వాములు, కుటుంబ ఆర్థిక బాధ్యతలు అన్నీ ఈ నిర్ణయాలతో ముడిపడి ఉన్నాయి. గ్రీన్‌కార్డ్ వస్తుందో లేదో తెలియని పరిస్థితిలో పిల్లల విద్య, భవిష్యత్తు, ఆస్తుల కొనుగోలు, కుటుంబ స్థిరత్వం వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకోవడం కష్టమవుతోంది. హెచ్-1బీ వీసా కొనసాగింపుపై అనిశ్చితి నెలకొంటే ఒక్కసారిగా దేశం విడిచి రావాల్సిన పరిస్థితి కూడా ఏర్పడవచ్చు. ఇన్నేళ్లుగా అక్కడే జీవనం సాగిస్తున్న కుటుంబాలకు ఇది మానసికంగా, ఆర్థికంగా పెద్ద దెబ్బ. అందుకే కొందరు భారతీయులు అమెరికాలో కొనసాగడం కంటే స్వదేశానికి తిరిగి రావడమే మంచిదనే ఆలోచనకు వస్తున్నారు.**అమెరికాకే నష్టమా?** విదేశీ ఉద్యోగులపై ఆంక్షలు విధించడం వల్ల అమెరికాలోని స్థానికులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ట్రంప్ ప్రభుత్వం భావిస్తోంది. అయితే ప్రపంచవ్యాప్తంగా ప్రతిభ కలిగిన నిపుణులను ఆకర్షించడం అమెరికా ఆర్థిక, సాంకేతిక అభివృద్ధికి ప్రధాన కారణాల్లో ఒకటి. సిలికాన్ వ్యాలీ నుంచి వైద్య పరిశోధనా కేంద్రాల వరకు విదేశీ నిపుణుల సేవలు ఎంతో కీలకంగా ఉన్నాయి. భారతీయులు సహా వివిధ దేశాల నుంచి వచ్చిన నిపుణులు అమెరికా అభివృద్ధిలో విశేష పాత్ర పోషిస్తున్నారు. అలాంటి వారిపై అధిక ఆంక్షలు విధిస్తే పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య సిబ్బంది కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. అంతర్జాతీయ సంస్థలు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గుచూపవచ్చు. ప్రతిభావంతులైన యువత కెనడా, ఆస్ట్రేలియా, యూరప్ వంటి ప్రత్యామ్నాయ దేశాల వైపు వెళ్లే అవకాశమూ ఉంది.

ఏపీఈసీ సదస్సు.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కీలక మలుపు

● అగ్రదేశాల ఆధిపత్య పోరు.. వాణిజ్య సహకారానికి పరీక్ష

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న అనిశ్చితి, అగ్రదేశాల మధ్య వాణిజ్య పోటీ, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఏపీఈసీ సదస్సు ప్రాధాన్యత సంతరించుకుంది. ఆసియాపసిఫిక్ ప్రాంతం ప్రపంచ వాణిజ్యంలో కీలక పాత్ర పోషిస్తున్న తరుణంలో ఈ సదస్సు చర్చలు, నిర్ణయాలు అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలపై ప్రభావం చూపనున్నాయి. అమెరికా, చైనా మధ్య ఆధిపత్య పోరు, వాణిజ్య ఆంక్షలు, సుంకాల విధింపులు ప్రపంచ దేశాలను కొత్త ఆర్థిక వ్యూహాల వైపు నడిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం, వాణిజ్య స్వేచ్ఛను కాపాడటం అత్యంత అవసరం.ప్రపంచీకరణతో దేశాల ఆర్థిక వ్యవస్థలు పరస్పరం అనుసంధానమయ్యాయి. ఒక దేశంలో ఉత్పత్తి రంగం మందగించినా, ముడిసరుకు సరఫరాలో అంతరాయం ఏర్పడినా దాని ప్రభావం అనేక దేశాలపై పడుతోంది. ఎగుమతులు, దిగుమతులు, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలు అంతర్జాతీయ సంబంధాల్లో కీలకంగా మారాయి. అయితే అగ్రదేశాలు తమ ఆర్థిక ప్రయోజనాల కోసం అనుసరిస్తున్న విధానాలు ప్రపంచ వాణిజ్యానికి సవాళ్లు విసురుతున్నాయి. సుంకాల పెంపు, వాణిజ్య ఆంక్షలు, దేశీయ పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే విధానాలు మార్కెట్లలో అస్థిరతకు దారితీస్తున్నాయి. వీటి ప్రభావం అభివృద్ధి చెందుతున్న దేశాలపై మరింత తీవ్రంగా పడుతోంది. ఉత్పత్తి వ్యయాలు పెరగడం, పెట్టుబడులు తగ్గడం, ఎగుమతి అవకాశాలు పరిమితం కావడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి.అమెరికా, చైనా మధ్య కొనసాగుతున్న పోటీ కేవలం వాణిజ్య రంగానికే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ, సెమీకండక్టర్లు, డిజిటల్ రంగాల్లోనూ విస్తరించింది. ప్రపంచ మార్కెట్‌పై ఆధిపత్యం సాధించేందుకు అగ్రదేశాలు అనుసరిస్తున్న వ్యూహాలు ఇతర దేశాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి. సరఫరా వ్యవస్థలను తమకు అనుకూలంగా మార్చుకోవడం, కీలక సాంకేతిక రంగాలపై నియంత్రణ సాధించడం, పెట్టుబడుల ప్రవాహాలను



ప్రభావితం చేయడం వంటి ప్రయత్నాలు పెరుగుతున్నాయి. ఈ పోటీ ప్రపంచ దేశాలకు అవకాశాలను కల్పిస్తున్నప్పటికీ, ఆర్థిక విభజనకు దారితీసే ప్రమాదం కూడా ఉంది. దేశాలు వేర్వేరు వాణిజ్య కూటములుగా విడిపోతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉంది.ఏపీఈసీ వేదిక చిన్న, మధ్యస్థాయి దేశాలకు కూడా ఎంతో కీలకమైనది. అగ్రదేశాల మధ్య కుదిరే ఒప్పందాలు, విధాన నిర్ణయాలు చిన్న దేశాల ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీయకుండా చూడాలి. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సమాన అవకాశాలు కల్పించడం, వాణిజ్య అడ్డంకులను తగ్గించడం, పెట్టుబడులను ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను పెంచడం వంటి అంశాలపై సదస్సు దృష్టి సారించాలి. పెద్ద ఆర్థిక వ్యవస్థల ప్రయోజనాలకే పరిమితమయ్యే విధానాలు ప్రపంచ దేశాల మధ్య అసమానతలను మరింత పెంచుతాయి. అందుకే సమాన భాగస్వామ్యం, పారదర్శక వాణిజ్య విధానాలు, పరస్పర ప్రయోజనకర ఒప్పందాలు అవసరం.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర రోజురోజుకూ పెరుగుతోంది. కృత్రిమ మేధ, డిజిటల్ వాణిజ్యం, ఆధునిక తయారీ రంగాలు భవిష్యత్ ఆర్థిక అభివృద్ధికి కీలకంగా మారుతున్నాయి. ఈ రంగాల్లో సహకారం పెరిగితే దేశాలకు అభివృద్ధి అవకాశాలు విస్తరిస్తాయి. కానీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధిపత్య సాధనంగా ఉపయోగించడం, ఇతర దేశాలకు అందుబాటును పరిమితం చేయడం వల్ల అభివృద్ధి అసమానంగా మారుతుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం, డిజిటల్ భద్రత, నైపుణ్యాభివృద్ధి, పరిశోధనలకు ప్రోత్సాహం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న మరో ప్రధాన సమస్య సరఫరా వ్యవస్థల అస్థిరత. యుద్ధాలు, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య ఆంక్షలు, ప్రకృతి వైపరీత్యాలు సరఫరా వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయి. దీని ప్రభావం వస్తువుల ధరలు, పరిశ్రమల ఉత్పత్తి, వినియోగదారులపై పడుతోంది. ఒకే దేశంపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేసుకోవడం, ప్రాంతీయ వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడం అవసరం. ఏపీఈసీ దేశాలు పరస్పర సహకారంతో ఈ సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించాలి.అగ్రదేశాల మధ్య పోటీ సహజమే అయినప్పటికీ, అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే స్థాయికి చేరకూడదు. దేశాల మధ్య విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం, వాణిజ్య సంబంధాలను కొనసాగించడం, అంతర్జాతీయ ఒప్పందాలను గౌరవించడం అవసరం. ఆర్థిక ప్రయోజనాల కోసం ఇతర దేశాలపై ఒత్తిడి తీసుకురావడం కంటే పరస్పర విశ్వాసాన్ని పెంపొందించే విధానాలు అనుసరించాలి. ప్రపంచ దేశాల అభివృద్ధి ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నందున, ఏ ఒక్క దేశం ఒంటరిగా స్థిరమైన ఆర్థిక ప్రగతిని సాధించడం కష్టమే.ఏపీఈసీ సదస్సు కేవలం చర్చల వేదికగా మిగిలిపోకుండా, ఆచరణాత్మక నిర్ణయాలకు కేంద్రంగా మారాలి. వాణిజ్య అడ్డంకుల తగ్గింపు, పెట్టుబడుల ప్రోత్సాహం, సాంకేతిక సహకారం, పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి చెందుతున్న దేశాలకు మద్దతు వంటి అంశాల్లో స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలి. అగ్రదేశాల ఆధిపత్య పోరుకు బదులుగా సమాన భాగస్వామ్యం, సహకారం, శాంతియుత వాణిజ్యానికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వాన్ని సాధించగలదు. దేశాల మధ్య పోటీ అభివృద్ధికి దోహదపడాలి తప్ప, సంక్షోభాలకు కారణం కాకూడదు. ఇదే ఏపీఈసీ సదస్సు ప్రపంచానికి అందించాల్సిన ప్రధాన సందేశం.

బిల్కిస్ బానో కేసు.. న్యాయంపై నమ్మకానికి పరీక్ష

● దోషులకు ఊరట.. బాధితురాలి హక్కులపై మరోసారి చర్చ

2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై జరిగిన సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబ సభ్యుల హత్య దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన ఘటన. ఈ కేసులో దోషులుగా తేలిన వారికి శిక్ష విధించినప్పటికీ, విడుదల, తిరిగి జైలు, తాజాగా ఇద్దరు దోషులకు బెయిల్ వంటి పరిణామాలు న్యాయవ్యవస్థ తీరుపై మరోసారి చర్చకు తెరలేపాయి. న్యాయం అనేది కేవలం నేరస్తులకు శిక్ష విధించడంతోనే పూర్తవుతుందా? బాధితురాలి భద్రత, గౌరవం, అభిప్రాయానికి కూడా సమాన ప్రాధాన్యత ఉండాలా? అనే ప్రశ్నలు ముందుకొస్తున్నాయి.ఈ కేసులో 11 మంది దోషులకు 2022లో గుజరాత్ ప్రభుత్వం ముందస్తు విడుదల కింద మినహాయింపు ఇచ్చి జైలు నుంచి విడుదల చేసింది. ఈ నిర్ణయంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. 2024 జనవరిలో ఆ విడుదల ఉత్తర్వులను రద్దు చేస్తూ, గుజరాత్ ప్రభుత్వానికి ఈ విషయంలో అధికార పరిధి లేదని స్పష్టం చేసింది. దీంతో దోషులు తిరిగి జైలుకు వెళ్లాల్సి వచ్చింది. తాజాగా ఇద్దరు దోషులకు అప్పీల్ విచారణ పెండింగ్‌లో ఉండగా బెయిల్ మంజూరు చేయడం మరోసారి వివాదానికి కారణమైంది. **బాధితురాలి వాదనకు ప్రాధాన్యత ఏది?**నేర విచారణలో నిందితుల హక్కులతో పాటు బాధితుల హక్కులను కూడా న్యాయస్థానాలు కాపాడాల్సిన బాధ్యత ఉంది. బెయిల్, శిక్ష తగ్గింపు, విడుదల వంటి నిర్ణయాలు తీసుకునే సమయంలో బాధితురాలి అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవడం న్యాయ ప్రక్రియలో కీలక అంశం. బిల్కిస్ బానో తనకు సమాచారం ఇవ్వకుండా, తన వాదన వినకుండా బెయిల్ నిర్ణయం తీసుకున్నారని ఆవేదన



వ్యక్తం చేయడం ఈ అంశాన్ని మరింత ప్రాధాన్యత కలిగిస్తోంది. బాధితురాలి భద్రతా ఆందోళనలను తేలికగా తీసుకోకూడదు. న్యాయస్థానాలపై ప్రజలకు విశ్వాసం నిలవాలంటే చట్టపరమైన ప్రక్రియతో పాటు మానవీయ కోణం కూడా ప్రతిబింబించాలి. **న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం నిలవాలి** న్యాయస్థానాలు నిందితులకు చట్టం కల్పించిన హక్కులను కాపాడటం ఎంత ముఖ్యమో, బాధితులకు న్యాయం జరిగేలా చూడటం కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా సామూహిక అత్యాచారం, హత్య వంటి తీవ్రమైన నేరాల్లో బెయిల్ లేదా ఇతర ఉపశమన నిర్ణయాలు తీసుకునేటప్పుడు సమగ్ర పరిశీలన అవసరం. శిక్ష అనుభవించిన కాలం, ఆరోగ్య పరిస్థితులు, అప్పీళ్లలోని న్యాయపరమైన అంశాలు పరిశీలించాల్సిందే. అదే సమయంలో నేర తీవ్రత, బాధితురాలి భద్రత, సమాజంపై ప్రభావం వంటి అంశాలు కూడా విస్మరించరాదు. చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రం నిర్ణయాల్లో స్పష్టంగా కనిపించాలి.**బాధితుల గొంతుక వినిపించే వ్యవస్థ కావాలి**దేశంలో న్యాయ ప్రక్రియలో బాధితుల భాగస్వామ్యానికి మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉంది. నేర బాధితులు తమకు సంబంధించిన నిర్ణయాల గురించి తెలుసుకునే అవకాశం, తమ అభిప్రాయాన్ని తెలియజేసే హక్కు, భద్రతకు సంబంధించిన హామీలు పొందాలి. బాధితుల వేదనను పదేపదే గుర్తుచేసే పరిస్థితులు తగ్గించాలి. న్యాయం కోసం సంవత్సరాల తరబడి పోరాడే వారికి వ్యవస్థ నుంచి తగిన మద్దతు లభించాలి. న్యాయ ప్రక్రియ బాధితులకు మరో బాధగా మారకుండా ఉండేలా చర్యలు చేపట్టాలి.బిల్కిస్ బానో కేసు దేశ న్యాయవ్యవస్థకు ఒక కీలక పరీక్షగా నిలుస్తోంది. చట్టం, న్యాయం, మానవ హక్కులు, బాధితుల గౌరవం వంటి అంశాలన్నీ ఈ కేసులో ముడిపడి ఉన్నాయి. నిందితులకు చట్టపరమైన హక్కులు కల్పించడం న్యాయవ్యవస్థ బాధ్యతే అయినా, బాధితురాలి హక్కులు, భద్రత, ఆవేదనను విస్మరించకూడదు. న్యాయం అనేది తీర్పులకే పరిమితం కాకుండా బాధితులకు భరోసా కల్పించే ప్రక్రియగా ఉండాలి. చట్టంపై ప్రజలకు విశ్వాసం పెరిగేలా, న్యాయవ్యవస్థ నిష్పాక్షికతకు అద్దం పట్టేలా ప్రతి నిర్ణయం ఉండాలి. అప్పుడే న్యాయానికి నిజమైన గౌరవం లభిస్తుంది.

రోజువారీ కూలీలు, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, మధ్య దిగువ తరగతి కుటుంబాల ఇతి భాధలు



గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 20 అక్టోబర్ 2026: నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతుండటం, వేతనాల్లో తగిన పెరుగుదల లేకపోవడం, ఇంటి అద్దెలు పెరుగుదల, నివాస నిర్వహణ ఖర్చులు అధిక మవుతుండటంతో మధ్య, దిగువ తరగతి ప్రజలు జీవన వ్యయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని నిత్యావసర వస్తువుల ధరలపై మార్కెట్ పర్యవేక్షణను బలోపేతం చేసి, ప్రకటించిన ధరల పరిమితులను కచ్చితంగా అమలు చేయాలి. అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతలు, అన్యాయమైన ధరల పెంపును అరికట్టాలి. రేషన్ దుకాణాలు, రైతు బజార్ల ద్వారా సబ్సిడీపై నిత్యావసర వస్తువులను విస్తృతంగా అందు బాటులో ఉంచాలి.సైబరాబాద్ పరిధిలో అధిక ఆదాయ వర్గాలకు, తక్కువ ఆదాయ వర్గాలకు మధ్య గణనీయమైన ఆర్థిక వ్యత్యాసం ఉంది. సంపన్న కుటుంబాలు పెరుగుతున్న ఖర్చులను కొంతవరకు భరించగలిగినా, గృహ సహాయకులు, సెక్యూరిటీ సిబ్బంది, హౌస్‌కీపింగ్ సిబ్బంది, రోజువారీ కూలీలు, కాంట్రాక్ట్ ఉద్యోగులు కనీస అవసరాలను తీర్చుకోవడానికే ఇబ్బందులు పడుతున్నారు.క్యాపిటల్ వ్యాల్యూ ఆధారంగా ఆస్తి పన్ను లెక్కించడం ద్వారా ఆస్తి యజమానులపై ఆర్థిక భారం పెరుగుతోంది. ఈ అదనపు ఖర్చులు ఇంటి అద్దెల పెరుగుదలకు కూడా ఒక కారణమవుతున్నాయి. చివరకు ఈ భారం అద్దెకు నివసించే మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలపై పడుతోంది. కావున అద్దెలను ఇష్టానుసారంగా పెంచకుండా, అద్దెదారులు మరియు ఆస్తి యజమానుల ప్రయోజనాలను సమతుల్యం చేసే పారదర్శకమైన అద్దె విధానం అవలంభించడం అవసరం.రానున్న రోజుల్లో తాగునీటి కొరత, ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి, అపార్ట్‌మెంట్లు మరియు నివాస సముదాయాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలనిర్వహణ ఖర్చుల పెరుగుదల, ఇంధన ధరల పెరుగుదల కుటుంబాలపై మరింత ఆర్థిక భారాన్ని మోపనున్నాయి. ఇప్పటికే పెరిగిన ఆహార ధరలు, స్థిరంగా ఉన్న వేతనాలు, ఇంటి అద్దెలతో సతమతమవుతున్న బలహీన వర్గాలకు ఈ అదనపు ఖర్చులు మరింత భారంగా మారనున్నాయి. కనీస వేతనాలు, అవుట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగుల పారితోషికాలను క్రమానుగతంగా పెంచాలి. క్యాపిటల్ వ్యాల్యూ ఆధారిత ఆస్తి పన్ను ప్రభావాన్ని సమీక్షించి, సమతుల్యమైన అద్దె విధానాన్ని రూపొందించాలి. సరసమైన ధరలకు తాగునీటి సరఫరా అందించి, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణ ఖర్చులను హేతుబద్ధీకరించే చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా సైబరాబాద్ పరిధిలోని రోజువారీ కూలీలు, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు లక్ష్యిత ఉపశమన చర్యలు ప్రకటించాలి.2026 అక్టోబర్ ద్రవ్యోల్బణ గణాంకాల ప్రకారం, తెలంగాణలో ఆహార ద్రవ్యోల్బణం 11.66 శాతానికి చేరుకోగా, జాతీయ సగటు 8.94 శాతంగా ఉంది. రాష్ట్రంలో మొత్తం రిటైల్ ద్రవ్యోల్బణం 7.26 శాతంగా నమోదైంది. కూరగాయలు, పప్పులు, బియ్యం, చక్కెర, వంటనూనెల ధరల పెరుగుదల సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని క్రమంగా తగ్గిస్తోంది. ప్రభుత్వం కేవలం ద్రవ్యోల్బణ గణాంకాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను గుర్తించి చర్యలు తీసుకోవాలి. జీవన వ్యయ సంక్షోభం కేవలం ఆహార ద్రవ్యోల్బణానికే పరిమితం కాలేదు. స్థిరంగా ఉన్న ఆదాయాలు, పెరుగుతున్న ఇంటి అద్దెలు, ఆస్తి సంబంధిత ఖర్చులు, తాగునీటి కొరత, ఇంధన ధరలు, నిత్యావసర సేవల నిర్వహణ ఖర్చులు కలిసి సామాన్య కుటుంబాల ఆర్థిక భద్రతను దెబ్బతీస్తున్నాయి. రోజువారీ కూలీలు, గృహ సహాయకులు, అవుట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల కొనుగోలు శక్తిని, పొదుపులను, కనీస జీవన ప్రమాణాలను కాపాడటం ప్రభుత్వ తక్షణ ప్రాధాన్యత కావాలని, ప్రభుత్వం అందుకు అనుగుణంగా సాగాలని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ డివిజన్, నెక్నంపూర్ డివిజన్ స్థాయి నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, రామ్ సుబ్బారెడ్డి, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, యాలాల కిరణ్, బాబురావులు డిమాండ్ చేస్తున్నారు.

తుమ్మలపల్లి ఇందిరమ్మ గృహ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులు



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 20(ప్రజాబలం) మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా:తుమ్మలపల్లి గ్రామంలో మన్నే మమత ఎ/శే క్రిష్ణ గారి నూతన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం లో తుమ్మలపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మన ప్రియతమా నాయ కుడు తెలంగాణ శాసన సభపతి గడ్డం ప్రసాద్ కుమార్ సార్ కానుకగా ఇస్తున్న నూతన వస్త్రములు కృష్ణ మమత దంపతులకు కానుక ఇవ్వడంజరిగింది ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పసుల సురేష్ మరియు తుమ్మలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యువ నాయకులు మన్నే పాండు ,మరియు ఉపసర్పంచ్ మ్యాతారి సురేష్, 4వ వార్డు మెంబెర్ పసుల సతీష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్ల రమేష్, జైయరాజు, ఈశ్వరయ్య, మల్లేష్, చిన్న, మహేష్, భాస్కర్, పాండు, కృష్ణ, నగేష్, ఎం మహేష్, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్దలుతదితరులు పాల్గొనడం జరిగింది

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా





ఇందిరమ్మ బీమా పథకం గురించి అవగాహన కార్యక్రమం

● నిర్వహించిన గ్రామపంచాయతీ సెక్రటరీ మధు మరియు గ్రామ సర్పంచ్



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 20 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా : పుల్కల్ మండల పరిధిలోగల సూర్ రెడ్డి ఇటిక్యాల,గ్రామంలో ఇందిరమ్మ బీమా పథకం గురించి గ్రామ పంచాయతీ ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు,గ్రామ పంచాయతీ కార్యదర్శి మధు, గ్రామ సర్పంచ్ స్వప్న సురేందర్ గౌడ్, ఆధ్వర్యంలో ప్రజలకు ఈ విషయం గురించి తెలియజేశారు, ఈ సందర్భంగా స్వప్న సురేందర్ గౌడ్, మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి రూ. 5. లక్షల ఉచిత భీమా, కుటుంబంలో సంపాదించే వ్యక్తి చనిపోతే, ఆ కుటుంబానికి ప్రభుత్వం రూ, 5. లక్షలు ఇస్తుంది ప్రీమియం మొత్తం ప్రభుత్వమే కడుతుంది, మీరు ఒక్క రూపాయి కూడా కట్టనవసరం లేదు, దీనికి ఎవరు అర్హులు అంటే కులం మతం ఆదాయంతో సంబంధం లేకుండా తెలంగాణలో నివసించే ప్రతి కుటుంబం అర్హులే అని సర్పంచ్ స్వప్న సురేందర్ గౌడ్, తెలియజేశారు, రేషన్ కార్డు, (ఎఫ్ ఎస్ సి) కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఇది వర్తిస్తుంది, కుటుంబంలో భీమా చేయబడే వ్యక్తి ,18. నుండి,59. ఏళ్ల మధ్య ఉండాలి, వయసు నిర్ధారణకు, ఆధార్ కార్డులొ నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు, ఈ కార్యక్రమం లొ పంచాయతీ సెక్రెటరీ మధు, గ్రామ సర్పంచి స్వప్న సురేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జి,ప్రతాప్ రెడ్డి, పంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామస్తులు, స్త్రీలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు..

● వివరాల నమోదు ప్రక్రియను ప్రారంభించిన అదనపు కలెక్టర్ అరుణశ్రీ

పెద్దవల్లి/గోదావరిఖని, నవంబర్: 20, ప్రజాబలం ప్రతినిధి : సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబాన్ని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఆదుకుంటుందని అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ శ్రీ అన్నారు. జవహర్ నగర్ 54 వ డివిజన్ లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కు సంబందించి వివరాల నమోదు ప్రక్రియను స్థానిక కార్పొరేటర్ ముస్తాఫా ఆధ్వర్యంలో ప్రారంభించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కింద రూ 5 లక్షల బీమా రక్షణ ఉంటుందని అన్నారు. బీమా రక్షణ పొందడానికి వ్యక్తులు ప్రీమియం చెల్లించవలసిన అవసరం లేదని , ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందని అన్నారు. రేషన్ కార్డు , ఆధార్ కార్డు, బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీ వివరాలు, మొబైల్ నంబర్ ఇస్తే నగర పాలక సంస్థ సిబ్బంది ఆన్ లైన్ లో నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ పథకంపై ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించేలా విస్తృత ప్రచారం చేపడుతున్నామని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నమోదు చేసుకుని ఈ బీమా పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గట్ల రమేష్ ,నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతి స్వరూప్ , తహశీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం గ్రామంలో 78 మందికి మంజూరైన చేయూత పింఛను పత్రాల పంపిణీ

●కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ పటేల్



కొల్చారం, నవంబర్ 20(ప్రజాబలం): ప్రతినిధి :అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ పటేల్ అన్నారు. కొల్చారం గ్రామానికి చెందిన 78 మంది అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం కొత్తగా చేయూత పెన్షన్లను మంజూరు చేసిందన్నారు . మంజూరైన పెన్షన్లకు సంబంధించిన అధికారిక ప్రొసీడింగ్ కాపీలను గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ లబ్ధిదారులకు ఘనంగా అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ.. గతంలో పెన్షన్ల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇతర అర్హులైన పేదలకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరిగిందని అన్నారు. పేదల కష్టాలను గుర్తించి, పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి చేయూతనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాణి గోపి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, కారోబార్ ప్రభాకర్, వార్డ్ మెంబర్స్, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ శాసనసభాపతిని మర్యాదపూర్వకంగా కలిసిన,వికారాబాద్ ఎస్సీ సెల్ పార్లమెంట్ ఇన్చార్జ్ రవి కుమార్



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 20 (ప్రజాబలం) మోమిన్ పెట్ మండలం వికారాబాద్ జిల్లా: తెలంగాణముద్దు బిడ్డవికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ పార్లమెంట్ ఇంచార్జ్ రవికుమార్,మర్యాదపూర్వకంగాకలిసిసంతోషంగాముచ్చటించి ధన్యవాదాలు తెలిపారు వికారాబాద్ ఎస్సీ సెల్ పార్లమెంట్ ఇంచార్జ్ కమ్యూనిటీలో సోషల్ సర్వీస్ లో ముందుండి తమ వంతు కృషి సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారు వారి సేవలు ప్రశంసనీయమనితెలిపారు ఇలాంటి సేవలు చేస్తూ ముందు ముందు ప్రజాసేవలో ఆదర అభిమానాలు పొందిఇంకా ప్రజల్లో అద్భుతంగా వాదబడాలని వారి సేవలు గుర్తించి ప్రజలు వారినిప్రశంసించినట్లు తెలిపారు వారు వారి స్నేహితులు తెలంగాణ శాసనసభాపతిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అని తెలిపారు

విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



● ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 20తాడ్వాయి మేడారం :శుక్రవారం తాడ్వాయి మండలంలోని మేడారం బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఊరట్టం ఆశ్రమ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా హాస్టల్ మానిటరింగ్ ఈ హెచ్ ఎం ఎస్ పోర్టల్‌లో విద్యార్థుల బ్యాంకు ఖాతాల ప్రారంభం, వివరాల నమోదు, అప్‌డేషన్ ప్రక్రియను భౌతికంగా పరిశీలించారు. అలాగే గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లోని విద్యార్థులందరి ఆధార్ నమోదు వివరాలను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచి ంచారు.అనంతరం ఊరట్టం ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న మైండ్‌స్పార్క్ కంప్యూటర్ తరగతులను పీఓ పరిశీలించారు. విద్యార్థులు కంప్యూటర్ ఆధారిత అభ్యాస కార్యక్రమాలను ఏ విధంగా వినియోగించుకుంటున్నారో తెలుసుకున్నారు. విద్యార్థుల చదవడం, రాయడం నైపుణ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించి, వారి అభ్యాస స్థాయికి అనుగుణంగా మరింత మెరుగైన బోధన అందించాలని సూచించారు.విద్యార్థుల విద్యా పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, బ్యాంకు ఖాతాలు, ఆధార్ నమోదు



వంటి కీలక వివరాల్లో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని పీఓ స్పష్టం చేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యా ప్రమాణాలతో పాటు డిజిటల్ అభ్యాసం, ప్రాథమిక భాషా నైపుణ్యాల పెంపునకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు.

దిల్లీ క్యాపిటల్స్‌కు మహేల జయవర్ధనే.. తొలి టైటిల్ సాధించేనా..!

శ్రీలంక స్టార్ క్రికెటర్ మహేల జయవర్ధనే 13 ఏళ్ల విరామం తర్వాతమళ్లీ ఢిల్లీ ఫ్రాంచైజీ లోకిఅడుగుపెడుతున్నారు. గతంలో 2012, 2013 సీజన్లలో ఆయన ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరఫున ఆడటంతో పాటు కెప్టెన్‌గా కూడా వ్యవహరించారు. గత సీజన్ వరకు ముంబై ఇండియన్స్ టీంకు హెడ్ కోచ్‌గా పని చేసి మూడు ఐపీఎల్ టైటిళ్లు(2017, 2019, 2020) నెగ్గడంలో కీలక పాత్ర పోషించారు. నేడు మహేలను ఢిల్లీ క్యాపిటల్స్ తమ వుమెన్ ప్రీమియర్ లీగ్ జట్టుకు 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్'గా నియమించింది. జట్టు వ్యూహం, ప్రతిభను గుర్తించడం, ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది అభివృద్ధి'తో సహా ఫ్రాంచైజీకి సంబంధించిన అన్ని క్రికెట్ విషయాలను జయవర్ధనే పర్యవేక్షిస్తారని ఫ్రాంచైజీ ఒక ప్రకటనలో



ధృవీకరించింది. 2027 డబ్ల్యూపీఎల్ సీజన్‌కు ముందు ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఇప్పటివరకు డబ్ల్యూపీఎల్ లో నాలుగుసార్లు రన్నరప్‌గా నిలిచిన ఢిల్లీ క్యాపిటల్స్, మెన్స్ ఐపీఎల్‌లో తొలి టైటిల్ చుకోనుంది.

కివీస్‌కు దీటుగా జవాబిస్తున్న టీమిండియా.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి స్కోర్ ఎంతంటే..



న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా దీటుగా బదులిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 368 పరుగులకు అలౌటవ్వగా.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 39 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 159 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ అర్ధశతకంతో క్రీజులో నిలవగా.. యశస్వి జైస్వాల్ శతకానికి చేరువగా వచ్చి వెనుదిరిగాడు. దేవదత్ పడిక్కల్ మరో ఎండ్‌లో ఉన్నాడు. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో చేసిన 368 పరుగుల కంటే భారత్ ఇంకా 209 పరుగులు వెనుకబడి ఉంది.

368 పరుగుల లక్ష్యంతో తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు ఓపెనర్లు జైస్వాల్, రాహుల్ శుభారంభం అందించారు. న్యూజిలాండ్ పేసర్లను సమర్థంగా ఎదుర్కొంటూ తొలి వికెట్‌కు 125 పరుగులు జోడించారు. జైస్వాల్ దూకుడుగా ఆడుతూ బౌండరీలతో అలరించగా.. రాహుల్ ఆచితూచి బ్యాటింగ్ చేశాడు. ఈ క్రమంలో వీరిద్దరూ అర్ధశతకాలు సాధించారు. భారత్ టెస్టు చరిత్రలో 17 మ్యాచ్‌లు, 30 ఇన్నింగ్స్‌ల తర్వాత తొలి వికెట్‌కు శతక భాగస్వామ్యం నమోదైంది.

ధాటిగా ఆడిన జైస్వాల్ 89 బంతుల్లో 16 ఫోర్లతో 85 పరుగులు చేసి ఔటయ్యాడు. మాట్ హెన్రీ బౌలింగ్‌లో టామ్ బ్లండెల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన పడిక్కల్.. రాహుల్‌తో కలిసి మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడాడు. రాహుల్ 116 బంతుల్లో ఐదు ఫోర్లతో 52 పరుగులు చేయగా.. పడిక్కల్ 35 బంతుల్లో మూడు ఫోర్లతో 16 పరుగులు చేశాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ స్కోరు 39 ఓవర్లలో 159/1గా ఉంది.రాహుల్ ఖాతాలో అరుదైన ఘనతఈ అర్ధశతకంతో కేఎల్ రాహుల్ అరుదైన ఘనత సాధించాడు. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, తొలి ఓపెనర్‌గా నిలిచాడు

ఏ క్రికెటర్‌పైనా గంభీర్‌కు కోపం లేదు : కోచ్ సంజయ్ భరద్వాజ్

మహమ్మద్ సిరాజ్ ముస్లిం కావడం వల్లే న్యూజిల్యాండ్‌తో మొదటి టెస్టు మ్యాచ్‌లో అతడిని దూరం పెట్టారని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ చేసిన వ్యాఖ్యలపై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చిన్ననాటి కోచ్ సంజయ్ భరద్వాజ్ స్పందించారు. సిరాజ్‌ను పక్కన పెట్టడం వెనుక మతానికి సంబంధించి ఎలాంటి కోణం లేదని ఆయన అన్నారు. శుక్రవారం ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడారు. సిరాజ్ విషయంలో హిందూ ముస్లిం కోణం లేదన్నారు. జట్టు అవసరాలు, కాంబినేషన్‌ను దృష్టిలో ఉంచుకొని టీం సెలెక్షన్ ఉంటుందన్నారు. సిరాజ్‌కు గంభీర్ ఎప్పుడూ అండగా నిలిచాడని, ఏ ఆటగాడిపైనా అతనికి కోపం లేదన్నారు. బలమైన జట్టు నిర్మాణమే



హెడ్ కోచ్ ప్రాధాన్యమని పేర్కొన్నారు. 'సిరాజ్ విషయంలో వస్తున్న వార్తలన్నీ నిరాధారం. జట్టులో ప్రతిఒక్కరూ ఇండియనే. వారంతా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తారు. సిరాజ్‌కు గంభీర్ ఎప్పుడూ సపోర్ట్‌గా ఉన్నాడు. జట్టు పరిస్థితి, ఆటగాళ్ల ప్రదర్శనల ఆధారంగా ఎంపిక ఉంటుంది' అని భరద్వాజ్ వ్యాఖ్యానించారు. అలాగే, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కూడా జట్టు యాజమాన్యం నిర్ణయాన్ని సమర్థించాడు. కాగా.. సిరాజ్ ముస్లిం అయినందువల్లే అతడిని పక్కన పెట్టారని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ అంతకుముందు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం జరుగుతున్న వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ సైకిల్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత ఆటగాడు సిరాజ్‌ను న్యూజిల్యాండ్‌తో మొదటి టెస్టుకు దూరం పెట్టడంపై జట్టు యాజమాన్యంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

భారత్ జట్టులో సిరాజ్‌కు చోటు దక్కకపోవడంపై రాజకీయ దుమారం..!



న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు తుది జట్టులో పేసర్ మహ్మద్ సిరాజ్?కు చోటు దక్కని సంగతి తెలిసిందే. సిరాజ్‌తో పాటు జడేజా విషయంలో టీమిండియా సెలక్టర్లు తీసుకున్న ఈ నిర్ణయంపై సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి లాంటి మాజీ క్రికెటర్లు సైతం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక సిరాజ్‌కు జట్టులో చోటు దక్కకపోవడం క్రికెట్ నుంచి రాజకీయ అంశంగా మారింది. ప్రస్తుతం సిరాజ్ విషయంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. గతంలో అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ, అతడి పేరు కారణంగానే జట్టులోకి తీసుకోలేదంటూ కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ సంచలన ఆరోపణలు చేశారు. 'మంచి ప్రదర్శన ఉన్నా జట్టులో చోటు ఇవ్వలేదంటే వివక్ష స్పష్టంగా కనిపిస్తోంది' అని ఆయన విమర్శించారు. ఇమ్రాన్ మసూద్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. క్రికెట్ జట్టు ఎంపికలోనూ కాంగ్రెస్ ఓటు బ్యాంకు, మత రాజకీయాలు చేస్తోందని బీజేపీ ప్రతినిధి ప్రదీప్ భండారీ మండిపడ్డారు. సిరాజ్ మైనారిటీ కావడం వల్లే పక్కనపెట్టారని కాంగ్రెస్ అంటోంది. మరి జడేజాను కూడా పక్కనపెట్టారు కదా!. మరి..దీనికి ఏం చెబుతారు. ప్రతి ఆటగాడు దేశం కోసం ఆడతాడు. రాజకీయాల కోసం జట్టును విభజించడం సిగ్గుచేటు' అని భండారీ సోషల్ మీడియా వేదికగా నిప్పులు చెరిగారు.మరోవైపు వెల్లింగ్టన్ టెస్టులో జస్ప్రీత్ బుమ్రాతో పాటు అన్షుల్ కాంబోజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్‌లకు అవకాశం ఇవ్వడాన్ని టీమిండియా సహాయ కోచ్ సితాంశు కోటక్ సమర్థిం చుకు న్నారు. పిచ్ పరిస్థితులు, మ్యాచ్ అన్ని రోజుల వ్యూహాన్ని దృష్టిలో ఉంచుకునే అత్యుత్తమ తుది జట్టును ఎంపిక చేశామని, సిరాజ్ విషయంలో ఎలాంటి పొరపాటు జరగలేదని ఆయన స్పష్టం చేశారు.

హమ్మయ్య గెలిచాం.. రెండేళ్ల తర్వాత టెస్ట్ సిరీస్ కైవసం చేసుకున్న పాక్..!

రావల్పిండి వేదికగా శ్రీలంకతో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో పాకిస్థాన్ 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి, 1-0తో టెస్ట్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంతో రెండేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత పాకిస్థాన్ తన తొలి టెస్ట్ సిరీస్ గెలుపును నమోదు చేసింది. నాలుగో రోజు ఉదయం 90 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్, నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఆమర్ జమాల్ (34లి) మెరుపు ఇన్నింగ్స్, ఓపెనర్ అజాన్ అవైస్ (32లి) అజేయ బ్యాటింగ్‌తో కేవలం 13



ఓవర్లలోనే (90/2) లక్ష్యాన్ని ఛేదించింది. కొత్త ముఖాలతో బరిలోకి దిగిన పాకిస్థాన్ క్రికెట్ జట్టు ఎట్టకేలకు రెండేళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ టెస్ట్ సిరీస్ విజయాన్ని అందుకుంది. రావల్పిండి వేదికగా శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో 8 వికెట్ల తేడాతో గెలుపొందిన పాక్, 1-0తో సిరీస్‌ను సొంతం చేసుకుంది. 2024 అక్టోబర్ తర్వాత పాకిస్థాన్‌కు ఇదే మొదటి సిరీస్ విజయం కాగా, ప్రస్తుత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) సైకిల్‌లో 11 మ్యాచ్‌లలో ఇది మూడో గెలుపు కావడం గమనార్హం. నాలుగో రోజు ఉదయం 90 పరుగుల లక్ష్యాన్ని పాక్ కేవలం 13 ఓవర్లలోనే ఛేదించగా, ఆమర్ జమాల్ (22 బంతుల్లో 34లి, 5 ఫోర్లు, 1 సిక్స్), అజాన్ అవైస్ (32లి) అజేయంగా నిలిచారు.

ఉద్యోగం రాగానే క్రెడిట్ కార్డు తీసుకున్నారా? ఆదమరిస్తే అంతే సంగతులు.. ఈ 5 జాగ్రత్తలు తీసుకోండి!

ఈ రోజుల్లో చాలా మంది క్రెడిట్ కార్డుల్ని వాడుతున్నారు. చాలీచాలని జీతంతో ఇబ్బంది పడేవారు ఈఎంఐలు చెల్లించడానికి ఎక్కువగా క్రెడిట్ కార్డుల్ని వాడుతుంటారు. అయితే కొందరు కాస్త సంపాదన వస్తుండగానే క్రెడిట్ కార్డుల్ని తీసుకుంటుంటారు. కానీ ఇక్కడ నిర్లక్ష్యంగా మాత్రం అసలే ఉండొద్దు. కొన్ని జాగ్రత్తల్ని కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. మరి ఇప్పుడు క్రెడిట్ కార్డుల విషయంలో ఏయే జాగ్రత్తలు తీసుకోవాలో చూద్దాం. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం నేపథ్యంలో ఎంత సంపాదించినా ఎటూ చాలట్లేదు. దీంతో చాలా మంది ఇతరుల దగ్గర అప్పులు చేస్తుంటారు. కొందరు స్నేహితుల దగ్గర, కొందరు బంధువుల దగ్గర లేదా కొందరు బ్యాంకుల్లో అప్పులు తీసుకుంటుంటారు. అయితే ఇక్కడ ఇంకొందరు క్రెడిట్ కార్డుల్ని వాడుతుంటారు. క్రెడిట్ కార్డుల ద్వారా ఖర్చు చేస్తే అవసరం అప్పటికప్పుడు తీరుతుంది. తిరిగి చెల్లించడానికి కాస్త గడువు లభిస్తుంది. దీంతో చాలా మంది క్రెడిట్ కార్డుల్ని కూడా తీసుకుంటున్నారు. కొందరు ఒకటికి మించి



కార్డుల్ని కూడా వినియోగిస్తుంటారు. అయితే ఇక్కడ ఓపిక, ఆర్థిక క్రమశిక్షణ కచ్చితంగా ఉండాలి. కొందరు ఉద్యోగం వచ్చిన కొత్తలో వెంటనే క్రెడిట్ కార్డును తీసుకుంటుంటారు. ఆన్‌లైన్ షాపింగ్ నుంచి మొదలుకొని ప్రయాణాలు, ఫుడ్ ఆర్డర్స్, వినోదం ఇలా ఎన్నో అవసరాలకు కార్డును ఉపయోగిస్తుంటారు.ఇక్కడ కొనుగోలు చేసిన వెంటనే బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బు తగ్గకపోవడం, తర్వాత చెల్లించే వెసులుబాటు ఉండటం వల్ల ఖర్చు చేస్తున్నామన్న ఆలోచన కూడా పెద్దగా ఉండదు. నెలాఖరుకు బిల్లు చూస్తే మాత్రం ఆదాయం కంటే ఖర్చులే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇంకా ఇక్కడ సకాలంలో చెల్లింపులు చేయకుంటే వడ్డీ, ఇతర రుసుముల భారం పెరుగుతుంది. అందుకే క్రెడిట్ కార్డు తీసుకున్న మొదటి నుంచే సరైన ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డు తీసుకున్న యువత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చూద్దాం. ముందుగా క్రెడిట్ కార్డు పరిమితి . లిమిట్ ఉంది కదా అని ఎంత పడితే అంత ఖర్చు చేయొచ్చు. ఇది ఆదాయం కాదు. అప్పు అని గుర్తుంచుకోవాలి. ఏదైనా కొనే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలి. అన్ని ఖర్చుల్ని పరిగణనలోకి తీసుకొని ఇది లెక్కవేసుకోవాలి. చాలా వరకు లిమిట్‌లో 30 శాతం మించి ఖర్చు చేయకపోవడమే మంచిది.

రెండోది మినిమం డ్యూ. చాలా మంది బిల్లు మొత్తం కాకుండా మినిమం డ్యూ చెల్లిస్తుంటారు. ఇది కడితే పూర్తి బాకీ తీరినట్లు కాదు. మిగతా మొత్తంపై వడ్డీ భారీగా పడుతుంది. అందుకే పూర్తి మొత్తం కట్టడం మంచిది. ఆటోపే ఏర్పాటు చేసుకోవడం లేదా రిమైండర్స్ సెట్ చేసుకోవడం వల్ల ఇక్కడ నిర్లక్ష్యం తగ్గించుకోవచ్చు.




బంగారం, వెండి ధరల భారీ పతనం..

బంగారం, వెండి ధరలు భారీగా పతన మయ్యాయి. వరుసగా మూడో రోజు కూడా భారీగా తగ్గాయి. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో విలువైన లోహాల ధరలు పడిపోతున్నాయి. ఈ రోజు (శుక్రవారం) దేశీయ మార్కెట్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా రూ.5120 తగ్గగా.. 22 క్యారెట్ల బంగారంపై రూ.4700 మేర ధర తగ్గింది. మరోవైపు వెండి ధర కూడా భారీగా పడిపోయింది. కిలో వెండిపై ఏకంగా రూ.5,000 తగ్గింది. దీంతో కొనుగోలుదారులకు భారీ ఊరట లభించినట్లయింది .గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శుక్రవారం ఉదయం పది గంటల సమయంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.5120 తగ్గి రూ.1,2 5,570కు చేరింది అలాగే ఆభరణాల తయారీకి ఉపయోగించే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర



రూ.4700 తగ్గి రూ.1,15,100 వద్దకు దిగివచ్చింది. బంగారంతో పాటు వెండి ధర కూడా భారీగా తగ్గింది. కిలో వెండిపై రూ.5,000 తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.1.75 లక్షలకు చేరింది.

నాగ చైతన్య టైమ్ ట్రావెల్ లవ్ స్టోరీ?.. డైరెక్టర్ ఎవరంటే?



'వృషకర్మ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్న నాగచైతన్య.. తన నెక్స్ట్ సినిమా జోనర్ ఏంటనేది వెల్లడించారు. ఈసారి ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇది చైతూ కెరీర్ లో ల్యాండ్ మార్క్ 25వ సినిమా కానుంది. యంగ్ డైరెక్టర్ క్లాక్స్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుందని సమాచారం. అల్లు అరవింద్ నిర్మించనున్న ఈ చిత్రంలో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా నటించనుంది. నవంబర్ 23న చైతూ పుట్టినరోజున ఈ సినిమాకి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది.అక్కినేని నాగ చైతన్య ప్రస్తుతం 'వృషకర్మ' మూవీ ప్రమోషన్స్ లో బిజీగా ఉన్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమా.. డిసెంబర్ 4న పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కానుంది. ఈ మూవీపై అందరిలోనూ మంచి అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై హైప్ క్రియేట్ చేసింది. దీంతో చైతూ టాప్ లీగ్ లో చేరిపోయే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే దీని తర్వాత చైతన్య ఎలాంటి సినిమా చేయబోతున్నారనేది చర్చనీయాంశంగా మారింది.నాగ చైతన్య 24వ సినిమాగా 'వృషకర్మ' తెరకెక్కుతోంది. ఆయన కెరీర్ లో ల్యాండ్ మార్క్ 25వ మూవీని ఎవరైనా స్టార్ డైరెక్టర్ తో చేయాలని అక్కినేని అభిమానులు కోరుకుంటున్నారు. కానీ చైతూ మాత్రం ఒక్క సినిమా అనుభవం ఉన్న డైరెక్టర్ క్లాక్స్ దర్శకత్వంలో తన సిల్వర్ జూబ్లీ మూవీ చేయడానికి రెడీ అయ్యారని చాలా రోజులుగా టాక్ వినిపిస్తోంది. ఇదొక టైమ్ ట్రావెల్ మూవీ అనే ప్రచారం జరుగుతోంది. కెరీర్ ప్రారంభం నుంచీ విభిన్నమైన సినిమాలు చేస్తూ వస్తున్న చైతన్య.. ఈసారి ఒక కొత్త జోనర్ తో ప్రేక్షకులను అలరించనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.
'చలో పదవే' సాంగ్ లాంచ్ ఈవెంట్ లో నాగ చైతన్య తన తదుపరి సినిమాపై స్పందించారు. ఈసారి ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ చేయనున్నట్లు తెలిపారు. ఒక ప్రేక్షకుడిగా, యాక్టర్ గా ప్రేమ అనుకుంటున్నట్లు చెప్పారు.

టాలీవుడ్‌లో సూర్య సరికొత్త చరిత్ర..
రజనీకాంత్‌కు కూడా సాధ్యం కాని అరుదైన రికార్డు



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య తెలుగు బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించారు. ఆయన తాజా చిత్రం 'సీన్' 13 రోజుల్లో ఏపీ, తెలంగాణలలో ఏకంగా రూ. 34.30 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. 'రామాయణ' వంటి భారీ చిత్రం పోటీని తట్టుకుని, పరిమిత షోలతోనే ఈ ఘనత సాధించడం విశేషం. ఈ ఏడాది విడుదలైన 'కరుప్పు' (రూ. 38.02 కోట్లు), 'విశ్వనాథ్ అండ్ సన్స్' (రూ. 63.96 కోట్లు), తాజాగా 'సీన్' చిత్రాలతో ఒకే క్యాలెండర్ ఏడాదిలో వరుసగా మూడు రూ. 30 కోట్ల+ గ్రాస్ చిత్రాలను అందించిన తొలి పరభాషా హీరోగా సూర్య నిలిచారు. సూపర్ స్టార్ రజనీకాంత్‌కు కూడా సాధ్యం కాని ఈ రికార్డుతో 2026లో సూర్య తెలుగు సినిమాల మొత్తం వసూళ్లు రూ. 136.30 కోట్లకు చేరాయి.కోలీవుడ్ స్టార్ హీరో సూర్యకు తెలుగు రాష్ట్రాల్లో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన విలక్షణమైన నటనతో ఎప్పుడో తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకున్న ఆయన 2026లో బాక్సాఫీస్ వద్ద వరుస విజయాలతో సరికొత్త చరిత్ర సృష్టించారు. తాజాగా సూర్య నటించిన 'సీన్' చిత్రం థియేటర్లలో 13 రోజుల ప్రదర్శన పూర్తి చేసుకుని తెలుగు రాష్ట్రాల్లోనే ఏకంగా రూ. 34.30 కోట్ల భారీ గ్రాస్ వసూళ్లను రాబట్టింది. తద్వారా ఒకే క్యాలెండర్ ఏడాదిలో తెలుగు బాక్సాఫీస్ వద్ద వరుసగా మూడు 'రూ. 30 కోట్ల+' గ్రాస్ చిత్రాలను అందించిన మొట్టమొదటి నాన్-తెలుగు హీరోగా సూర్య అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు.'సీన్' చిత్రంతో సూర్య అందుకున్న ఈ విజయం సాధారణమైనది కాదు.

జనవరి 12 విడుదల' నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్..
'దివికి దివికి' ప్రోమో విడుదల!




విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో సెన్సేషనల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'జనవరి 12 విడుదల'. సంక్రాంతి కానుకగా 2027 జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లను చిత్రబృందం ఘనంగా ప్రారంభించింది. ఇందులో భాగంగా సినిమాలోని తొలి పాట 'దివ్వికి దివ్వికి' సంబంధించిన సాంగ్ ప్రోమోను తాజాగా విడుదల చేసింది. సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి స్వరాలు సమకూరుస్తుండగా, ఈ పాటతో మ్యూజికల్ మ్యాజిక్ ఖాయమని టీమ్ పోస్ట్‌లలో ఆసక్తిని రేకెత్తించింది.వెంకటేష్, కళ్యాణ్ రామ్ కలిసి నటిస్తున్న తొలి చిత్రం కావడంతో 'జనవరి 12 విడుదల'పై ఆరంభం నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరిద్దరి సరసన కీర్తి సురేష్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్, జీ స్టూడియోస్ సౌత్, జీ మ్యూజిక్ సౌత్ వంటి ప్రముఖ సంస్థలు ఉన్నాయి.

'ఆకాశంలో ఒక తార' సినిమాను ఆకాశానికి ఎత్తేసిన ఎస్.ఎస్.రాజమౌళి, ఎన్టీఆర్



దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఆకాశంలో ఒక తార'. శుక్రవారం థియేటర్లలో విడుదలైన ఈ సినిమాపై దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రశంసలు కురిపించారు. అల్లు సినిమాస్‌లో కుటుంబంతో కలిసి ప్రీమియర్ షో చూసిన ఆయన, నటీనటుల అద్భుత ప్రదర్శనలతో సినిమా గొప్ప విజయం సాధించిందని ఎక్స్ వేదికగా కొనియాడారు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ ఈ సినిమాకి తన బెస్ట్ విషెస్ అందజేశారు.దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'ఆకాశంలో ఒక తార'. పవన్ సాధినేని దర్శకత్వం వహించిన ఈ సినిమాని అల్లు అరవింద్ సమర్పించారు. శుక్రవారం (నవంబర్ 20) ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా.. ప్రీమియర్ షోల నుంచే హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ చిత్రంపై దర్శక ధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి ప్రశంసలు కురిపించారు. సినిమా అద్భుతంగా ఉందని చిత్ర బృందాన్ని అభినందించారు. మరోవైపు ఎన్టీఆర్ ఈ సినిమా టీమ్ కి తన బెస్ట్ విషెస్ తెలియజేశారు.రాజమౌళి తన ఫ్యామిలీతో కలిసి గురువారం రాత్రి అల్లు సినిమాస్‌లో 'ఆకాశంలో ఒక తార' ప్రీమియర్ షో చూశారు. సోషల్ మీడియా వేదికగా తన రివ్యూ పంచుకున్నారు. "కల కనడం ఒక వరం. దాన్ని నిజం చేసుకోవడానికి పట్టుదల, దృఢ సంకల్పం అవసరం. చూసూ బృందానికి ఇవి రెండూ ఉన్నాయి. నటీనటులందరి అద్భుతమైన ప్రదర్శనలతో, 'ఆకాశంలో ఒక తార' ఒక గొప్ప విజయాన్ని అందుకుంది" అని రాజమౌళి ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. దీనికి చిత్ర యూనిట్ స్పందిస్తూ జక్కన్నకు థ్యాంక్స్ చెప్పారు. మరోవైపు 'ఆకాశంలో ఒక తార' విడుదల సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. తనకు అత్యంత సన్నిహితులైన పలువురు ఈ సినిమాలో భాగమయ్యారని అన్నారు. కొత్తదనం ఉన్న కథలను ప్రోత్సహించడంలో 'స్వప్న సినిమాస్' ఎప్పుడూ ముందుంటుందని ఎన్టీఆర్ ప్రశంసించారు. మంచి సినిమాలపై అల్లు అరవింద్, గీతా ఆర్ట్స్‌కు ఉన్న నమ్మకం మరోసారి కనిపిస్తోందన్నారు. దుల్కర్ సల్మాన్, సాత్విక వీరవల్లికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సినిమా చాలా ఆసక్తికరంగా ఉందని, కచ్చితంగా మంచి ఆదరణ సొంతం చేసుకుంటుందని తనకు నమ్మకం
ఉందని తారక్ పేర్కొన్నారు.

ధనుష్ 'ఓం' రివ్యూ.. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో వచ్చిన సినిమా ఎలా ఉందంటే!



'అమరన్' విజయం తర్వాత దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి తెరకెక్కించిన తాజా చిత్రం 'ఓం' (ఓ.వీ). ధనుష్, మమ్ముట్టి, సాయి పల్లవి, శ్రీలీల, శివాజీరాజా వంటి భారీ తారాగణంతో ధనుష్ స్వయంగా నిర్మించిన ఈ సినిమా, సాయి అభ్యంకర్ సంగీతంతో నేడు థియేటర్లలో విడుదలైంది. 2015లో తిరుపతి అటవీ ప్రాంతంలో జరిగిన వాస్తవ సంఘటనల స్ఫూర్తితో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతవరకు మెప్పించిందో చూద్దాం.కథ2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం, ఆంధ్ర -- తమిళనాడు సరిహద్దు ప్రాంతాల్లో విస్తరించిన ఎర్రచందనం స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను అరికట్టడం ఈ సినిమా ప్రధాన కథాంశం. అయితే ఈ కీలక బాధ్యతను స్పెషల్ టాస్క్‌ఫోర్స్ అధికారి నిత్యారెడ్డి (సాయి పల్లవి) స్వీకరిస్తుంది. స్మగ్లింగ్ సిండికేట్‌కు మూలమైన అబ్దుల్ హమీద్ (నసీరుద్దీన్ షా)ను చేరుకోవడానికి, అతని సన్నిహితుడైన బర్మా కార్తికేయన్ అలియాస్ సియా (మమ్ముట్టి) గ్యాంగ్‌లోకి ఓ రహస్య ఏజెంట్‌ను చొప్పించాలని నిర్ణయిస్తుంది.ఈ ఆపరేషన్ కోసం పళని (ధనుష్)ను ఎంపిక చేస్తారు. ఫొటోగ్రాఫర్ తిరుకుమారన్‌గా మారి సియా గ్యాంగ్‌లోకి అడుగుపెట్టిన పళని, మెల్లమెల్లగా సియా విశ్వాసాన్ని సంపాదిస్తాడు. అయితే, ఈ సీక్రెట్ మిషన్ ముందుకు సాగుతున్న కొద్దీ పళని వ్యక్తిగత జీవితంలో అనేక చిక్కులు ఎదురవుతాయి. భార్య (శ్రీలీల) విడాకులకు సిద్ధపడటానికి గల కారణమేమిటి? సియా వెనుక ఉన్న అసలు నెట్‌వర్క్ ఎలాంటిది? తిరు అండర్‌కవర్ పోలీసు అని తెలిసిన తర్వాత సియా ఎలా స్పందించాడు? స్మగ్లింగ్ గ్యాంగ్ వల్ల నిత్యారెడ్డి కుటుంబానికి జరిగిన అన్యాయం ఏమిటి? మిషన్ విజయవంతం కోసం నిత్యారెడ్డి చేసిన త్యాగం, తిరు ఎదుర్కొన్న నష్టాల నేపథ్యంలో చివరికి ఆపరేషన్ ఎలా ముగిసింది అనేది మిగతా కథ.విశ్లేషణవాస్తవ ఘటనకు భావోద్వేగాలను జోడించి, స్మగ్లింగ్ మాఫియా, పోలీస్ ఆపరేషన్, వ్యక్తిగత సంఘర్షణలను సమన్వయం చేస్తూ దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి ఈ చిత్రాన్ని మలిచారు. అయితే, కథనంలో ఊహించని మలుపులు తక్కువగా ఉండటం, స్క్రీన్‌ప్లే రొటీన్‌గా సాగడం వల్ల సినిమా కొంతవరకు సాగదీతగా అనిపిస్తుంది. ఫస్టాఫ్ నెమ్మదిగా మొదలవుతుంది. పాత్రల పరిచయాలు, ఎర్రచందనం స్మగ్లింగ్ వ్యవస్థ పనితీరును వివరంగా చూపించడానికి ఎక్కువ సమయం కేటాయించడంతో కథనం నత్తనడకన సాగిన భావన కలుగుతుంది. ముఖ్యంగా ధనుష్, మమ్ముట్టి మధ్య సంబంధాన్ని బలంగా నెలకొల్పడానికి తీసుకున్న సమయం కొంచెం ఎక్కువైందనిపిస్తుంది. అయితే, ఇంటర్వెల్ సీన్ మాత్రం సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచుతుంది. సెకండాఫ్‌లోనైనా ఆసక్తికరమైన ట్విస్టులు ఉంటాయని భావిస్తే, అక్కడ కూడా పెద్దగా ఆశ్చర్యపరిచే అంశాలు కనిపించవు. కథ, కథనాలు ముందుగానే ఊహించే విధంగా సాగుతాయి. పాత్రల మధ్య బంధాలు, ఎమోషనల్ సన్నివేశాలు సహజంగా కాకుండా కొంత కృత్రిమంగా, బలవంతంగా ఇరికించినట్లు అనిపిస్తాయి. పోలీసులకు, స్మగ్లర్లకు మధ్య సాగే ఘర్షణ కూడా ఆశించిన స్థాయిలో ఉత్కంఠను రేకెత్తించదు. వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందినప్పటికీ, కథనంలో ఏకపక్ష ధోరణి ఎక్కువగా కనిపిస్తుందనే అభిప్రాయం కలుగుతుంది.నటీనటుల ప్రతిభఎలాంటి పాత్రలోనైనా ఇట్టే ఒదిగిపోయే ధనుష్, అండర్‌కవర్ అధికారి తిరు పాత్రకు పూర్తి న్యాయం చేశారు. యాక్షన్ సన్నివేశాలతో పాటు భావోద్వేగ ఘట్టాల్లోనూ తన అనుభవాన్ని చూపించారు. సాయి పల్లవి నిత్యారెడ్డి పాత్రలో పవర్‌ఫుల్ పోలీస్ అధికారిగా ఆకట్టుకున్నారు. యాక్షన్
సీన్లలోనూ ధీటుగా నటించి మెప్పించారు.

సంస్కారం వయసుతో పాటు పెరగాలి..
సీనియర్ జర్నలిస్ట్ వ్యాఖ్యలపై విశ్వక్ సేన్ ఫైర్! ?




తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఈ ఎన్ఈ రిపీట్' సినిమా గురువారం విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో చిత్రంపై సీనియర్ జర్నలిస్ట్ వీఎస్ఎన్ మూర్తి చేసిన పరోక్ష వ్యాఖ్యలు సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపాయి. 'ఆకాశంలో ఒక తార' సినిమాను ప్రశంసిస్తూ.. "కుర్రాళ్ల సినిమా అంటే ఇది.. పిచ్చి గెంతులు, బూతు జోకులు కాదు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు 'ఈఎన్ఈ రిపీట్'ను ఉద్దేశించేనంటూ చర్చ మొదలైంది. అయితే ఈ విమర్శలపై హీరో విశ్వక్ సేన్ ఘాటుగా స్పందించారు. మరొక సినిమాను పొగుడుతూ, తమ చిత్రాన్ని పరోక్షంగా తక్కువ చేసి చూపేలా మాట్లాడిన తీరును ఆయన తప్పుబట్టారు.'కుర్రాళ్ల గురించి, వాళ్ల టేస్ట్ గురించి, టెస్టోస్టిరాన్ గురించి అంచనాలు వేసేంత అప్‌డేటెడ్‌గా మీరు ఉన్నారా? అన్నది నా రివ్యూ. ఒక సినిమాను మెచ్చుకోండి.. అంతేగానీ మరో సినిమాను తక్కువ చేసి మాట్లాడకండి. సంస్కారం, మంచితనం అనేవి వయసుతో పాటు పెరగాలి కానీ, తరగకూడదు' అంటూ విశ్వక్ సేన్ ఇచ్చారు.

వివాహబంధంలోకి అడుగుపెట్టనున్న టాలీవుడ్ నటుడు శివ కందుకూరి.!



ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి తనయుడు, టాలీవుడ్ యువ నటుడు శివ కందుకూరి త్వరలో వివాహబంధంలోకి అడుగుపెట్టబోతున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఆర్కిటెక్ట్ శిశిర సింహతో ఆయన వివాహం ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనుంది. తన కాబోయే జీవిత భాగస్వామి శిశిర సింహతో కలిసి దిగిన ఫొటోలను శివ కందుకూరి సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. జీవితంలో మొదలైన ఈ కొత్త, అందమైన ప్రయాణం జీవితాంతం కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో, సన్నిహితుల మధ్య వీరి నిశ్చితార్థ వేడుక జరిగినట్లు సమాచారం. డిసెంబర్‌లో పెళ్లి జరగనుండటంతో కందుకూరి కుటుంబంలో పెళ్లి సందడి మొదలైంది. ఈ జంట తమ కొత్త జీవితాన్ని ప్రారంభించబోతున్న సందర్భంగా సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.2020లో వచ్చిన చూసి చూడంగానే సినిమాతో పరిచయమయ్యారు.

తల్లిదండ్రులైన సమంత రాజ్ నిడిమోరు.. కొడుకుకు 'దేవ్ నిడిమోరు' అని నామకరణం!



'దేవ్ నిడిమోరు' అని పేరు పెట్టినట్లు తెలుస్తోంది. ఇంటికి కొత్త సభ్యుడి రాకతో ఇరు కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సంతోషకర విషయాన్ని పంచుకుంటూ సమంత సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ ఫోటోను పోస్ట్ చేసింది. తమ ముద్దుల కొడుకు చిట్టి వేళ్లను పట్టుకుని ఉన్న ఆ చిత్రం నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది.
ఇక తల్లిదండ్రులుగా కొత్త బాధ్యతల్లోకి అడుగుపెట్టిన సమంత, రాజ్ నిడిమోరులకు సినీ పరిశ్రమలోని సహచరులు, స్నేహితులు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. చిన్నారి దేవ్ నిడిమోరుకు ఆయురారోగ్యాలు, సకల సంతోషాలు కలగాలంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

టాలీవుడ్ నటి సమంత రూత్ ప్రభు, రాజ్ నిడిమోరు తల్లిదండ్రులయ్యారు. ఈ జంటకు పండంటి మగబిడ్డ జన్మించగా, తమ చిన్నారికి

సీపీఆర్ తో ఆపద సమయంలో ప్రాణాలు కాపాడాలి



– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, 2026 నవంబర్ 18, ప్రజాబలం ప్రతినిధి: గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో స్పందించి విలువైన ప్రాణాలను కాపాడేందుకు కార్డియోపల్మోనరీ రిసిసిటేషన్ (సీపీఆర్)పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులు వాసు, సాహితి, అశ్విత్, హర్షవర్ధన్, సందీప్ తమ అధ్యాపకులు అరుణ, రాజులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న మెగా సీపీఆర్ అవగాహన, శిక్షణ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, వైద్య కళాశాలలకు చెందిన వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్డియో పల్మోనరీ రిసిసిటేషన్ (సీపీఆర్)పై విద్యా ర్థులకు అవగాహన కల్పించడం, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ప్రాణరక్షణ నైపుణ్యాలను నేర్పించడం, గుండె సంబంధిత అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు తక్షణమే స్పందించాల్సిన ఆవశ్యకతను తెలియజేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులు వాసు, సాహితి, అశ్విత్, హర్షవర్ధన్, సందీప్, అధ్యాపకులు అరుణ , రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలలే-రేపటి పౌరులు ఆనందకరమైన బాల్యంతోనే రేపటి ఉత్తమ సమాజ నిర్మాణం జరుగుతుంది

● కృష్ణవేణి, రీజనల్ జాయింట్ డైరెక్టర్ వరంగల్



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 20ములుగు: జిల్లా కేంద్రంలోనీ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం–సమావేశపు హాల్లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమం మరియు ప్రపంచ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్నీ జిల్లా సంక్షేమ అధికారిని ఇ.పి.ప్రేమలత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రీజనల్ జాయింట్ డైరెక్టర్, వరంగల్ కృష్ణవేణి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని నేటి బాల్యానికి ఆనందకరమైనటువంటి బాల్యాన్ని అందించినట్లయితే రేపటి ఉత్తమ సమాజాన్ని నిర్మించిన



వాళ్లమవుతామని సూచించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలలకు బాలల హక్కుల ఒడంబడిక ఆధారంగా అనేక హక్కులు సంక్రమించడం జరిగింది, ఆ హక్కులను సంరక్షించే బాధ్యత ప్రభుత్వం, తల్లిదండ్రుల పైన ఉందని ఆ హక్కుల ఉల్లంఘన జరిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, హక్కుల సంరక్షణ అందరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుండి హాజరైన బాలలను వివిధ బాలల సంరక్షణ చట్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలు బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉంటే సరిపోదని వారికి సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 181 ఉ 100 మొదలైన నంబర్లకు తెలియ జేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ గోపాలరావు మాట్లాడుతూ బాలలు వాళ్ళ హక్కుల సంరక్షణలో భాగంగానే పౌష్టికాహారం తీసుకునే హక్కు, మంచి వాతావరణంలో పెరిగే హక్కు కలిగి ఉన్నారని, పౌష్టికరమైనటువంటి ఆహారంతో మంచి వాతావరణంలో సంరక్షించబడినట్లైతే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని సూచించారు. బాల్యంలో చదువు ఎంత ముఖ్యమో దానితోపాటు పౌష్టికాహారం కూడా అంతే అవసరమని తెలుపుతూ, బాలలందరూ పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కే.వసుధ, చైర్పర్సన్ –బాలల సంక్షేమ సమితి ములుగు మాట్లాడుతూ నేటి పరిస్థితులలో బాలలకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, యుక్త వయసులో వారిలో వచ్చే మార్పులని ఎప్పటికప్పుడు గమనిస్తూ మంచివైపు నడుచుకోవాలని చెడుదారుల వైపు వెళ్ళకూడదు అని సూచించారు .తెలిసి తెలియని వయసులో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునీ మంచి జీవితాన్ని కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా సంక్షేమ అధికారిని ఇ.పీ. ప్రేమలత మాట్లాడుతూ బాల్యంలో ఉన్నతమైన లక్ష్యాలని ఏర్పరచుకొని, క్రమశిక్షణతో వాటిని సాధించిన వారూ, మంచి నడవడిక కలిగిన వారు సమాజంలో ఉత్తమ పౌరులుగా గుర్తించబడతారని అన్నారు. భారత ప్రభుత్వం 1992లో అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక పైన సంతకం చేసి బాలల హక్కులని సంరక్షించే బాధ్యతను తీసుకోవడం జరిగిందని, ఐక్యరాజ్యసమితి నవంబర్ 20నీ అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవంగా గుర్తించడమైనది అందుకని ఈ రోజుని అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం గా జరుపుకుంటామని, బాలల హక్కులకు ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేస్తూ ప్రతి ప్రభుత్వం బాలల హక్కులని సంరక్షించే బాధ్యతని తీసుకోవడం జరిగిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన బాల బాలికలు నృత్యాలతో, పాటలతో అలరించారు. అనంతరం బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా మాట్లాడే బొమ్మ ద్వారా జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్ బాలలకు సురక్షిత స్పర్శ, అసురక్షిత స్పర్శ పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎడ్యుకేషనల్ అధికారి– సిద్ధార్థ రెడ్డి, జిల్లా రూరల్ డెవలప్మెంట్ అధికారి, జువెనైల్ జస్టిస్ బోర్డ్ సభ్యులు– సుభాష్, డిసిఆర్బి– డిఎస్పి కిషోర్ కుమార్, కాల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ –రజిత, బాల బాలికల ప్రతినిధులు కృష్ణ ప్రసాద్, హర్షిత, జిల్లాలోని నలుగురు సిడిపిఓలు, సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది కోనేరు సంస్థ సిబ్బంది మరియు వివిధ పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జియాగూడ ఇమామ్ పురలో ఆరెకటిక స్మశానవాటికలో బోర్ వెల



హైదరాబాద్: ఇమామ్ పురలో ఆరెకటిక హిందూ స్మశాన వాటికకు నీటి సమస్య తీరింది శుక్రవారం బోర్ మోటార్ బిగించి నీటి కొరత తీర్చారు ఈ కార్యక్రమంలో స్మశాన వాటిక చైర్మన్ పంతులు సురేష్ కుమార్, సమాజ సేవకులు పురుషోత్తం గ్రేటర్ హైదరాబాద్ ఆరెకటిక సంఘం ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు ఉల్కుందాకర్, పంతులు రాకేష్, ఏ ప్రభు, జి భగవాన్ దాస్, పి రాకేష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

ప్రోటోకాల్ పాటించని కొల్చారం మండల బి ఆర్ఎస్ నాయకులు





● మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధ మల్లేష్ గౌడ్

కొల్చారం మండలం 20 నవంబర్ (ప్రజాబలం): ప్రతినిధి : బీఆర్ఎస్ నాయకుల తీరుపై బీజేపీ తీవ్ర ఖండనఈరోజు మెదక్ జిల్లా నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వా ల్దాస్ రాధామల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వల్దాస్ రాధామల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. తుక్కాపూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించే విషయంలో కనీస ప్రభుత్వ ప్రోటోకాల్ పాటించకుండా, గ్రామానికి సంబంధించిన ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులకు తగిన గుర్తింపు ఇవ్వకుండా గ్రామ బీఆర్ఎస్ నాయకులే స్వయంగా ప్రారంభించడం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధమని అన్నారు. ఈ వ్యవహారాన్ని భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం నిరంతరం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తూ గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. తుక్కాపూర్ గ్రామంలో కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామ పంచాయతీ భవనంతో పాటు సీసీ రోడ్లు, మహిళా సమాఖ్య భవనం, డ్రైనేజీ వ్యవస్థ తదితర అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు.
కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుంటే, ఆ అభివృద్ధికి సహకరించిన కేంద్ర ప్రభుత్వాన్ని గుర్తించకుండా, రాజకీయ స్వార్థంతో వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ఏ ఒక్క పార్టీకి లేదా వ్యక్తికి సంబంధించినవి కావని, అవి ప్రజల సొమ్ముతో ప్రజల కోసమే చేపట్టే కార్యక్రమాలని గుర్తుంచుకోవాలని సూచించారు.ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ అనేది వ్యక్తిగత ఇష్టాయిష్టాలకు సంబంధించిన అంశం కాదని, అది రాజ్యాంగబద్ధమైన మరియు పరిపాలనా పరమైన విధానమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో సంబంధిత ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించాల్సిన బాధ్యత అధికారులపై కూడా ఉందని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ఏ నిధులతో ఏ పనులు జరుగుతున్నాయో పారదర్శకంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనులను రాజకీయ ప్రచారానికి వేదికగా మార్చకుండా, ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా నిర్వహించాలని హితవు పలికారు.
తుక్కాపూర్ గ్రామంలో జరిగిన ఈ ప్రోటోకాల్ ఉల్లంఘనపై సంబంధిత అధికారులు స్పందించి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా శాఖ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ వల్దాస్ రాధామల్లేష్ గౌడ్ , కొల్చారం మండల అధ్యక్షుడు హరీష్ మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు


ఎవరి ఇళ్లలో భోజనం చేయకూడదంటే

● మన పూర్వీకులు చెప్పిన విధానం



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 20 (ప్రజాబలం):సంగారెడ్డి జిల్లా (వడ్డీ వ్యాపారి ఇల్లు) : పేదరికాన్ని ఆసరాగా తీసుకొని అధిక వడ్డీలు వసూలు చేస్తూ, ఎదుటి వారిని పీడించి ధనం ఆర్జించేవారి ఇంట్లో అన్నం తినటం మంచిది కాదు, దీనివల్ల మన మనసులో చెడు ఆలోచనలు కలుగుతాయి.(కోపిష్టి ఇల్లు)ఎప్పుడూ కోపంతో ఉండేవారి ఇంట్లో వృథారేక శక్తి ఉంటుంది. కోపంతో వండిన,వడ్డించిన ఆహారం తినటం వల్ల,మనలోప్రశాంతత నశిస్తుంది(అవినీతిపరుల ఇల్లు)ఇతరులను మోసగించి లేదా అధర్మ మార్గంలో సంపాదించిన సొమ్ముతో వండి, వడ్డించే అన్నం తామసిక ఆహారం అలాంటి, ఆహారం తిన్నవారికి కూడా ఆపాపంలో భాగం అవుతారని శాస్త్రం చెబుతోంది, ఇటువంటి వారి ఇళ్లలో భోజనం చేయకూడదు,(తీవ్ర అనారోగ్యంతో బాధ పడేవారి ఇల్లు)దీర్ఘకాలిక జబ్బులు, అంటు వ్యాధులతో బాధపడేవారి ఇళ్లలో భోజనం చేయటం వల్ల, ఆ ప్రభావం తినేవారిపై ఉండే అవకాశం ఉంది. అందువల్ల వీరి ఇళ్లలో భోజనం కూడదు(పిసినారి ఇల్లు)కొందరు సంపద ఉన్నా, ఇతరులకు పెట్టేందుకు ఇష్టపడరు మొహమాటంతో, ఆహ్వానించినప్పటికీ, లోపల బాధపడతారు అయిష్టంతో కూడిన ఆ ఆహారం తినడం మంచిది కాదు,అందువల్ల ఈ ఐదు ఇళ్లలో భోజనం చేయకూడదు. అహం కార స్వభావంగలదుర్యోధనుడు, ఏర్పాటు చేసిన విందు కాదని, వినయ స్వభావం కలిగిన విదురుని ఇంట భోజనం చేశాడు కృష్ణభగవానుడు.....

ప్రారంభమైన ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవానికి హాజరైన ఉప సర్పంచ్ గుజ్జర్లపూడి చింటు



ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 20: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ బీమా పథకం మంగాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మంగాపురం గ్రామ ఉప సర్పంచ్ గుజ్జర్లపూడి చింటు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ?ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ను ప్రవేశపెడుతోందన్నారు . ఈ పథకానికి తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు గల కుటుంబ పెద్ద అర్హుడన్నారు .?ఎలాంటి ప్రీమియం చెల్లించకుండ అర్హులైన కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ కుటుంబ జీవిత బీమా లో పేరు నమోదు చేసుకొవాలన్నారు.ఈ కార్యక్రమంలో, గ్రామ ఉప సర్పంచ్ గుజ్జర్లపూడి చింటు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సెక్రటరీ పరుశురాం పాల్గొన్నారు

ఇంట్లోనే 100% స్వచ్ఛమైన పసుపు పొడి తయారీ, ఏడాది పాటు తాజాగా నిల్వ ఉంచే చిట్కాలు!

భారతీయ వంటకాల్లో పసుపుకు ప్రత్యేక స్థానం ఉంది. కూరలకు మంచి రంగు, రుచిని ఇవ్వడమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎన్నో విధాలుగా మేలు చేస్తుందని అధ్యయనం పేర్కొంది. పసుపులో ఉండే కర్కుమిన్ అనే సహజ పదార్థానికి యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీర కణాలను.. ఫ్రీ ర్యాడికల్స్‌ను రక్షిస్తాయి. శరీరంలో ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది. అంతేకాదు.. సంప్రదాయంగా పసుపును గాయాల సంరక్షణ, చర్మ సంరక్షణలోనూ ఉపయోగిస్తుంటారు.అందుకే పసుపును కేవలం వంటింటి దినుసుగానే కాకుండా ఆరోగ్యానికి ఉపయోగపడే పదార్థంగా కూడా చూస్తారు. అయితే మార్కెట్‌లో దొరికే పసుపు పొడి నాణ్యతపై కొన్నిసార్లు సందేహాలు ఉంటాయి. కొన్ని సందర్భాల్లో రంగులు, ఇతర పదార్థాలు కలిసే అవకాశం కూడా ఉంది. అందుకే వీలైనంత వరకు నాణ్యమైన పసుపు కొమ్ములతో ఇంట్లోనే పొడి తయారు చేసుకోవడం మంచిది. మరి స్వచ్ఛమైన పసుపు పొడిని ఎలా తయారు చేసుకోవాలి, ఎక్కువ రోజులు నాణ్యత తగ్గకుండా ఎలా నిల్వ చేసుకోవాలి వంటి విషయాలను తెలుసుకుందాం.
కొన్న పసుపు కొమ్ములపై మట్టి, ధూళి ఎక్కువగా ఉంటాయి. కాబట్టి వాటిని వెడల్పాటి గిన్నెలో నీరు పోసి బాగా కడగాలి.



కొమ్ములపై ఉన్న మట్టి పూర్తిగా పోయే వరకు రెండు మూడు సార్లు స్వచ్ఛమైన నీటితో శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత ఒక శుభ్రమైన కాటన్ వస్త్రంపై వాటిని పరిచి, కొద్దిసేపు నీరంతా ఇంకిపోయేలా ఆరబెట్టాలి. కొమ్ములపై తడి లేకుండా చూసుకోవడం తర్వాతి స్టేజ్‌కు చాలా ముఖ్యం.?పచ్చి పసుపు కొమ్ములను నేరుగా ఎండబెట్టడం కంటే, ఉడికించడం వల్ల అనేక లాభాలున్నాయి. ఒక గిన్నెలో తగినన్ని నీళ్లు పోసి, అందులో శుభ్రం చేసిన పసుపు కొమ్ములు వేసి మీడియం మంటపై ఉడికించాలి. కొమ్ములు మెత్తబడే వరకు సుమారు 30 నుంచి 45 నిమిషాలు ఉడికించాలి. ఇలా ఉడికిస్తే పసుపులో ఉండే ఘాటైన వాసన తగ్గి, మంచి రంగు వస్తుంది, త్వరగా ఎండడానికి సహాయపడుతుంది. ఉడికిన తర్వాత నీటిని వంపేసి, కొమ్ములను చల్లారనివ్వాలి.ఉడికించి చల్లారిన పసుపు కొమ్ములు కొద్దిగా మెత్తగా ఉంటాయి. వాటిని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇలా ముక్కలుగా కోస్తే.. ఎండలో త్వరగా ఎండిపోతాయి. ఇప్పుడు ఒక వెడల్పాటి పల్చటి క్లాత్ కానీ.. పెద్ద ప్లేట్ కానీ తీసుకుని, ఈ ముక్కలను ఎండలో పలుచగా ఆరబెట్టాలి. ఎండ తీవ్రతను బట్టి ఇవి పూర్తిగా ఎండడానికి 3 నుంచి 5 రోజులు పడుతుంది. ముక్కలను గట్టిగా పట్టుకుని విరిస్తే విరిగిపోయేలా మారే వరకు బాగా ఎండబెట్టాలి.బాగా ఎండిన పసుపు ముక్కలను మిక్సీ జార్‌లో వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. మిక్సీ పడుతున్నప్పుడు మధ్యమధ్యలో ఆపుతూ తిప్పాలి, లేదంటే మిక్సీ వేడెక్కి పసుపులోని మంచి ఔషధ గుణాలు ఆవిరైపోతాయి. గ్రైండ్ చేసిన తర్వాత పసుపు పొడిని ఒక సన్నని జల్లెడ ఉపయోగించి జల్లించాలి. జల్లెడ పట్టిన తర్వాత మిగిలిన గరుకు భాగాలను మళ్లీ మిక్సీలో వేసి మెత్తగా పౌడర్ చేసుకోవాలి. ఇలా చేస్తే నాణ్యమైన, మృదువైన పసుపు పొడి సిద్ధమవుతుంది.

జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలలో ఖమ్మం జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటాలి

- గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఫిరంగి
- ఆశ్రమ పాఠశాలల, వసతి గృహాల విద్యార్థులకు క్రీడా పోటీలు ప్రారంభం



ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 20:సింగరేణి మండల కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాల విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. డివిజన్ కన్వీనర్ బి.ధర్మ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఫిరంగి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఫిరంగి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధితో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ,పట్టుదల, సమ యపాలన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు.గత సంవత్సరంలో ఖమ్మం జిల్లా నుంచి పలువురు విద్యార్థులు జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎంపికై ప్రతిభ చాటడం అభినందనీయమని తెలిపారు.అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా విద్యార్థులు మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

వైరా గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి జి.రమేష్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక,మానసిక వృద్ధత్వానికి దోహదపడతాయని అన్నారు.ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను వెలికితీసి ఉత్తమ క్రీడాకారుడిగా ఎదగాలని పిలుపునిచ్చారు.

అకడమిక్ మానిటరింగ్ సెల్ ఆఫీసర్ ఎల్. రాములు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని,క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం, క్రమశిక్షణ,సహకార భావన అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ఐటిడిఏ భద్రాచలం స్పోర్ట్స్ ఆఫీసర్ బుల్లి. గోపాలరావు మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని సరైన శిక్షణ నిరంతర సాధనతో జాతీయస్థాయిలో కూడా రాణించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఎన్.శంకర్రావు మాట్లాడుతూ రేపు జరగనున్న వివిధ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు.జిల్లా నుంచి రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎక్కువమంది క్రీడాకారులు ఎంపిక అయ్యేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మూలపోచారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు,ఎస్సీఆర్పి బాల,వివిధ పాఠశాలల హెచ్.డబ్ల్యు.ఓ లు, డిప్యూటీ వార్డెన్ లు డిఎస్.నాగేశ్వరరావు,జె. గోపి,బి.నరసింహ, ఫిజికల్ డైరెక్టర్లు బి.నెహ్రూ,బి.సక్రాం, పీఈటీలు జే.రామారావు, డి.వీరన్న, ఏ.సుస్మిత, సతీష్, బి.శ్రీరామ్,జె. జె.సీతారాం, ఉపాధ్యాయులు బి. రాందాస్,ఎస్.రమేష్, జి. శ్రీనివాస్,జి.రవి,ఎం. బాల సింగ్,ఏ.సోమ్లా,ఏ. చంద్రయ్య,బి.సింగ్య,బి. సేన,జి.సక్రు,జి. నాగమణి,బి.సేవ,బి. సక్రాం,కె.రమేష్,కె.జానకి రావు,జి.కిష్ణ ్,బి. సౌభాగ్య,లక్ష్మి,ఎఎన్ఎం బి.అశ్విని,జె. నాగేశ్వరరావు,ఎం. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా కబడ్డీ జట్టుకు యూనివర్సల్ విద్యార్థిని ఎంపిక



ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 20: ఉమ్మడి ఖమ్మం జిల్లా కబడ్డీ జట్టుకు తల్లాడ యూనివర్సల్ విద్యాలయానికి చెందిన పదో తరగతి విద్యార్థిని నంద్యాల భార్గవి ఎంపికైంది. శుక్రవారం మధిర మండలం లోని చెన్నూర్ లో నిర్వహించిన బాలికల అండర్-17 కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన భార్గవిని ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టుకు ఎంపిక చేశారు.
రెండు జిల్లా స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ టి.కె. ప్రసన్నన్, డైరెక్టర్ మరి సోఫియా, పీఈటీ నాగేశ్వరరావు, ఉపాధ్యాయని , ఉపాధ్యాయిలు హర్షం వ్యక్తం చేశారు. భార్గవిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

మల్లవరం పంచాయతీనీ సందర్శించిన జిల్లా అధికారి
బాల్య వివాహాల రద్దుకై ప్రతిజ్ఞ





ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 20: తల్లాడ మండల పరిధిలోని మల్లవరం గ్రామపంచాయతీనీ శుక్రవారం ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి సందర్శించారు.బాల్య వివాహాలు రద్దు కొరకు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. జీవిత బీమా పథకం సంబంధించిన కార్యక్రమాన్ని సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సం దర్భంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఆన్ లైన్ ప్రక్రియ సజావుగా చేయాలని పలు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, ఉప సర్పంచ్ యశోద, ఎంపిడిఓ శ్రీధర్ రాజు , పంచాయితీ కార్యదర్శి సిద్దిక్ మియా, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటూ ఏడుపాయల నుంచి ఎర్రవల్లికి పాదయాత్ర..

- కెసిఆర్ చెంతకు చేరిన ఏడుపాయల అమ్మవారి ప్రసాదం చేరినఅమ్మవారి ప్రసాదం



మెదక్ జిల్లా మంబోజి పల్లి గ్రామ బి ఆర్ఎస్ నాయకులు



మెదక్ జిల్లా నవంబర్ 20 (ప్రజాబలం): ప్రతినిధి : తెలంగాణలో కేసీఆర్ నాయకత్వం మళ్లీ రావాలని ఆకాంక్షిస్తూ ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం నుంచి ఎర్రవల్లి వరకు చేపట్టిన పాదయాత్ర లక్ష్యాన్ని చేరుకుంది. మెదక్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు ఎర్రవల్లిలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును కలిసి ఏడుపాయల అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ చేపట్టిన ఈ పాదయాత్ర రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ప్రసాదాన్ని కేసీఆర్‌కు అందించాలనే సంకల్పంతో మెదక్ నియోజకవర్గ ఉద్యమకారులు పాదయాత్రగా బయలుదేరారు. పలు మండలాల మీదుగా సాగిన యాత్రలో బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని కేసీఆర్ నాయకత్వంపై తమ ఆకాంక్షను చాటుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు సాగిందని, ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మళ్లీ సంక్షేమ పాలన కొనసాగాలని, కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. ఏడుపాయల అమ్మవారికి మొక్కుకొని, ప్రసాదాన్ని తీసుకుని ఎర్రవల్లి వరకు పాదయాత్రగా చేరుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.భక్తి, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, కేసీఆర్ నాయకత్వంపై అభిమానంతో ఏడుపాయల నుంచి ఎర్రవల్లి వరకు పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని కేసీఆర్ పాదయాత్ర బృందాన్ని అభినందించారు.ఈ పాదయాత్ర కల్వకుంట గ్రామ సర్పంచ్ అందె కొండల్ రెడ్డి, శంకరంపేట మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కొనసాగింది. పాదయాత్రలో మెదక్ జిల్లా బిఆర్ఎస్వి నాయకులు గంజి నవీన్, గోపని సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

10వ వార్డులో ఇందిరమ్మ బీమా
మొదటిరోజే 120 మందికి ఆన్‌లైన్ నమోదు



వేములవాడ ప్రజాబలం ప్రతినిధి (నవంబర్ - 20) : తెలంగాణ ప్రభుత్వం పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి వేములవాడ పట్టణంలోని 10వ వార్డులో మొదటి రోజే 120 మంది ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నట్లు కౌన్సిలర్ సిరిగిరి సంగీత శ్రీకాంత్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ పథకం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని, రూ.5 లక్షల బీమా ఆర్థిక భరోసాగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచనల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకంపై అవగాహన కల్పించి, నమోదు ప్రక్రి యను మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు.

అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన

- మేకల మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్, లోడిగ వెంకన్న యాదవ్, దుబాకుల శ్రీనివాస్ యాదవ్



ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 20:ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం జరుగుతుందని, రాజకీయాలు, వర్గాలకతీతంగా యాదవులంతా ఐక్యంగా పాల్గొనాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లోడిగ వెంకన్న యాదవ్, ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు దుబాకుల శ్రీనివాస్, ఉద్యోగ సంఘాల రాష్ట్ర కార్యదర్శి చంద్రకాని రమణ యాదవ్, జిల్లా ఓబీసీ నాయకులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.మంగళవారం నాడు జరిగిన కార్తీక యాదవ వనసమారాధన సన్నాక సమావేశం స్థానిక రామకృష్ణ ఫంక్షన్ హాల్, ఖమ్మం లో ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 100 సంవత్సరాలకు పైగా ఘన చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవుల అభివృద్ధి కొరకు ఐక్యత కొరకు అఖిల భారత యాదవ మహాసభ కృషి చేస్తుందని, ఆ జెండా క్రిందనే ఉత్తర భారతదేశంలో 20 శాతం ఉన్న మన యాదవులు మిగతా కులాల వారిని వర్గాల వారిని కలుపుకొని ఈరోజు జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నదని, మనం కూడా ఆ జెండా క్రిందనే కార్తీక వన యాదవ సమారాధన కార్యక్రమం యాదవులంతా ఐక్యంగా జరుపుకుంటే మనందరకు మంచి గౌరవం లభిస్తుందని, అవసరమైతే ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను సైతం ఆహ్వానించుదామని, మన యాదవ మాజీ ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు ను కూడా ఆహ్వానించ డం జరుగుతుందని, ఇందులో ఎవరికీ ఎలాంటి భేషజాలు లేవని, అందరూ కలిసి ఒక ఉద్యమంగా ఉంటే మన సత్తా చూపించవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లిక్కి కృష్ణారావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ దుబాకుల వెంకటేశ్వర్లు, చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, మల్లె పోయిన శ్రీనివాస్, మారుతీ ఎట్టయ్య, జోన బోయిన పాపయ్య, కనక బండి విజయలక్ష్మి, ఉమా యాదవ్, పొదిల భూపతి, బొల్లి కొమరయ్య, కన్నెబోయిన రవి బండారు ప్రభాకర్, మల్లేశం తోడేటి లింగరాజు, నరసింహారావు కోటయ్య,మురళి, నడికొప్పుల గోపరాజు, తుప్పాతి రవి, మెండే వెంకటేష్ బరిగెల రామ్మూర్తి, సతీష్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు

హామీల అమలుపై ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలా?



- రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన మాణిక్‌రావు, శివకుమార్

జహీరాబాద్, నవంబర్ 20 ప్రజాబలం ప్రతినిధి: ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీష్‌రావుపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ అన్నారు. సిద్దిపేట సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. జహీరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు గిట్టుబాటు ధర, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఇచ్చిన హామీలు, పేదలకు సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను ఎప్పటిలోగా అమలు చేస్తారో ప్రజలకు వెల్లడించాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం విమర్శలకు దిగడం తగదని పేర్కొన్నారు. రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇవ్వకుండా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కార్యాచరణ ప్రకటించాలని కోరారు. సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్‌కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ నరసింహగౌడ్, నాయకులు రాములు, రవి చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

మట్కా కేసుల నిందితులకు పోలీసుల కౌన్సెలింగ్ 12 మందిని బైండోవర్ చేసిన జహీరాబాద్ పోలీసులు



జహీరాబాద్, నవంబర్ ప్రజాబలం ప్రతినిధి: గతంలో మట్కా కేసుల్లో నిందితులుగా ఉన్న 12 మందిని జహీరాబాద్ పోలీసులు స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. మట్కా కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే అనుమా నంతో వారిపై బైండోవర్ చర్యలు చేపట్టారు. డీఎస్పీ సైదా పర్యవేక్షణలో సీఐ రవి, జహీరాబాద్ పట్టణ ఎస్ఐ ఎన్.లవకుమార్ ఆధ్వర్యంలో శు క్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. మ ట్కా కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనం తరం సత్ప్రవర్తన కోసం 12 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.

తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసిన పట్లూర్ గ్రామ సర్పంచ్ పరుశురాం



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 20 (ప్రజాబలం) మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా: వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పట్లూర్ గ్రామ సర్పంచ్ పరుశురాం, మాజీ ఎంపిటిసి రాజు, కాశీనాథ్, స్పీకర్ ను కలవడం జరిగిందని తెలిపారు

హఫీజ్‌పేట్ లో ఇందిరమ్మ జీవిత బీమా పథకం పత్రం అందజేత



శేర్లింగంపల్లి (ప్రజాబలం పెట్టింది నరేష్) నవంబర్ 20 : ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా మియాపూ ర్ వృత్తం – 48, నగర పాలక సంస్థ పరిధిలోని హఫీజ్‌పేట్ విభాగంలో పరిశీలన నిర్వహిం చి, ఇందిరమ్మ జీవిత బీమా పథకం పత్రాన్ని సంబంధిత లబ్ధిదారుడికి అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడికి పథకం గురించి, దాని ప్రయోజ నాల గురించి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో, పారదర్శ కంగా చేరేలా చూసేం దుకు పరిశీలన నిర్వహి ంచినట్లు తెలిపారు. అర్హులైన కుటుంబాలకు సామా జిక భద్రత, ఆర్థిక తోడ్పాటు అందించడంలో ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.

పేదల జీవితాల్లో కొత్త వెలుగులు



- **20వ వార్డులో 26 మందికి నూతన పెన్షన్లు పంపిణీ చేసిన..**
- **20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు**

ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 20: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత,వితంతు మరియు ఒంటరి మహిళల పెన్షన్లు మొత్తం 26 మందికి అందాయి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ మున్సిపాలిటీ చైర్మన్ కాపా చంద్రకళ మురకృష్ణ సహకారంతో 20వ వార్డుకు 26 నూతన పెన్షన్లు మంజూరు కావడం పట్ల వార్డు ప్రజల తరఫున ఎమ్మెల్యే కి కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యామ్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉంద్రు వరలక్ష్మి శ్యామ్ బాబు మాట్లాడుతూ పేదలకు, వితం తువులకు, ఒంటరి మహిళలకు, వికలాం గులకు ప్రభుత్వం అందించే పెన్షన్లు ఎంతో భరోసానిస్తున్నాయని, వారి జీవితాల్లో ఆర్థికంగా కొంత చేయూతనిస్తూ కుటుంబాలకు,అండగా, నిలుస్తున్నాయని తెలిపారు.అనంతరం కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యామ్ బాబు తన చేతుల మీదుగా 26 మంది లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరు పత్రాలను అం దజేసి, వారందరికీ హృదయపూర్వక శుభాకా ంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వార్డ్ కాంగ్రెస్ నాయకులు వంకడోత్ బిక్యా, పండు, దుర్గా , ఎస్ కె రహీం, నాగేశ్వరరావు, నాగ మణి, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు

చందానగర్ లో పెద్దల క్రీడల సంఘం రంగారెడ్డి జిల్లా ఎంపికలు - 2026 ప్రచార చిత్ర ఆవిష్కరణ



శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్) నవంబర్ 20 రంగారెడ్డి జిల్లా : పెద్దల క్రీడల సంఘం ఆధ్వర్యంలో ఎంపికలు – 2026 ప్రచార చిత్రాన్ని ఘనంగా ఆవిష్కరించారు. చందానగర్ లోని పి జె ఆర్ క్రీడా మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నవంబర్ 22న ఎంపికలురంగారెడ్డి జిల్లా పెద్దల క్రీడల ఎంపికలు నవంబర్ 22, ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు చందానగర్ లోని పి జె ఆర్ క్రీడా మైదానంలో జరగను న్నాయి. 30 సంవత్సరాల నుండి 80 సంవత్సరాల పైబడిన వయ స్సు గల పురుషులు,మహిళలు ఇందులో పాల్గొనవచ్చు.

ఈ ఎంపికలలో పరుగు,దూ కుళ్లు, విసురుళ్లు,నడక వంటి విభాగాలలో పోటీలు నిర్వహించ నున్నారు. ఎంపికల అనంతరం సన్మాన కార్యక్రమం భోజనం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ప్రచార చిత్ర ఆవిష్కరణలో

ఈ సందర్భంగా ఆశా ప్రతిష్ఠానం అధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి స్వాతి గౌడ్, పనిచేసే అధ్యక్షుడు సురేందర్ పటేల్, ఉపాధ్యక్షుడు చిరంజీవులు, సంయుక్త కార్యదర్శులు సుల్తా నా, నిరూప్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు రంగ రావు, శ్వేత, సుస్మిత రెడ్డి తదితరులు పా ల్గొని ప్రచార చిత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ.....వ యస్సుతో సంబంధం లేకుండా క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ ఎంపికలలో పాల్గొనాలని, ఆరోగ్యంగా ఉండటానికి క్రీడలే ఉత్తమ మార్గమని అన్నారు. రంగారెడ్డి జిల్లా నుండి ఎక్కువ మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

నమోదు కోసం సంప్రదించండి: 9394868993, 9032748446ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, శిక్షకులు,క్రీడాకారులు,స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

కోతుల బెడదతో విసిగిపోయారా? వాటికి హాని చేయకుండా తరిమికొట్టే 4 సులువైన చిట్కాలు!



గ్రామాలు లేదా నగరాల్లో అయినా ఈ మధ్య కోతుల బెడద ఎక్కువైపోయింది. తరచుగా కోతుల గుంపు ఇంటి డాబా అంటే టెర్రస్ పైకి వచ్చి తిష్ట వేస్తుంటాయి. అవి ఒక్కోసారి పూల కుండీల్ని పడేస్తే.. మరికొన్నిసార్లు ఆరేసిన బట్టల్ని చింపేస్తుంటాయి. ఇంకొన్నిసార్లు వాటర్ ట్యాంక్ మూతను తెరిచేయడం, డాబాపై ఉన్న సామాన్లను చెల్లాచెదురు చేయడం వంటివి చేస్తుంటాయి. కొన్ని ఇళ్లలో కోతుల భయం ఎంతగా పెరిగిపోయిందంటే.. అసలు డాబా పైకి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు వాటికి ఎదురుపడితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

చాలా మంది కోతుల్ని తరిమికొట్టానికి కర్రలు, టపాసులు వంటివి ఉపయోగిస్తారు. ఇది మంచి పద్ధతి కాదు. అయితే, కోతులను ఇంటి డాబా నుంచి ఎలా తరిమికొట్టాలి అని ఆలోచిస్తున్నారా? ఇందుకోసం వాటిని కొట్టాల్సిన అవసరం గానీ, ఎలాంటి ప్రమాదకరమైన కెమికల్స్ వాడాల్సిన అవసరం గానీ లేదని అటవీ శాఖ నిపుణులు చెబుతున్నారు. కేవలం ఈ 4 విషయాల్ని దృష్టిలో ఉంచుకుంటే సరిపోతుంది. అవేంటో ఓ లుక్కేద్దాం.కోతులు సాధారణంగా తమకు సులభంగా ఆహారం దొరికే ప్రదేశాలకు పదేపదే వస్తుంటాయి. మీరు డాబాపై పండ్లు, రొట్టెలు, బిస్కెట్లు, ప్రసాదం లేదా మిగిలిపోయిన ఆహారాన్ని తెరిచి ఉంచితే, అది కోతుల్ని ఆకర్షిస్తుంది.

చాలామంది భక్తి భావంతో డాబాపై లేదా ఇంటి పరిసరాల్లో కోతుల కోసం ఆహారం పెడుతుంటారు.దీనివల్ల కోతులు ఆ ప్రదేశాన్ని తమ శాశ్వత నివాసంగా భావించే ప్రమాదం ఉంది. కాబట్టి ఆహార పదార్థాలను ఎప్పుడూ ఇంటి లోపలే ఉంచండి. డాబాపై పార్టీలు లేదా భోజనాలు చేసిన తర్వాత తప్పనిసరిగా శుభ్రం చేయండి. చెత్తబుట్టకు కూడా గట్టిగా మూత పెట్టండి, తద్వారా ఆహారపు వాసన బయటకు రాకుండా ఉంటుంది. కోతుల్ని కేవలం ఆహారం మాత్రమే కాదు, నీటి దాహం కూడా జనావాసాల్లోకి లాక్కొస్తుంది. కొన్నిసార్లు డాబాపై మూత లేని వాటర్ ట్యాంకులు, బకెట్లు లేదా ఇతర పాత్రలలో నిల్వ ఉన్న నీరు వాటిని ఆకర్షిస్తుంది. కాబట్టి వాటర్ ట్యాంక్ మూతను ఎప్పుడూ గట్టిగా బిగించి ఉంచండి.కోతులు సులభంగా తెరవలేనంత బలంగా ఆ మూత ఉండేలా చూసుకోండి. అలాగే డాబాపై ఉన్న చెత్తబుట్టను కూడా మూసి ఉంచండి. ఇంటి చెత్తను బయట బహిరంగంగా పడేయకండి. మిగిలిపోయిన ఆహారపు ముక్కలు, పండ్ల తొక్కల్ని డాబాపై పేరుకుపోనివ్వకండి.కోతులు ప్రతిరోజూ మీ డాబా లేదా బాల్కనీలోకి వస్తుంటే, అవి ఏ మార్గం ద్వారా వస్తున్నాయో గమనించండి. చాలాసార్లు అవి పైపులు, గోడలు, చెట్ల కొమ్మలు, బాల్కనీల సాయంతో ఇంట్లోకి ప్రవేశిస్తాయి. అలాంటి ప్రదేశాలలో బలమైన ఇనుప జాలీ (ఐరన్ మెష్) లేదా సేఫ్టీ నెట్ వేయించడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అవసరాన్ని బట్టి కిటికీలు, బాల్కనీల్ని కూడా జాలీలతో సురక్షితంగా మార్చుకోండి. ఇంటి చుట్టుపక్కల ఉన్న చెట్ల కొమ్మలు నేరుగా డాబా వరకు వస్తుంటే, నిపుణుల సాయంతో వాటిని సురక్షితంగా కత్తిరించండి. దీనివల్ల కోతులు ఇంటి పైకి రావడం కష్టమవుతుంది.కోతులు డాబాపైకి వస్తే వాటిని తరిమికొట్టడానికి కర్ర పట్టుకుని వాటి వెంట పరుగెత్తకండి. వాటిపై రాళ్లు విసరడం గానీ, వాటిని రెచ్చగొట్టడం గానీ చేయకండి. అలా చేయడం వల్ల అవి మరింత ఆగ్రహానికి గురై దాడి చేసే ప్రమాదం ఉంది. వాటి కళ్లలోకి నేరుగా చూడటం, అకస్మాత్తుగా గట్టిగా అరవడం లేదా వాటి పిల్లల దగ్గరకు వెళ్లడం వంటివి చేయకండి.కోతుల దగ్గరకు వెళ్లవద్దని, వాటికి ఆహారం పెట్టే ప్రయత్నం చేయొద్దని ఇంట్లోని పిల్లలకు కూడా అర్థమయ్యేలా చెప్పండి. ఒకవేళ కోతులు నిరంతరం డాబాపైకి వస్తుంటే లేదా మనుషులపై దాడి చేయడానికి ప్రయత్నిస్తుంటే, వెంటనే స్థానిక అటవీ శాఖ లేదా మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వండి. అవసరమైతే శిక్షణ పొందిన బృందాల సాయం తీసుకోండి.ఈ జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కోతులు పదేపదే వచ్చే అవకాశం తగ్గుతుంది, కానీ అవి శాశ్వతంగా రాకుండా ఉంటాయని గ్యారెంటీ లేదు. అన్నింటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే, కాలనీ లేదా వీధిలోని ప్రజలందరూ కలిసి ఆహార పదార్థాలను బయట ఉంచకుండా, చెత్తను సరిగ్గా నిర్వహించాలి. కోతులకు ఎలాంటి హాని తలపెట్టకుండా మన ఇంటిని, కుటుంబాన్ని సురక్షితంగా ఉంచుకోవడమే అన్నింటికంటే ఉత్తమమైన మార్గమని గుర్తుంచుకోండి.భద్రత దృష్ట్యా ముఖ్య గమనిక: కోతులను తరిమికొట్టడానికి కరెంట్ వైర్లు, విషం, టపాసులు, ఒడిసెల లేదా ఘాటైన రసాయనాల్ని అస్సలు వాడకండి. ఒకవేళ కోతి కరిచినా లేదా గోళ్లతో రక్కినా, వెంటనే ఆ గాయాన్ని సబ్బు, ధారగా కారే నీటితో 15 నిమిషాల పాటు శుభ్రంగా కడగాలి. ఆ తర్వాత ఏమాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించాలి.

గమనికఇక్కడ అందించిన సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, సంబంధిత నిపుణుల ప్రకారం ఈ వివరాలు అందించడం జరిగింది. వీటిని పాటించడం మీ వ్యక్తిగత నిర్ణయం మాత్రమే.

వడలు తక్కువ నూనె పీల్చేందుకు టిప్స్, ఫాలో అయితే మంచి షేప్‌లో క్రిస్పీగా కూడా వస్తాయ్



టిఫిన్స్‌లో వడలు అంటే చాలా మందికి ఇష్టమే. ఇవి మనం బ్రేక్‌ఫాస్ట్‌లానే కాకుండా పండుగలకి పిండి వంటల్లా కూడా చేసుకుంటాం. వడలు, గారెలు రెండూ ఒకటే. చల్లని టైమ్‌లో వేడివేడి వడలు తినడం చాలా మందికి ఇష్టం. అయితే, నూనె ఎక్కువగా ఉంటుందనే ఎక్కువగా వీటిని తినకుండా పక్కనపెట్టేస్తుంటారు. అయితే, ఎప్పటికీ తినడం సరికాదు. కానీ, ఎప్పుడోసారి తిన్నా కూడా అందులో తక్కువ నూనె మాత్రమే ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. దీంతో తక్కువ నూనెతో తయారైన, టేస్టీ వడల్ని మీరూ ఎంజాయ్ చేయొచ్చు.సాంబార్ వడ, దహి వడ, వడ ఇలా అన్నింటికీ ముఖ్యమైన ఫుడ్ వడనే. ఒక్క వడని మనం ఎన్ని రకాలుగానైనా తీసుకోవచ్చు. పండుగల టైమ్‌లో చక్కగా తయారుచేసుకుని తినొచ్చు. అయితే, ఎప్పుడు తయారుచేసినా చాలా మంది చేసే కంప్లైంట్ ఎక్కువగా నూనె పీలుస్తున్నాయి. రుచిగా రావట్లేదు. పైగా మెత్తగా వస్తున్నాయని. ఇలాంటి కంప్లైంట్స్ మీక్కూడా ఉంటే ఇప్పుడు చెప్పినట్లుగా కొన్ని చిట్కాలు పాటించండి. క్రిస్పీ అండ్ టేస్టీ అలానే తక్కువ నూనెతో తయారయ్యే వడల్ని ఎంజాయ్ చేయొచ్చు.వడలు చేయాలంటే ఓ ఆర్ట్ అనే చెప్పాలి. అవి కాస్తా ఎక్స్‌పర్ట్స్ చేస్తేనే చక్కగా క్రిస్పీగా టేస్టీగా వస్తాయి. లేదంటే మెత్తగా పిండితే నూనె వచ్చేలా ఉంటాయి. కొన్నిసార్లు లోపల మొత్తం పిండి అస్సలు ఉడకదు. అలా కాకుండా వడలు చక్కగా క్రిస్పీగా, గుల్లగా, తక్కువ నూనెతో తయారు కావాలంటే పిండిని మిక్సీ పట్టడం దగ్గర్నుంచీ వాటిని ఫ్రై చేసే వరకూ చిన్న చిన్న మెలకువలు ఫాలో అవ్వాలి.

అప్పుడే అవి రుచిగా

నూనె కలపడంవడ పిండి తయారయ్యాక అందులో ఓ చెంచా వేడి నూనె కలపండి. దీంతో నూనె వేయగానే పిండిపైన పొర త్వరగా గట్టిగా మారుతుంది. లోపల మెత్తగా మృదువుగా మారుతుంది. దీంతో వడలు తేలికగా మెత్తగా తయారవుతాయి. బయట క్రిస్పీగా వస్తాయి. లోపల మెత్తగా ఉంటాయి. దీనికి కారణం వేడి నూనె పిండిలో తగిలినప్పుడు ఆవిరి ఏర్పడి వడ బయటి పొర కరకరలాడేలా చేస్తుంది.గుల్లగా వస్తాయ్‌బియ్యప్పిండి, రవ్వ వంటివి కలిపి చేసే వడ పిండిలో వేడి నూనె కలపడం వల్ల అవి విరగవు. పిండిలో 1 లేదా 2 చెంచాల బియ్యప్పిండి, బొంబాయి రవ్వ కలపండి. దీంతో ఏ మాత్రం తడిగా ఉన్నా ఆ తడి పీల్చుకుని వడలు క్రిస్పీగా వస్తాయి. అయితే, వీటిని కలిపాక ఓ సారి టేస్ట్ చూడండి. ఎందుకంటే రుచి కాస్తా అటుఇటుగా మారుతుంది.పైగా గుల్లగా వస్తాయి. లోపల ముద్దలా ఉండదు. చక్కగా దూదిలా వస్తాయి. ఇవి తినడానికి పిండిపిండిలా ఉండవు. ఇలాంటి వడలు ఎక్కువగా తిన్నా కడుపులో ఆయసం ఉండదు. అలా కాకుండా పిండిగా వస్తే మాత్రం అవి తినగానే కడుపు బరువుగా, ఉబ్బరంగా అనిపిస్తుంది. అందుకే, చక్కగా వడలు గుల్లగా రావడానికి బియ్యం పిండి, రవ్వలో ఏదైనా ఒకటి కలపండి.నూనె తక్కువ పీల్చడంఇలా వేడి నూనె కలపడం వల్ల నూనె తక్కువగా పీలుస్తాయి. ఎక్కువ నూనె పీల్చుకోదు. నూనె వేశాక పిండిని బాగా కలపాలి. దీని వల్ల జిడ్డుగా మారదు. పిండి మొత్తానికి చక్కగా నూనె పడుతుంది. అయితే నూనె వేయగానే ఎక్కువసేపు అలానే ఉంచొద్దు. దీని వల్ల పైన మాత్రమే లేయర్ గట్టిగా మారతుంది. ఓ పది సెకన్ల తర్వాత పిండి మొత్తాన్ని బాగా కలపాలి. దీంతో పిండి మొత్తానికీ నూనె పడుతుంది.

మరికొన్ని టిప్స్‌అలానే కేవలం నూనె కలపడం మాత్రమే కాదు. మరికొన్ని టిప్స్ కూడా ఫాలో అవ్వాలి. మినపప్పుని మనం మిక్సీ పట్టేటప్పుడు వీలైనంతగా తక్కువ నీటితో పిండిని పట్టుకోవాలి. పిండి పల్చగా మారితే నూనె ఎక్కువ పీల్చుకుంటుంది. అందుకే, ఎక్కువగా నీరు పోయొద్దు. దీనికోసం వెట్ గ్రైండర్ అయితే పిండిని చక్కగా రుబ్బుకోవచ్చు కూడా.

బాగా కలపడంపిండిని మిక్సీ పట్టాక దానిని ఎంత వీలైతే అంతగా గిలక్కొట్టాలి. ఎంత వరకూ గిలక్కొట్టాలంటే పిండి కొద్దిగా తీసుకుని నీటిలో వేస్తే అది పైకి తేలాలి. అప్పుడు అది తేలిగ్గా మారినట్లు. లేదు మునిగిపోతే ఇంకాసేపు గిలక్కొట్టండి. షేప్ బాగా రావడానికికొంతమందికి పిండిని నూనెలో వడ షేప్‌లో వేయాలంటే సరిగా రావు. అలాంటప్పుడు పిండిని మనం ఫ్రిజ్‌లో ఉంచండి. దీంతో పిండి కాస్తా గట్టిగా మారి మంచి షేప్‌లో వడలు చేయడానికి హెల్ప్ చేస్తుంది. అలానే వడలు చేసేటప్పుడు మీ చేతులు, వేళ్ళు పిండి అంటుకోకుండా మధ్యమధ్యలో నీటిలో ముంచి వడలు వేయండి. దీంతో పిండి అంటుకోదు. వడ చేసేటప్పుడు చక్కని షేప్ వస్తుంది. అలానే వడని గుడ్డ లేదా ఏదైనా గిన్నెపై వేసి వేయండి. దీంతో వడలు మంచి ఆకారంలో వస్తాయి.అలానే వడలు వేయించేటప్పుడు వాడే నూ కూడా సరైన టెంపరేచర్‌లో ఉండాలి. ఓ రకంగా చెప్పాలంటే బాగా కాగి ఉండాలి. ఏ మాత్రం తక్కువ వేడి ఉన్నా, మీడియం వేడిగా ఉన్నా కూడా వడలు నూనెని పీలుస్తాయి. కాబట్టి, నూనె ఎక్కువగా కాగిందా లేదా అనేది చూసుకోండి.ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న

అంశాల ఆధారంగా తెలియజేశాము.

జీన్స్, హూడీలైనా నో టెన్షన్.. చలికాలంలో బట్టలు త్వరగా ఆరడానికి 5 సింపుల్ చిట్కాలు!

చలికాలంలో మంచు ఎక్కువగా కురుస్తుంటుంది. అంతేకాకుండా ఎండ కూడా సరిగ్గా రాదు. దీంతో, ఉతికిన బట్టలు ఆరేయడం చాలా కష్టంగా ఉంటుంది. జీన్స్, స్వెట్టర్లు, హుడ్డీలు వంటివి ఆరడానికి ఎక్కువగా సమయం పడుతుంది. అంతేకాకుండా ఆరకపోవడమే కాకుండా బట్టల నుంచి వాసన వస్తుంది. అయితే, కొన్ని చిట్కాలు పాటిస్తే బట్టలు త్వరగా ఆరిపోతాయి. చలికాలం ప్రారంభమైంది. ఇప్పటికే చలిగాలులు తీవ్రంగా వీస్తున్నాయి. పలు ప్రాంతాల్లో ఎండ కూడా తక్కువగా ఉంది. దీంతో, చలికాలంలో బట్టలు ఉతకడం.. ఆరబెట్టడం ఒక పెద్ద తలనొప్పి. ఎండ తక్కువగా ఉండటం, గాలిలో తేమ ఎక్కువగా ఉండటం వల్ల నిన్న ఉతికిన జీన్స్ ప్యాంట్ మరుసటి రోజు ఉదయానికి కూడా చల్లగా, తడిగానే ఉంటుంది. బాలీవుడ్ చేదు అనుభవాలు, సౌత్ ఇండస్ట్రీ ఆప్యాయత.. రెండు పరిశ్రమల మధ్య తేడాను బయటపెట్టిన సమీరా రెడ్డి
ఉద్యోగి చేతికి నెల నెలా రూ. 30 వేలు.. ఆపై ఒకేసారి రూ. 50 లక్షలు.. జ్యూఖీగా కొత్త రాభో ప్లాన్ లెక్కలు ఇవే!
విశాఖపట్నం నూతన మేయర్ ముక్కా శ్రావణి ఇంట తీవ్ర విషాదం.. పాపం ప్రమాణ స్వీకారం చేయకముందే తండ్రి కన్నుమూత! బట్టలు త్వరగా ఆరాలంటే ముందుగా వాటిలో నీటి శాతం తక్కువగా ఉండేలా చూసుకోవాలి. వాషింగ్ మెషీన్ నుండి బట్టలు బయటకు తీసే ముందు, మరో 10 నిమిషాల పాటు 'ఎక్స్‌ట్రా స్పిన్ సైకిల్' వేయండి. దీనివల్ల ఆరడానికి పట్టే సమయం చాలా గంటలు తగ్గుతుంది. ఇక జీన్స్, హూడీలు, స్వెటర్ల వంటి మందపాటి బట్టల కోసం 'టవల్ ట్రిక్' వాడండి. తడి బట్టను ఒక పొడి టవల్‌పై పరచి, రెండింటినీ కలిపి చాపలాగా గట్టిగా చుట్టండి. ఆ తర్వాత చేతులతో గట్టిగా నొక్కండి లేదా మెలిపెట్టండి. ఆ పొడి టవల్ బట్టలలోని అదనపు నీటిని ఆశ్చర్యకరమైన రీతిలో పీల్చేస్తుంది.
ఉన్న ఒక్క స్టాండ్ మీదే బట్టలన్నింటినీ దగ్గరదగ్గరగా



సర్దేయాలనిపిస్తుంది, కానీ ప్రతి బట్ట చుట్టూ గాలి ప్రసరించడం చాలా ముఖ్యం. బట్టలను ఒకదానిపై ఒకటి పడకుండా, మధ్యలో కాస్త ఖాళీ ఉంచి విడివిడిగా ఆరబెట్టండి. వీలైతే స్టాండ్‌పై ఒక బట్ట ఆరేశాక, పక్కన ఒక రాడ్‌ను ఖాళీగా వదిలేయండి. దీనివల్ల గాలి బాగా ఆడుతుంది. చొక్కాలు, జాకెట్లను రాడ్‌లపై వేలాడదీయకుండా హ్యాంగర్లకు తగిలించి ఆరబెట్టండి. ఇలా చేయడం వల్ల బట్టల లోపలి భాగానికి, బయటి భాగానికి కూడా గాలి తగిలి త్వరగా ఆరుతాయి. కదులుతున్న గాలి తడి బట్టలలోని తేమను త్వరగా లాగేస్తుంది. గదిలో ఒక కిటికీని కొద్దిగా తెరిచి ఉంచండి, అలాగే ఎదురుగా ఉన్న మరో కిటికీ లేదా తలుపును కూడా తెరిచి ఉంచితే లోపలి తేమ గాలి బయటకు వెళ్లి, తాజా గాలి లోపలికి వస్తుంది. బట్టల స్టాండ్ వైపు ఒక చిన్న ఫ్యాన్‌ను తక్కువ స్పీడ్‌లో పెట్టి ఉంచినా చాలా మార్పు కనిపిస్తుంది. పగటిపూట బాగా వెలుతురు, ఎండ వచ్చే కిటికీ పక్కన లేదా బాల్కనీలో స్టాండ్ పెట్టండి. సాయంత్రం చలి మొదలవగానే మళ్లీ లోపలికి తెచ్చుకోండి. ఎగ్జాస్ట్ ఫ్యాన్ ఆన్ చేసి బాత్రూమ్‌లో ఆరబెట్టడం కూడా మంచి ఫలితాన్నిస్తుంది. చల్లగా, తేమగా ఉండే గాలి బట్టలలోని తడిని నెమ్మదిగా పీల్చుకుంటుంది. కాబట్టి గదిలో కొద్దిగా వెచ్చదనం ఉండేలా చూసుకోవాలి. ఒక చిన్న గదిలో 'డీహ్యూమిడిఫైయర్' పెడితే అది గాలిలోని తేమను పీల్చుకుని బట్టలు త్వరగా ఆరేలా చేస్తుంది. 'హీటెడ్ క్లాత్స్ ఎయిరర్'కూడా మరో మంచి ఆప్షన్. ఇది డ్రయ్యర్ కంటే చాలా తక్కువ కరెంట్‌ను వాడుకుంటుంది. ఒకవేళ మీరు రూమ్ హీటర్ వాడుతుంటే, బట్టల స్టాండ్‌ను దానికి సురక్షితమైన దూరంలో ఉంచండి. ఎట్టి పరిస్థితుల్లోనూ హీటర్లపై నేరుగా బట్టలు వేయకండి---అది అగ్నిప్రమాదానికి దారితీయడమే కాకుండా, బట్టలలో తేమను అలాగే బంధిస్తుంది.
ఒకసారి ఉతికిన తడి బట్టలు గాలిలోకి దాదాపు రెండు లీటర్ల నీటిని విడుదల చేస్తాయి. ఇంటిలోని అన్ని గదుల్లో బట్టలు ఆరబెడితే ఇల్లంతా తేమగా, చల్లగా మారిపోతుంది. దానికి బదులుగా, బట్టలు ఆరబెట్టడానికి ఏదైనా ఒకే గదిని ఎంచుకోండి. ఆ గది తలుపు మూసి ఉంచి, కిటికీని కొద్దిగా తెరిచి ఉంచితే తేమ బయటకు వెళ్లిపోతుంది.
దీనివల్ల ఇల్లంతా ముక్కు వాసన రాకుండా, గోడలపై బూజు పట్టకుండా ఉంటుంది. అన్నింటికంటే ముఖ్యంగా, ఉదయాన్నే బట్టలు ఉతకడం అలవాటు చేసుకోండి. దీనివల్ల పగటిపూట ఉండే వెలుతురు, వెచ్చదనాన్ని పూర్తిగా ఉపయోగించుకోవచ్చు. గమనికఇక్కడ అందించిన సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, బట్టలను ఎప్పుడూ రూమ్ హీటర్లు లేదా ఇతర హీటింగ్ పరికరాలపై నేరుగా వేయకండి. హీట్ సోర్స్‌లకు, బట్టల స్టాండ్‌కు మధ్య తగినంత దూరం ఉండేలా చూసుకోండి. ఇంట్లో తేమ, బూజు చేరకుండా సరైన గాలి ప్రసరణ ఉండేలా జాగ్రత్త వహించండి. ఉతికేటప్పుడు మీ బట్టలపై ఉండే 'కేర్ లేబుల్స్' సూచనలను తప్పనిసరిగా పాటించండి. వీటిని పాటించడం మీ వ్యక్తిగత నిర్ణయం మాత్రమే.

దోమలు కుట్టిన చోట దురద + మంటను తగ్గించే 5 ఇంటి చిట్కాలు!

చలికాలం వచ్చిందంటే చాలు దోమలు విపరీతంగా ఇళ్లలోకి వచ్చేస్తుంటాయి. సాయంత్రం కాగానే చాలు.. ఇళ్లలోకి దోమలు దండయాత్ర చేస్తుంటాయి. దోమలు కుట్టిన చోట వచ్చే దురద, మంట వర్ణనాతీతం. ఆ ప్రాంతంలో ఎంత గోకినా దురద తీరకపోగా, చర్మం కందిపోయి ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. పైగా దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే ముప్పు కూడా ఉంది. దోమలను తరిమికొట్టడంతో పాటు, దోమ కాటు దురద నుంచి కూడా ఇట్టే ఉపశమనం పొందవచ్చు. అదెలాగో ఇప్పుడు ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం.. వర్షాకాలం, చలికాలం అనే తేడా లేకుండా దోమల బెడద ఎప్పుడూ ఉంటుంది. సాయంత్రం కాగానే చాలు.. ఇళ్లలోకి దోమలు దండయాత్ర చేస్తుంటాయి. దోమ కుట్టిన వెంటనే ఆ ప్రాంతంలో చిన్న ఎర్రటి పొక్కు ఏర్పడి, దురద, మంట మొదలవుతుంది. కొందరిలో ఈ దురద కొద్దిసేపటికే తగ్గిపోతే.. మరికొందరిలో గంటల తరబడి ఉంటుంది. దీంతో తెలియకుండానే పదేపదే గోకుతుంటారు.
ఇలా చేస్తే చర్మంపై గీతలు పడి, ఒక్కోసారి ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. అయితే దోమ కుట్టిన ప్రతిసారీ మందుల కోసం వెతకాల్సిన అవసరం లేదు. ఇంట్లో అందుబాటులో ఉండే కొన్ని వస్తువులతో దురద నుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే ఏ చిట్కా పాటించినా చర్మానికి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తపడాలి. అవేంటో ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం..దోమ కుట్టిన వెంటనే అక్కడ వాపు, మంట రావడం కామన్. దీన్ని తగ్గించడానికి ఐస్ క్యూబ్స్ చక్కగా హెల్ప్ అవుతాయి. ఒక శుభ్రమైన కాటన్ గుడ్డలో కొన్ని ఐస్ ముక్కలను చుట్టి, దోమ కుట్టిన చోట కొన్ని



నిమిషాల పాటు సున్నితంగా రుద్దాలి. ఐస్ అందించే చల్లదనంతో చర్మం మొద్దుబారిపోయి, దురద పుట్టించే సంకేతాలు మెదడుకు చేరకుండా ఆగిపోతాయి. దీనితో వెంటనే ఉపశమనం లభిస్తుంది. నిమ్మరసంలో ఉండే ఎసిడిక్ గుణాలు దోమ కుడితే వచ్చే దురదను, మంటను తరిమికొట్టడానికి సహాయపడతాయి. తాజా నిమ్మకాయ రసాన్ని ఒక చిన్న దూదితో దోమ కుట్టిన చోట రాయాలి. ఇది ఆ ప్రాంతంలో ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. అయితే సున్నితమైన చర్మం ఉన్నవారు, చర్మంపై చిన్న గాయాలు ఉన్నవారు దీన్ని వాడేటప్పుడు కాస్త జాగ్రత్తగా ఉండాలి. అలోవెరా మొక్క నుంచి తీసిన తాజా గుజ్జును దోమ కుట్టిన చోట రాస్తే మంచి ఫలితం ఉంటుంది. కలబందలో చర్మానికి చల్లదనాన్ని ఇచ్చే గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది దురదను తగ్గించడంతో పాటు, ఆ ప్రాంతంలో వాపు రాకుండా నిరోధిస్తుంది. చర్మాన్ని మృదువుగా ఉంచి త్వరగా మానేలా చేస్తుంది.?మన ఇంట్లో ఉండే తులసి ఆకుల్లో ఔషధ గుణాలు చాలా ఎక్కువ. కొన్ని తాజా తులసి ఆకులను మెత్తగా నూరి ఆ రసాన్ని దోమ కుట్టిన ప్రదేశంలో రాయాలి. తులసిలో ఉండే కెఫిక్ యాసిడ్, యూజెనాల్ వంటి మూలకాలు దురదను, నొప్పిని ఇట్టే తగ్గిస్తాయి. దోమల ద్వారా ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా చర్మాన్ని రక్షించడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. దోమలు కుట్టినప్పుడు ఎంత దురదగా ఉన్నా గోళ్లతో గట్టిగా గోకకూడదు. అలా చేస్తే.. చర్మం దెబ్బతిని చిన్న గాయాలై ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది.
దోమలు కుట్టకుండా ఉండాలంటే ముందుగా ఇంట్లోకి అవి రాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. కూలర్లు, పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ డబ్బాల్లో నీరు చేరకుండా జాగ్రత్తపడాలి. ఎందుకంటే నిల్వ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెడతాయి. కిటికీలు, తలుపులకు దోమతెరలు ఏర్పాటు చేస్తే దోమలు ఇంట్లోకి రాకుండా అడ్డుకోవచ్చు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. సాయంత్రం, రాత్రి వేళల్లో బయటకు వెళ్లేటప్పుడు చేతులు, కాళ్లు కప్పే దుస్తులు ధరించాలి. ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. అలాగే వీటిని పాటించడం, పాటించకపోవడం పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. వీటిని ఎంత వరకు విశ్వసించాలనేది కూడా పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.

పొత్తికడుపు లేదా గజ్జల్లో నొప్పిగా ఉందా? అది కండరాల నొప్పా లేక హెర్నియానా ..

పొత్తికడుపు లేదా గజ్జల్లో వచ్చే నొప్పిని చాలామంది సాధారణ కండరాల నొప్పిగా భావిస్తారు. కానీ అది హెర్నియా కూడా కావొచ్చు. ఈ రెండింటి మధ్య తేడాను ఎలా గుర్తించాలి? ఏ లక్షణాలు కనిపిస్తే ఎమర్జెన్సీగా భావించాలో గ్లెనెగల్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ ముతాడి శ్రీధర్ రెడ్డి వివరించారు.
బరువైన వస్తువులు ఎత్తినప్పుడో, జిమ్‌లో వ్యాయామం చేసినప్పుడో లేదా రోజంతా ఎక్కువగా శారీరక శ్రమ చేసినప్పుడో పొత్తికడుపు లేదా గజ్జల భాగంలో నొప్పి రావడం చాలా సాధారణం. చాలా మంది దీనిని సాధారణ కండరాల నొప్పి అని భావించి పెయిన్ కిల్లర్స్ వేసుకుంటారు. చాలా సందర్భాల్లో అది కండరాల నొప్పే అయినప్పటికీ.. ప్రతిసారీ అలా అనుకోవడం పొరపాటే అవుతుంది. కొన్నిసార్లు ఆ నొప్పి 'హెర్నియా' వల్ల కూడా కావచ్చు. హెర్నియా అనేది కండరాల నొప్పి కంటే పూర్తిగా భిన్నమైన సమస్య. దీనికి చికిత్స కూడా వేరుగా ఉంటుంది. ప్రారంభ దశలో ఈ రెండింటి లక్షణాలు దాదాపు ఒకేలా ఉండటంతో, సామాన్యులు వీటి మధ్య తేడాను గుర్తించలేక గందరగోళానికి గురవుతారు. హెర్నియా నొప్పికి, కండరాల నొప్పికి మధ్య ఉన్న స్పష్టమైన తేడాలను తెలుసుకోవడం వల్ల సరైన సమయంలో వైద్యుల్ని సంప్రదించవచ్చు. దీంతో సమస్య ముదరకుండా కాపాడుకోవచ్చు. ఈ విషయంపై డాక్టర్ ముత్తాడి శ్రీధర్ రెడ్డి (కన్సల్టెంట్ జనరల్ ఽ మినిమల్ యాక్సెస్ సర్జన్, గ్లెనీగల్స్ హాస్పిటల్, హైదరాబాద్, లక్డీ-కా-పుల్) పూర్తి వివరాలు అందించారు. ఆ వివరాలేంటో ఇప్పుడు చుద్దాం. ఎక్కువగా శ్రమించినప్పుడు నడుము కింది భాగం, పొత్తికడుపు కండరాలు, తొడలు, గజ్జల్లో కండరాలు పట్టేయడం జరుగుతుంది.
హెర్నియా ఇది ప్రధానంగా గజ్జల భాగంలో, బొడ్డు చుట్టుపక్కలలేదా గతంలో ఏదైనా సర్జరీ జరిగిన చోట కుట్లు వేసిన ప్రదేశంలో ఎక్కువగా వస్తుంది.
?కండరాల నొప్పికి కారణాలు: వ్యాయామానికి ముందు




సరిగ్గా వార్మప్ చేయకపోవడం, అకస్మాత్తుగా శరీరాన్ని కదపడం, సామర్థ్యానికి మించి శ్రమించడం, సరైన భంగిమలో కాకుండా వంగి బరువులు ఎత్తడం వల్ల కండరాలు సాగి నొప్పి పుడుతుంది. హెర్నియాకు కారణాలు: మన పొత్తికడుపు గోడలోని కండరాలు బలహీనంగా ఉన్న చోట నుంచి లోపలి అవయవాలు లేదా కణజాలం బయటకు పొడుచుకు రావడాన్ని హెర్నియా అంటారు. బరువులు ఎత్తడం, దీర్ఘకాలిక దగ్గు, తీవ్రమైన మలబద్ధకం, మలవిసర్జన సమయంలో ఎక్కువగా ముక్కడం వంటివి కడుపు లోపల ఒత్తిడిని పెంచుతాయి. దీనివల్ల బలహీనంగా ఉన్న కండరాల పొర చీలి హెర్నియా ఏర్పడుతుంది.
?హెర్నియా నొప్పి: ఇందులో నొప్పి మొద్దుబారినట్లుగా, ఏదో బరువు వేలాడుతున్నట్లుగా లేదా కిందికి లాగుతున్నట్లుగా ఉంటుంది. ఎక్కువ సేపు నిలబడినా, దగ్గినా, బరువులు ఎత్తినా ఈ నొప్పి మరింత పెరుగుతుంది. కానీ, విశ్రాంతిగా వెల్లకిలా పడుకున్నప్పుడు నొప్పి తగ్గినట్లు అనిపిస్తుంది.
కండరాల నొప్పి: కండరం గాయపడిన చోట తాకితే నొప్పిగా ఉంటుంది. ఆ కండరాన్ని కదిలించినప్పుడు లేదా సాగదీసినప్పుడు ఒక్కసారిగా చురుక్కుమనే తీవ్రమైన నొప్పి వస్తుంది. అయితే ప్రారంభంలో లక్షణాలు ఒకేలా ఉంటాయి కాబట్టి కేవలం నొప్పిని బట్టి మాత్రమే వ్యాధిని నిర్ధారించలేం. హెర్నియాను గుర్తించడానికి ఉన్న ప్రధాన సంకేతం 'వాపు లేదా గడ్డ. గజ్జల్లో లేదా పొత్తికడుపుపై చిన్న ఉబ్బులాగా కనిపిస్తుంది లేదా చేతితో తాకితే తగులుతుంది.
నిలబడినప్పుడు, దగ్గినప్పుడు లేదా ముక్కినప్పుడు ఈ గడ్డ బయటకు పొడుచుకు వచ్చి స్పష్టంగా కనిపిస్తుంది.
అదే పడుకున్నప్పుడు లేదా చేతితో సున్నితంగా లోపలికి నొక్కినప్పుడు అది లోపలికి వెళ్లిపోయి మాయమవుతుంది.

షూస్‌ని వాషింగ్‌మెషిన్‌లో వాష్ చేయొచ్చొని మీకు తెలుసా, అయితే పాడవ్వకుండా ఉతికేందుకు కొన్ని చిట్కాలు




మనం వాషింగ్ మెషిన్‌లో సాధారణంగా బట్టలు ఉతుకుతాం. కానీ, మిగతా వాటిని అందులో పెద్దగా ఉతకం. కానీ, మనం వాటిలో కొన్నింటిని ఉతకొచ్చు. అందులో షూ కూడా ఒకటి. షూని సాధారణంగా చేతితోనే వాష్ చేస్తుంటారు. కానీ, కొన్ని జాగ్రత్తలు పాటిస్తే షూని మనం వాషింగ్‌మెషిన్‌లోనే చక్కగా వాష్ చేయొచ్చు. మరి వాషింగ్‌మెషిన్‌లో షూస్‌ని ఎలా ఉతకాలి. వేసేముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే షూ చక్కగా క్లీన్ అవుతుంది. షూ వాష్ చేయాలంటే చేతితోనే ఉతకాల్సిన అవసరం లేదు. వాషింగ్ మెషిన్‌లో కూడా వాటిని వాష్ చేయొచ్చు. రోజు వేసుకునే షూస్ వర్షంలో, బురదలో నానుతాయి. రోజూ వాటిని వేసుకుని నడవడం, పరుగెత్తడం చేస్తాం. దీంతో అవి త్వరగా మురికిగా, పాతబడినట్లుగా కనిపిస్తాయి. అలాంటి షూని మనం చేతులతో క్లీన్ చేస్తుంటాం. అయితే, వీటిని మనం ఇబ్బంది లేకుండా చక్కగా వాషింగ్ మెషిన్‌లో వాష్ చేయొచ్చు. దీనికోసం ముందుగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వాషింగ్‌మెషిన్‌లో వేయకూడని షూఅలానే కొన్ని వాషింగ్ మెషన్‌లో అస్సలు వేయొద్దు. లెదర్, సిల్క్, వెల్వెట్, ఫార్మల్ డ్రెస్ షూస్, హీల్స్, స్వెడ్, నుబక్, హెవీ డిజైన్ షూ, క్లీట్స్, మెటల్ హార్డ్‌వేర్‌తో కూడిన షూస్, గ్లౌడ్, ఎలక్ట్రానిక్, ఉడెన్ పార్ట్స్ ఉన్న మెషిన్‌లో వేయొద్దు. నీరు, వేడి ఉండడం, స్పిన్ అవ్వడం వల్ల షూ మొత్తం పాడవుతాయి. వాటిపై ఉన్న పూసలు పోయి షేప్ మొత్తం పోతుంది. మెషిన్‌లో వేసే ముందుబూట్లు ఉతకడానికి ముందు కొద్దిగా వాటిని క్లీన్ చేయాలి. షూ లేస్, ఈజీగా తీసేసే ఇన్సోల్స్ వంటివి తీసేయాలి. దీంతో షూలో మురికి పేరుకుపోయే ప్రదేశాలని క్లీన్ చేయొచ్చు. ఆ తర్వాత పొడిగా ఉండే మురికి, దుమ్ము, ఇతర చెత్తని క్లీన్ చేయడానికి పాత బ్రష్ వాడండి. లోపల క్లీన్ చేయండి. మరకల్ని ముందుగానే క్లీన్ చేయడంషూపై ఏవైనా మొండి మరకలు ఉంటే వాటిని ముందుగానే ఏదైనా లోషన్‌తో క్లీన్ చేయండి. ఆ తర్వాత షూని మెష్ లాండ్రీ బ్యాగ్‌లో లేదా పాత పిల్లో కవర్‌లో వేసి మెషిన్‌లో వేయండి. దీంతో షూ మొత్తం అటు ఇటు కాకుండా ఉంటుంది. షూ లేసులు కూడా చిక్కు పడకుండా ఉంటాయి. మరకలు కూడా చక్కగా వదులుతాయి. అలానే ఆ బ్యాగ్‌లో పాత కాటన్ టవల్స్ కూడా వేయండి. దీంతో షూ పాడవ్వకుండా ఉంటాయి. వాషింగ్ పౌడర్ లేదా లిక్విడ్అలానే షూని క్లీన్ చేయడానికి మీరు డిటర్జెంట్ కోసం పౌడర్ లేదా లిక్విడ్ డిటెర్జెంట్ ఏది బెటర్ అని ఆలోచిస్తున్నారు. అయితే, ఇందులో పౌడర్ కంటే లిక్విడ్ వేయడమే బెస్ట్.

లివర్‌ను క్లీన్ చేస్తాయని చెప్పే చిట్కాలు, ఉత్పత్తులను నమ్మవచ్చా.. కాఫీ ప్రభావం లివర్‌పై ఉంటుందా..?



రక్తంలోని హానికర పదార్థాలను తొలగించడం నుంచి ఆహారం జీర్ణం కావడానికి సహాయ పడడం వరకు కాలేయం శరీరంలో ఎన్నో కీలకమైన విధులను నిర్వహిస్తుంది. అందుకే కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఏదో ఒక ప్రత్యేక ఆహారాన్ని తీసుకోవడం లేదా ప్రత్యేక ఆహార నియమాలను పాటించడం మాత్రమే సరిపోదు. రోజువారీ ఆహారపు అలవాట్లు, ఆరోగ్యకరమైన జీవనశైలి దీర్ఘకాలంలో కాలేయ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. కొన్ని ఆహార పదార్థాలు కాలేయాన్ని శుభ్రం చేస్తాయని, దెబ్బతిన్న కాలేయాన్ని తిరిగి బాగు చేస్తాయని ప్రచారం జరుగుతున్నా, ఇలాంటి వాదనలన్నీ నిజం కావని నిపుణులు చెబుతున్నారు. కాలేయాన్ని శుభ్రం చేస్తాయంటూ ప్రచారం చేసే డీటాక్స్ టీలు, క్లెన్సింగ్ పానీయాలను నమ్మవద్దని వారు చెబుతున్నారు. కాలేయానికి ప్రత్యేకంగా డీటాక్స్ అవసరం లేదని, శరీరంలోని హానికర పదార్థాలను తొలగించే పని కాలేయమే చేస్తుందని వివరించారు. మరోవైపు బ్లాక్ కాఫీ కాలేయ ఆరోగ్యానికి చాలా మంచిదని దీనిని క్రమం తప్పకుండా కాఫీ తాగడం వల్ల కాలేయంలో మచ్చలు, గట్టిపడడం తగ్గడంతోపాటు కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. బరువులతో వ్యాయామం చేయడం కూడా కాలేయ ఆరోగ్యానికి మంచిదని సూచించారు. ఇలాంటి బలవర్ధక వ్యాయామాలు ఇన్సులిన్ పట్ల శరీర స్పందనను మెరుగుపరచి కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో సహాయపడతాయని పేర్కొన్నారు. ప్రోటీన్లు మనకు రోజూ ఎంత అవసరం..?శరీర బరువులో ప్రతి కిలోకు రోజుకు సుమారు 1.2 నుంచి 1.6 గ్రాముల ప్రోటీన్లు తీసుకోవాలని సూచించారు. రోజుకు 30 గ్రాముల పీచు పదార్థాలు తీసుకోవడం కూడా అవసరమని తెలిపారు. ఇవి రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో, కడుపు నిండిన భావన కలిగించడంలో, పేగుల్లోని మంచి సూక్ష్మజీవుల ఆరోగ్యాన్ని కాపాడడంలో తోడ్పడతాయి. బరువు తగ్గించడంలో, ఫ్యాటీ లివర్ సమస్యను మెరుగుపరచడంలో సహాయపడే జీఎల్‌పీ-1 మందులను వైద్యుల పర్యవేక్షణలోనే వాడాలని స్పష్టం చేశారు. ఫ్యాటీ లివర్‌కు అశ్వగంధ మందులు నిరూపితమైన చికిత్స కాదని, అరుదైన సందర్భాల్లో కాలేయానికి హాని కలిగించినట్లు నివేదికలు ఉన్నాయని హెచ్చరించారు. ఆరోగ్యరకరమైన అలవాట్లను పాటించాలి.. పేగుల ఆరోగ్యాన్ని దెబ్బతీసే కొన్ని సాధారణ అలవాట్ల గురించి కూడా నిపుణులు వివరించారు.

న్యుమోనియా అంటే ఏమిటి.. లక్షణాలు ఎలా ఉంటాయి.. తగ్గేందుకు ఏం చేయాలి..?



న్యుమోనియా అంటే కేవలం దగ్గు, జ్వరం మాత్రమే కాదు. ఇది ఊపిరితిత్తులకు సోకే ఇన్ఫెక్షన్. దీని వల్ల ఊపిరితిత్తులు సాధారణంగా పనిచేయవు. సరైన సమయంలో చికిత్స అందకపోతే ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా లక్షణాలు మొదలైన తొలి 24 గంటల్లోనే వ్యాధిని గుర్తించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ ఇన్ఫెక్షన్ కారణంగా ఊపిరితిత్తుల్లో చీము, ద్రవం పేరుకుపోయి రక్తంలోకి తగినంత ఆక్సిజన్ చేరకుండా అడ్డుకుంటాయి. అందువల్ల న్యుమోనియా అనుమానం వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. న్యుమోనియా వచ్చినప్పుడు వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతినొప్పి, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో గందరగోళం, మగత, పెదవులు లేదా గోళ్లు నీలం రంగులోకి మారడం కూడా ప్రమాద సంకేతాలు. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే వెంటనే వైద్య సహాయం పొందాలి. ప్రతి ఒక్కరిలో లక్షణాలు ఒకేలా ఉండవు. వృద్ధులకు న్యుమోనియా వచ్చినప్పటికీ కొన్నిసార్లు జ్వరం కనిపించదు. పిల్లల్లో పాలు లేదా ఆహారం సరిగ్గా తీసుకోకపోవడం, అసాధారణంగా చిరాకు పడడం, చురుకుదనం తగ్గడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వృద్ధుల్లో అకస్మాత్తుగా గందరగోళం, బలహీనత లేదా రోజువారీ పనులు చేసుకునే సామర్థ్యం తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైద్య పరీక్షలు చేయించాలి..లక్షణాలు కనిపించిన తొలి 24 గంటల్లో వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల వ్యాధి తీవ్రతను అంచనా వేయవచ్చు. రోగిని ఆసుపత్రిలో చేర్చాలా లేదా ఇంటి వద్ద చికిత్స అందించవచ్చా అనే విషయాన్ని వైద్యులు నిర్ణయిస్తారు. ఇందుకోసం రక్తపోటు, రక్తంలో ఆక్సిజన్ స్థాయి, శ్వాస వేగం, గుండె కొట్టుకునే వేగం వంటి అంశాలను పరిశీలిస్తారు. అవసరాన్ని బట్టి శారీరక పరీక్షలు, రక్తపరీక్షలు నిర్వహిస్తారు. రోగి వయసు, ఇతర ఆరోగ్య సమస్యలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, స్పృహ స్థాయి, ఆక్సిజన్ స్థాయి ఆధారంగా ఆసుపత్రిలో చేర్చాలా వద్దా అనేది నిర్ణయిస్తారు. న్యుమోనియా బ్యాక్టీరియా, వైరస్ లేదా కొన్ని సందర్భాల్లో ఫంగస్ వల్ల వస్తుంది. బ్యాక్టీరియా వల్ల వచ్చిన న్యుమోనియాకు యాంటీబయాటిక్ మందులు ఉపయోగపడతాయి. వైరస్ వల్ల వచ్చిన న్యుమోనియాకు యాంటీబయాటిక్స్ పనిచేయవు. ఇతరులు వాడిన యాంటీబయాటిక్ మందులను సొంతంగా తీసుకోవడం వల్ల సరైన చికిత్స ఆలస్యం కావడమే కాకుండా మందులను తట్టుకునే బ్యాక్టీరియా పెరిగే ప్రమాదం ఉంటుంది. మందులను వాడాలి..వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడుతూ, నిర్ణయించిన సమయానికి తిరిగి పరీక్ష చేయించుకోవాలి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పెరగడం, గందరగోళం, జ్వరం లేదా ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ప్రజాబలం

కూతురి పెళ్లి కోసం రూ.25 వేల అప్పు.. 4.5 ఎకరాల భూమి కోల్పోయిన మహిళకు 30 ఏళ్ల తర్వాత న్యాయం!

కూతురి పెళ్లి కోసం తీసుకున్న అప్పు ఓ మహిళకు మూడు దశాబ్దాల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసింది. కేవలం రూ.25 వేల కోసం తాకట్టు పెట్టిన 4.5 ఎకరాల భూమి చివరకు చేజారిపోయింది. అప్పు తీర్చేందుకు రూ.2.5 లక్షలు ఇస్తానన్నా వడ్డీ వ్యాపారి కనికరించలేదు. అసలు, వడ్డీ కలిపి రూ.10 లక్షలు కట్టాల్సిందేనని పట్టుబట్టాడు. అంత మొత్తం చెల్లించలేక ఆ మహిళ ఏళ్ల తరబడి తన భూమికి దూరమైంది. అయితే మూడు దశాబ్దాల తర్వాత ఆమెకు ఊహించని ఊరట లభించింది. అధికారుల చొరవతో ఒక్క రూపాయి కూడా చెల్లించకుండానే తన 4.5 ఎకరాల భూమిని తిరిగి దక్కించుకుంది. మహారాష్ట్రలోని లాతూర్ జిల్లాలో జరిగిన ఈ ఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. లాతూర్ జిల్లా చాకూర్ తాలూకా కల్కుటి గ్రామానికి చెందిన ముండుబాయి ఇరప్ప దావ్రే.. దాదాపు 30 ఏళ్ల క్రితం తన కుమార్తె వివాహ ఖర్చుల కోసం ఓ ప్రైవేటు వడ్డీ వ్యాపారి వద్ద రూ.25 వేలు అప్పు తీసుకుంది. ఇందుకోసం తనకున్న 4.5 ఎకరాల భూమిని తాకట్టు పెట్టింది. తొలుత పంటలో వాటా



ఇస్తానని చెప్పిన వడ్డీ వ్యాపారి.. ఆ తర్వాత భూమిపై ఆధిపత్యం చెలాయించాడు. నకిలీ సాక్షులను ఉపయోగించి భూమిని తన పేరు మీదకు మార్చుకున్నాడు.అయితే తీసుకున్న అప్పు తీర్చి తన భూమిని తిరిగి దక్కించు కోవాలని ముండుబాయి ప్రయత్నించింది. ఇందుకోసం అసలు, వడ్డీ కలిపి 2.5 లక్షల వరకు చెల్లించేందుకు సిద్ధమైంది. కానీ వడ్డీ వ్యాపారి మాత్రం అప్పు, వడ్డీ కలిపి మొత్తం 10 లక్షలు చెల్లించాలని లెక్కలు చెప్పాడు. భూమి కావాలంటే చెప్పినంత కట్టాల్సిందేనని డిమాండ్ చేశాడు. దీంతో చేసేదేమీ లేక మండుబాయి ఆవేదనతో ఉండిపోయింది. అలా దాదాపు 30 ఏళ్లు గడిచిపోయింది. తాజాగా కుటుంబ సభ్యులు ఆర్థికంగా అండగా నిలవడంతో ముండుబాయి లతూర్ జిల్లా అధికారులను ఆశ్రయించింది. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన కలెక్టర్ భరత్ బస్తవాడ్.. రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో తహసీల్దార్ అనుమతితో రెవెన్యూ అధికారులు భూమి రికార్డుల్లో మార్పుల చేసి, ముండు బాయినే యజమానిగా నమోదు చేశారు. దీంతో 30 ఏళ్ల కిందట కోల్పోయి 4.5 ఎకరాల భూమి ఆమెకు తిరిగి దక్కింది .గురువారం లాతూర్ జిల్లా పర్యటనకు వచ్చిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.. ముండుబాయికి భూమికి సంబంధించిన 7/12 (సాత్‌బారా) పత్రంతో పాటు ఇతర ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. తన భూమిని ఎలాంటి డబ్బు చెల్లించకుండానే తిరిగి ఇప్పించారని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. ఈ విషయంలో సహకరించిన కలెక్టర్, ఎస్పీ అమోల్ తాంబే, స్థానిక తహసీల్దార్‌కు
కృతజ్ఞతలు తెలిపింది.


వీసా, మాస్టర్ కార్డ్, జేపీ మోర్గాన్‌పై సైబర్ దాడి.. కస్టమర్ల సమాచారం లీక్!



వీసా, మాస్టర్ కార్డ్, జేపీ మోర్గాన్ చేజ్ సంస్థలకు సంబంధించిన సమాచారం సైబర్ దాడిలో లీక్ అయింది. ఈ విషయాన్ని ఆ సంస్థలే ఈరోజు (శుక్రవారం) ప్రకటించాయి. అయితే పేమెంట్స్ సమాచారం భద్రంగానే ఉందని పేర్కొన్నాయి. కస్టమర్ల వివరాలు మాత్రం లీక్ అయ్యాయని వెల్లడించాయి. తమ థర్డ్ పార్టీ సర్వీసులపై ఈ సైబర్ దాడి నిన్న (గురువారం) జరిగిందని ఆయా సంస్థలు తెలిపాయి.తమ థర్డ్ పార్టీ సర్వీసులపై హ్యాకర్లు దాడి చేశారని జేపీ మోర్గాన్ ఛేజ్ వివరించింది. ఆసియా-పసిఫిక్ పరిధిలో తమ సర్వీసు ప్రొవైడర్లు సైబర్ దాడికి గురయ్యాయని వీసా సంస్థ తెలిపింది. మరోవైపు మాస్టర్ కార్డ్ వినియోగదారుల మెయిల్ ఐడీలు లీకయ్యాయి. కాగా ఇటీవలి కాలంలో అమెరికాలో వరుసగా సాంకేతిక సమస్యలు, సైబర్ దాడులు వెలుగు చూడడంతో వైట్‌హౌస్ సైబర్ సెక్యూరిటీ చీఫ్ సీన్ కెయిర్న్స్ రాజీనామా చేశారు. ఆయనపై ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ కూడా అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితమే సాంకేతిక లోపాల కారణంగా అక్కడ వేలాది విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

తీరం దాటిన తుపాను అక్వాన్.. ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాలకు భారీ వర్ష సూచన

బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తుపాను ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల మధ్య గోపాల్‌పూర్ సమీపంలో తీరం దాటింది. శుక్రవారం ఉదయం7.30 నుంచి 8.30 గంటల మధ్య తీరం దాటిన సమయంలో గంటకు 70-80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయని, అప్పుడప్పుడు 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు నమోదయ్యాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఉదయం 8.30 గంటలకు తుపాను దక్షిణ కోస్తా ఒడిశా, ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ పరిసరాల్లో గోపాల్‌పూర్ సమీపంలో కేంద్రీకృతమై ఉన్నట్లు తెలిపింది.తుపాను ప్రస్తుతం ఉత్తర-ఈశాన్య దిశగా కదులుతూ ఒడిశా మీదుగా ప్రయాణించే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. రానున్న మూడు గంటల్లో తీవ్ర వాయుగుండంగా, ఆ తర్వాత ఆరు గంటల్లో వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని అంచనా వేసింది. తుపాను ప్రభావంతో ఉత్తరాంధ్రలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షపాతం నమోదైంది. ఇచ్ఛాపురం, సోంపేట, మందస



ప్రాంతాల్లో 12 సెంటీమీటర్లకు పైగా వర్షం కురిసినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.ఒడిశాలో భారీ వర్షాలు.. 3 లక్షల మందికి పైగా తరలింపుతుపాను ప్రభావంతో ఒడిశాలోని తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గంజాం జిల్లాలోని పాత్రపూర్ బ్లాక్‌లో సుమారు 200 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పూరీలో 73 మిల్లీమీటర్లు, పాంఆదీప్‌లో 84 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రానున్న రెండు రోజుల పాటు ఒడిశాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తుపాను ముప్పు నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రమాదకర ప్రాంతాల నుంచి మూడు లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. సహాయక చర్యల కోసం 423 బృందాలను రంగంలోకి దించింది. శుక్రవారం ఉదయం 9 గంటల నాటికి 34 ప్రాంతాల్లో నీటిని తొలగించే పనులు చేపట్టగా.. మరో రెండు ప్రాంతాల్లో చెట్ల తొలగింపు చర్యలు కొనసాగుతున్నాయి. పూరీ సహా తీర ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఇతర సహాయక బృందాలు అప్రమత్తంగా ఉన్నాయి.విశాఖకు తుపాను ముప్పు తప్పినా.. సముద్రం అల్లకల్లోలంతుపాను ప్రభావంతో విశాఖపట్నం తీరంలో ముప్పు తప్పినప్పటికీ సముద్రం అల్లకల్లోలంగా ఉందని అధికారులు తెలిపారు. తీర ప్రాంతంలో గంటకు 20-30 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. ఉత్తరాంధ్రలో శుక్రవారం వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట తీరంలో అలలు ఎగిసిపడటంతో మత్స్యకారులు చేపల వేటను నిలిపివేశారు.మరోవైపు పశ్చిమ బెంగాల్ దక్షిణ ప్రాంత జిల్లాల్లోనూ తుపాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి.

ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్.. 37 గంటల మిషన్‌లో ఏం జరిగిందంటే..

ఇరాన్ అణు కేంద్రాలపై 2025 జూన్‌లో అమెరికా జరిపిన సైనిక దాడి 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' సంబంధించిన సంచలన వివరాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఆ దాడిలో పాల్గొన్న బీ-2 స్టెల్త్ బాంబర్ విమానాల పైలట్లు తొలిసారిగా తమ అనుభవాలను వెల్లడించారు. దాదాపు 15 ఏళ్లపాటు సాగిన ప్రణాళిక, శత్రుదేశానికి తెలియకుండా చేపట్టిన రహస్య ప్రయాణం, చివరి నిమిషంలో మారిన దాడి వ్యూహం.. ఇలా ఎన్నో ఆసక్తికర అంశాలను వివరించారు. అమెరికా సైనిక పత్రిక 'ఎయిర్ అండ్ స్పేస్ ఫోర్సెస్ మ్యాగజైన్' ఈ కథనాన్ని ప్రచురించింది ఇరాన్‌లోని ఫోర్డో అణు కేంద్రంపై దాడికి సంబంధించిన ప్రణాళిక 2009లోనే ప్రారంభమైందని కథనం వెల్లడించింది. టెహ్రాన్‌కు నైరుతి దిశలోని పర్వత ప్రాంతాల్లో అనుమానాస్పద నిర్మాణాలను అమెరికా నిఘా వర్గాలు గుర్తించాయి. ఆ తర్వాత సుమారు 15 ఏళ్లపాటు ఆ కేంద్ర నిర్మాణం, విద్యుత్ వ్యవస్థలు, గాలి ప్రసరణ మార్గాలు, భూగర్భ గదులపై అధ్యయనం



చేశారు. భూమి లోతుల్లో, పర్వతాల కింద నిర్మించిన రక్షణ కేంద్రాలను ఛేదించేలా జీబీయూ-57 భారీ బంకర్ బస్టర్ బాంబును రూపొందించారు.దాడికి కొన్ని రోజుల ముందు ఫోర్డో కేంద్రంలోని గాలి ప్రసరణ మార్గాలను ఇరాన్ కాంక్రీటుతో మూసివేసేందుకు ప్రయత్నించినట్లు అమెరికా గుర్తించిందని కథనం పేర్కొంది దీంతో ముందుగా ఆ కాంక్రీటు పొరను ఛేదించి, ఆ తర్వాత భూగర్భ కేంద్రాలను లక్ష్యంగా చేసుకునేలా దాడి క్రమాన్ని మార్చాల్సి వచ్చింది. దాడికి కేవలం 16 గంటల ముందే తమ ప్రణాళికకు ఆమోదం లభించిందని పైలట్లు చెప్పారు. ఆ తర్వాత దాదాపు 37 గంటలపాటు వారి ప్రయాణం సాగింది. మధ్యలో గగనతలంలోనే ఇంధనం నింపుకున్నారు. 30 నుంచి 45 నిమిషాల వ్యవధిలో కొద్దిసేపు నిద్రపోతూ ప్రయాణాన్ని కొనసాగించారు.దాడి సమయంలో అమెరికా బీ-2 బాంబర్ విమానాలు సుమారు 18 గంటలపాటు ప్రయాణించి ఇరాన్ గగనతలానికి చేరుకున్నాయి. లక్ష్యానికి సమీపంలోకి వచ్చినప్పుడు టెహ్రాన్ నగర దీపాలు కనిపించాయి. దీంతో ఒక పైలట్ ఆశ్చర్యంతో 'ఓ మై గాడ్.. ఇది టెహ్రాన్!' అంటూ స్పందించాడు. లక్ష్యాలను చేరుకున్న తర్వాత విమానాల్లోని బాంబుల ద్వారాలు తెరుచుకున్నాయి. ఒక్కొక్కటి సుమారు 30 వేల పౌండ్ల బరువున్న భారీ బంకర్ బస్టర్ బాంబులను ఫోర్డో అణు కేంద్రం లక్ష్యంగా విడుదల చేశారు. బాంబులు విమానం నుంచి విడిపోయిన తర్వాత పైలట్లకు విమానాన్ని నియంత్రించడం కొంత సులభమైంది. బాంబులు లక్ష్యాన్ని తాకాయా లేదా అన్న ఉత్కంఠతో పైలట్లు వెనక్కి తిరిగి చూశారు. కొన్ని సెకన్ల తర్వాత కొండల మధ్య భారీ అగ్నిగోళం కనిపించింది .

భారత్‌కు పాక్ మంత్రి రాక.. మోదీ సర్కారుపై విపక్షాల విమర్శలు

ఢిల్లీలో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ సమావేశం కోసం పాకిస్థాన్ వాతావరణ శాఖ మంత్రి ముసాదిక్ మాలిక్ భారత్‌కు రావడంతో రాజకీయ దుమారం చెలరేగింది. ఈ క్రమంలో కేంద్రం అనుసరిస్తున్న విదేశాంగ విధానాలపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత సమయంలో ముసాదిక్ మాలిక్ తీవ్ర, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. 'మా నీళ్లను ముట్టుకుంటే చేతులు నరికేస్తాం' అంటూ ఆయన అప్పట్లో హెచ్చరికలు చేశారు. అయితే ఇప్పుడు ముసాదిక్ మాలిక్ భారత్‌లో పర్యటించడం వివాదానికి దారి ఇచ్చింది. బీజేపీ విదేశాంగ విధానం గందరగోళమయంగా ఉందని సమాజ్‌వాది పార్టీ నాయకుడు ఫక్రుల్ హసన్ విమర్శించారు.మరోవైపు కాంగ్రెస్ ముసాదిక్ మాలిక్ రాకపై సెటైర్లు పేల్చింది. ఉగ్రవాదానికి ఎప్పుడూ వ్యతిరేకమని చెప్పే బీజేపీ.. పాకిస్థాన్ మంత్రిని స్వాగతిస్తోందని చురకలంటించింది. 'విదేశీ వ్యవహారాల అంశంలో కేంద్రం అయోమయ స్థితిలో ఉంది. భారతీయ క్రికెటర్లను పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఆడాలని బీజేపీ కోరుతుంది. మరోవైపు అదే పార్టీ.. పాక్ మంత్రులకు ఆహ్వానం పలుకుతోంది. గందరగోళ ప్రధానమంత్రి మోదీ ఒత్తిడిలో పని చేస్తున్నట్టున్నారు' అని ఇండి కూటమి నాయకుడు సురేంద్ర రాజ్‌పూత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారి.. పాకిస్థాన్ వాతావరణ శాఖ మంత్రిపై మండిపడ్డారు.



గతంలో ముసాదిక్ మాలిక్ చేసిన వ్యాఖ్యలు ఉగ్రవాదుల హెచ్చరికలకు ఏమాత్రం తీసిపోవని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా నవంబర్ 20 నుంచి 22 వరకు ఎస్సీవో సమావేశం జరగనుంది. ఇందులో చైనా, రష్యా, భారత్, పాకిస్థాన్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, బెలారస్ దేశాలు పాల్గొంటాయి.

తిరుప్పనకుండ్రం కొండపై కార్తీక దీపం వివాదం.. సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు


తమిళనాడులోని తిరుప్పరంకుండ్రం కొండపై కార్తీక దీపం వెలిగించే అంశంపై సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. ఆ కొండపై కార్తీక దీపం వెలిగించే రాతి స్తంభానికి సమీపంలో సికిందర్ బాదుషా దర్గా ఉండటంతో దశాబ్దాలుగా వివాదం కొనసాగుతోన్న సంగతి తెలిసింది. ఇటీవల మద్రాసు హైకోర్టు దీనిపై తీర్పు వెలువరిస్తూ.. దీపం వెలిగించే సంప్రదాయాన్ని పునరుద్ధరించాలని సూచించింది. దీంతో తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లగా.. విచారణ చేపట్టి తీర్పు చెప్పింది.తమిళనాడులోని తిరుప్పరంకుండ్రం కార్తీక దీపం వివాదంపై సుప్రీం కోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు వెలువరించింది. నవంబరు 24న పౌర్ణమి రోజు కొండపై కార్తీక దీపాన్ని వెలిగించేందుకు అనుమతినిచ్చింది. అయితే, రాత్రి స్తంభం వద్ద దీపం వెలిగించే ఆచారాన్ని పునరుద్ధరించాలన్న ఆదేశాలను సమర్థిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పులోని కొన్ని భాగాలపై జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం స్టే విధించింది. కొండ పైభాగం యాజమాన్య హక్కులు, ఈ ఆచారం నిర్వహించే ప్రదేశంపై హిందూ భక్తులు, హజ్రత్ సుల్తాన్ సికిందర్ బదుషా ఔలియా దర్గా మధ్య వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ మధ్యంతర



అనుమతులు ఇచ్చింది.
"కొండ పైభాగం మొత్తం దర్గాకు చెందినది. దర్గాకు, రాతి స్తంభానికి మధ్య ఎంత దూరం ఉన్నప్పటికీ, ఆ రాతి స్తంభం ఉన్న కొండపైభాగంలో దీపం వెలిగించే ప్రసక్తే లేదు" అని తివారీ అన్నారు. మసీదు, ధ్వజస్తంభం ఉన్న కొండపైభాగంతో పాటు రాతి స్తంభం ఉన్న ప్రదేశం కూడా దర్గా ఆస్తియేనని ఆయన కోర్టుకు నివేదించారు.

తమిళనాడుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ.. కావేరీ నీటి అభ్యర్థన తిరస్కరణ..

కావేరీ నదీ జలాల పంపిణీ వివాదంలో తమిళనాడుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కర్ణాటక నుంచి అదనంగా 11 టీఎంసీల నీటిని విడుదల చేయించాలని కోరుతూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసింది. రాష్ట్రంలో నీటి కొరత కారణంగా పంటలు దెబ్బతింటున్నాయని తమిళనాడు ప్రభుత్వం వాదించినప్పటికీ, అదనపు నీటిని విడుదల చేయాలని కర్ణాటకకు ఆదేశాలు జారీ చేసేందుకు కోర్టు నిరాకరించింది జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ నిర్ణయం తీసుకుంది. కావేరీ నదిలో తమకు రావాల్సిన నీటి వాటాను కర్ణాటక సక్రమంగా విడుదల చేయడం లేదని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించింది. జూలై నుంచి తమకు సుమారు 11 టీఎంసీల నీరు బకాయి ఉందని పేర్కొంది. ఈ



నీటిని విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలోని వ్యవసాయ రంగంపై ప్రభావం పడుతోందని, ముఖ్యంగా కావేరీ డెల్టా ప్రాంతంలోని పంటలు దెబ్బతింటున్నాయని కోర్టుకు వివరించింది. కావేరీ జల నిర్వహణ ప్రాధికార సంస్థ, కావేరీ జల నియంత్రణ కమిటీ ఆదేశాలు ఇచ్చినప్పటికీ తమకు రావాల్సిన నీరు అందడం లేదని తమిళ నాడు వాదించింది తమిళనాడు వాదనలను కర్ణాటక ప్రభుత్వం వ్యతిరేకించింది తమ రాష్ట్రంలోని పలు జిల్లాలు కూడా కరవు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని కోర్టుకు తెలిపిం ది. కావేరీ పరీవాహక ప్రాంతంలోని జలాశయాలకు నీటి రాక గణనీయంగా తగ్గిందని, ఇలాంటి పరిస్థితుల్లో అదనపు నీటిని విడుదల చేయాలని ఆదేశించడం సాధ్యం కాదని కర్ణాటక తరఫు న్యాయవాదులు వాదించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం తమిళనాడు పిటిషన్‌ను
కొట్టివేసింది.

అమెరికాను కదిలించిన భారతీయ వృద్ధురాలు! కాంగ్రెస్‌లో కొత్త బిల్లు

అమెరికాలో మూడు దశాబ్దాలుగా ఉంటున్న ఓ భారతీయ వృద్ధురాలిని డిపోర్టు చేయడం యావత్ దేశాన్ని కదిలించింది. ఇంతటి అన్యాయం మరొకరి విషయంలో జరగకూడదని కంకణం కట్టుకున్న నలుగురు కాంగ్రెస్ (అమెరికా చట్టసభలు) సభ్యులు కొత్త బిల్లును తీసుకొచ్చారు. ప్రొటక్ట్ అవర్ నైబర్స్ యాక్ట్ పేరుతో ఈ బిల్లును కాంగ్రెస్‌మన్ జాన్ జెరామెండీ ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు ప్రతినిధుల సభ సభ్యులు లతీఫా సైమన్, జో లాఫ్‌గ్రెన్, వాన్ వార్గాస్ మద్దతు తెలిపారు.
కాలిఫోర్నియాలోని శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియాలో దాదాపు 30 ఏళ్లగా ఉంటున్న హర్జీత్ కౌర్ (73), ఇమిగ్రేషన్ శాఖ అధికారులు గతేడాది బలవంతంగా భారత్‌కు పంపించేశారు. ఆమె తన డిస్ట్రిక్ట్‌లోనే దశాబ్దాలుగా ఉంటున్నారని ప్రతినిధుల సభ సభ్యుడు సైమన్ పేర్కొన్నారు. ఆమెపై ఎలాంటి నేరారోపణలు లేకపోయినా పంపించేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇమిగ్రేషన్ శాఖ నిబంధనలన్నీ ఆమె తూచా తప్పకుండా పాటించిందని చెప్పారు. అధికారుల సూచన మేరకు హర్జీత్ కౌర్ ప్రతి ఆ రు నెలలకు ఒకసారి వారి ముందు



విచారణకు హాజరయ్యేవారని చెప్పారు. గత 13 ఏళ్లుగా ఆమె క్రమం తప్పకుండా ఇలాగే చేశారని అన్నారు.కానీ, ట్రంప్ సర్కారు ఆదేశాల నేపథ్యంలో ఇమిగ్రేషన్ అధికారులు కౌర్‌ను అన్యాయంగా, నిర్హేతుకంగా నిర్బంధించి ఆ తరువాత పంపించేశారని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా అమెరికాలో తమకంటూ ఓ జీవితాన్ని నిర్మించుకున్న కౌర్ లాంటి వేల మందిని అన్యాయంగా డిపోర్ట్ చేశారని జెరామెండీ ఆవేదన వ్యక్తం చేశారు.
అమెరికన్ ఇమిగ్రేషన్ కౌన్సిల్ లెక్కల ప్రకారం, డిపోర్టేషన్ ఆదేశాలు ఎదుర్కొంటున్న 1.19 మిలియన్ల మంది ప్రస్తుతం అమెరికాలోనే ఉంటున్నారు. ఇప్పటికే వేల మంది అక్కడ సుస్థిర నివాసం ఏర్పాటు చేసుకుని స్థిరపడ్డారు. అయినప్పటికీ ట్రంప్ సర్కారు కఠిన వైఖరి ఆధారంగా ఇమిగ్రేషన్ అధికారులు తుది డిపోర్టేషన్ ఆదేశాల అమలుకు దిగారు.
ఈ నేపథ్యంలో తుది డిపోర్టేషన్ ఆదేశాలు జారీ చేసిన 10 ఏళ్ల కలాపరిమితి తరువాత అవి వాటంతట అవే రద్దైపోయేలా నలుగురు కాంగ్రెస్ సభ్యులు కొత్త బిల్లు తీసుకొచ్చారు. అమెరికా అంతర్గత భద్రతా విభాగం విజ్ఞప్తి మేరకు ఇమిగ్రేషన్ జడ్జ్ ఈ ఆదేశాలను పునరుద్ధరించే అవకాశం ఉంటుంది. అయితే, ఇందుకోసం స్పష్టమైన కారణాలను కూడా చెప్పాల్సి ఉంటుంది.

పీఎం స్వనిధి అమలులో ఏపీ మెప్మాకు జాతీయ అవార్డులు.. మంత్రి నారాయణ హర్షం



అమరావతి, నవంబర్ 20: పీఎం స్వనిధి స్కీమ్ అమలులో మెప్మాకు(పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) జాతీయ స్థాయిలో అవార్డులు రావడంపై మంత్రి నారాయణ హర్షం వ్యక్తం చేశారు. పీఎం స్వనిధి పథకం ద్వారా వీధి వ్యాపారులకు మెప్మా ఆధ్వర్యంలో తక్కువ వడ్డీకే రుణాలను ఏపీ ప్రభుత్వం మంజూరు చేయిస్తోంది. పథకం అమల్లో జాతీయ స్థాయిలో మూడో స్థానంలో, ఎక్కువ మందికి రుణాల మంజూరులో రెండో స్థానంలో, స్పెషల్ క్యాంప్‌ల నిర్వహణలో ప్రథమ స్థానంలో ఏపీ మెప్మా నిలిచింది. అలాగే వీధి వ్యాపారుల కుటుంబాలకు సంక్షేమ పథకాలను అమలు చేసే స్వనిధి సే సమృద్ధి కార్యక్రమంలో రాష్ట్రంలోని మున్సిపాలిటీలు ముందంజలో ఉన్నాయి.జాతీయ స్థాయిలో రామచంద్రాపురం, అమలాపురం మున్సిపాలిటీలు.. మొదటి, రెండో స్థానాల్లో అవార్డులు పొందాయి. అలాగే డిజి టల్ లావాదేవీల నిర్వహణలో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ జాతీయ స్థాయిలో రెండో స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో అవార్డులు పొందిన అధికారులు, ఆయా మున్సిపాలిటీల సిబ్బందికి మంత్రి నారాయణ అభినందనలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో పట్టణాల్లో మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో మెప్మా ద్వారా మహిళలను ఆర్థికంగా వృద్ధి చెందేలా మరిన్ని చర్యలు
తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

పగిడ్యాల ఎంపీపీ ఎన్నిక మరోసారి వాయిదా.. కోరం లేక నిలిచిన ప్రక్రియ



నంద్యాల, నవంబర్ 20: జిల్లాలోని పగిడ్యాల మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడంతో ఎన్నిక నిర్వహించలేమని అధికారులు ప్రకటించారు. తదుపరి ఎన్నిక తేదీని త్వరలో ప్రకటిస్తామని రిటర్నింగ్ అధికారి (ఆర్వో) నగేష్ వెల్లడించారు. శుక్రవారం ఎంపీపీ ఎన్నిక నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే, అవసరమైన కోరం హాజరు కాకపోవడంతో ఎన్నిక ప్రక్రియ ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే జయసూర్య, ఎంపీ బైరెడ్డి శబరి వర్గీయుల మధ్య ఏకాభిప్రాయం కుదిర్చేం దుకు టీడీపీ అబ్జర్వర్ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ, ఆ చర్చలు ఫలిం చలేదు.ఇరువర్గాల నేతలు తమ పట్టు వీడకపోవడంతో సమస్య కొలిక్కి రాలేదు. చర్చల నేప థ్యంలో ఎంపీటీసీ సమావేశ మందిరం నుంచి వెనుదిరిగినట్లు తెలుస్తోంది. దీంతో కోరం లేకపో వడంతో అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే పలుమార్లు వాయి దా పడిన పగిడ్యాల ఎంపీపీ ఎన్నిక మరోసారి వాయిదా పడటంతో స్థానికంగా ఉత్కంఠ కొన సాగుతోంది. తదుపరి ఎన్నిక తేదీని అధికారులు ప్రకటించిన తర్వాతే
ఎన్నిక ప్రక్రియపై స్పష్టత రానుంది.

శ్రీరంగం శ్రీ రంగనాథస్వామివారికి టీటీడీ ఈవో పట్టువస్త్రాల సమర్పణ



తిరుపతి : తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ దివ్యక్షేత్రం శ్రీరంగంలోని శ్రీ రంగనాథస్వామి వారికి శుక్రవారం టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీరంగం ఆలయానికి చేరుకున్న టీటీడీ ఈవోకు ఆలయ జాయింట్ కమిషనర్ ప్రకాష్, ప్రధానార్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఊరేగింపుగా స్వామివారి సన్నిధికి తీసుకెళ్లి పట్టువస్త్రాలు సమర్పించారు.స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అధికారులు ఈవోకు తీర్థప్రసాదాలు అందజేశారు. తమిళ కార్తీక ఏకాదశిని పురస్కరించుకుని 2006 నుంచి టీటీడీ ప్రతి ఏటా శ్రీరంగం శ్రీ రంగనాథస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తోంది. ప్రాచీన శ్రీవైష్ణవ దివ్యక్షేత్రాలతో ఆధ్యాత్మిక అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తూ ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. అదేవిధంగా, తిరుమల శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం సందర్భంగా శ్రీరంగం ఆలయం నుంచి కూడా ప్రతి ఏటా శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ బొక్కసం ఇన్‌చార్జి గురురాజస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ ,విజిలెన్స్ గార్డు నియామక నిబంధనల్లో ఎలాంటి మార్పులు చేయలేదు



తిరుమల : టీటీడీ విజిలెన్స్ విభాగంలోని సెక్యూరిటీ, విజిలెన్స్ గార్డు పోస్టుల ప్రత్యక్ష నియామకాలకు సంబంధించి మాజీ సైనికులు, పౌరుల మధ్య అమలులో ఉన్న 1:2 నిష్పత్తిని రద్దు చేస్తూ టీటీడీ సాధికార మండలి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని టీటీడీ స్పష్టం చేసింది.ఈ నిష్పత్తిని మార్చి కొత్త విధానంలో నియామకాలు చేపట్టే అంశం కేవలం ప్రతిపాదన దశలోనే ఉందని, దీనిపై ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని తెలియజేసింది. గతంలో అమలులో ఉన్న నియామక విధానమే ప్రస్తుతం కూడా యథాతథంగా కొనసాగుతోందని, నియామక నిబంధనల్లో ఎలాంటి మార్పులు చేయలేదని స్పష్టం చేసింది. ఈ అంశంపై ఎలాంటి అపోహలకు తావివ్వకుండా, అసత్య ప్రచారాలను నమ్మవద్దని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అల్టిమేటం.. రాత్రికి రాజీనామాపై నిర్ణయం..!



కడప జిల్లా : రాజకీయాలు ఒక్కసారిగా హీట్ ఎక్కాయి. కడప జడ్పీ చైర్మన్ పీఠం విషయంలో తలెత్తిన విభేదాలతో జమ్మల మడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు రెడీ అవ్వడమే కాకుండా రాత్రికి జరిగే చర్చల తర్వాత ఫైనల్ నిర్ణయం ప్రకటిస్తానని అల్టిమేటం కూడా జారీ చేశారు. దీంతో ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో ఆదినారాయణ రెడ్డితో పాటు.. జడ్పీటీసీలుగా గెలిచిన ఆయన సోదరుల కుమారులు కూడా తమ పదవులకు రాజీనామా చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం.ఏపీ అధికార కూటమిలో కడప జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా హీట్ ఎక్కాయి. కడప జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం విషయంలో తలెత్తిన విభేదాలతో జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు రెడీ అవ్వడమే కాకుండా రాత్రికి జరిగే చర్చల తర్వాత ఫైనల్ నిర్ణయం ప్రకటిస్తానని అల్టిమేటం జారీ చేశారు. దీంతో ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతోంది.ఈ వ్యవహారంపై ఆదినారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "నాకు ఎమ్మెల్యే పదవి కొత్త కాదు.. రాజకీయ మార్పు చాలా తేలిక. మాకు బీజేపీ అధిష్టానం సపోర్ట్ ఉంది, నాకు మంత్రి పదవులు అవసరం లేదు. మేము చెబుతున్న సమస్యకు పరిష్కారం లభిస్తుందో..? లేదో..? వేచి చూస్తున్నాం. రాత్రికి జరిగే చర్చల అనంతరం నా రాజీనామాపై స్పష్టమైన ప్రకటన చేస్తాను" అని ఆయన తేల్చి చెప్పారు.బుజ్జగింపుల పర్వం...
ఉదయం నుంచే ఆదినారాయణ రెడ్డి రిజైన్ చేస్తున్నారనే ప్రచారం సాగుతుంది. దీంతో బీజేపీ అధిష్టానం అప్రమత్తమైనట్టు తెలుస్తుంది. ఇందులో భాగంగా విజయవాడకు చేరుకున్న ఆదినారాయణ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులతో బీజేపీ నాయకులు మాధవ్, విష్ణు కుమార్ రాజు తదితరులు సమావేశమై చర్చలు జరిపారు. అనంతరం ఈ పరిణామాలపై మాధవ్ స్పందిస్తూ కూటమిలో ఐక్యతను చాటే ప్రయత్నం చేశారు. కూటమి ఒక కుటుంబంలాటిందని, ఫ్యామిలీలో అక్కడక్కడ చిన్న చిన్న సమస్యలు రావడం సహజమని ఆయన చెప్పుకొచ్చారు. అన్నీ చర్చల ద్వారా పరిష్కారం అయిపోతాయనే ఆశాభావం కూడా వ్యక్తం చేశారు.టీడీపీ పెద్దల తీరుపై జడ్పీటీసీ రాజేష్ రెడ్డి ఆగ్రహం...మరోవైపు ఈ రభసపై జమ్మలమడుగు జడ్పీటీసీ రాజేష్ రెడ్డి తీవ్ర స్థాయిలో రియాక్ట్ అయ్యారు. తాను జడ్పీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యానని, కడప జిల్లా పరిషత్ చైర్మన్ బరిలో తాము ఉన్నామని తెలియజేశారు. అయితే తమకు కాకుండా ఆ పదవిని టీడీపీకి ఇవ్వడం అన్యాయమని ఆయన అన్నారు. తమ ఆత్మగౌరవానికి భంగం వాటిల్లినందున, తనతో పాటు తన సోదరుడు కూడా జడ్పీటీసీ పదవికి రిజైన్ చేస్తారని రాజేష్ రెడ్డి అన్నారు. మొత్తం మీద, రాత్రికి జరిగే కీలక భేటీలో బీజేపీ నేతలు ఆదినారాయణ రెడ్డి వర్గాన్ని ఏ మేరకు సముదాయిస్తారో, ఆయన ఏం నిర్ణయం తీసుకుంటారో అనేదానిపై ఉత్కంఠ నెలకొంది.



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com